ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 340, పేజీలు : 12 వెల : 6.50

మళ్లీ తీవ్రమవుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 9లో

500 మంది విద్యార్థినులపై ప్రొఫెసర్ లైంగిక వేధింపులు




# పారదర్శకంగా ఓటర్ల జాబితాల సవరణ



## ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

### వివిధ పార్టీల ఫిర్యాదుతో 5,64,819మందిని అనర్హులుగా గుర్తింపు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎటువంటి గందరగోళం లేకుండా ఓటర్ల జాబితా సవరణకు చర్యలు తీసుకున్నట్లు ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి(సిఇఒ) ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు.ఈ ఏడాది ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా 2023 డిసెంబరు9 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించామన్నారు..ఆ తరువాత వచ్చిన దరఖాస్తులను జనవరి 12 లోపు పరిష్కరిస్తామని చెప్పారు.
విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఎటువంటి సందిగ్ధత లేకుండా ఓటరు జాబితాను సవరించేందుకు కార్యచరణ చేపట్టామన్నారు. మరణించిన ఓటర్లు ,నకిలీ కేసులు,ఓటు బదిలీ దరఖాస్తు ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 5,64,819 పేర్లను అనర్హులుగా గుర్తించామన్నారు. కొన్ని నియోజకవర్గాలో భారీ సంఖ్యలో ఆన్‌లైన్ దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయన్నారు. కాకినాడ నగరంలో ఫాం 7 ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశ పూర్వకంగా దాఖలు చేసిన ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసామన్నారు.
చంద్రగిరి నియోజకవర్గంలో ఐపిసి, ఐటీ చట్టాల కింద కేసులు పెట్టామన్నారు. అక్కడ ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది బీఎల్‌వదోలపై చర్యలు తీసుకున్నామన్నారు.పర్చూరులో 10 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసామన్నారు. జీరో డోర్ నంబర్లు ఒకే ఇంటిలో 10మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితాను సవరించామన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలు విశాఖ,ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదయ్యాయన్నారు.ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా ఉంటుందన్నారు.

# అన్ని ఇళ్లకు స్వచ్ఛమైన మంచినీరు

## ఇంటింటికి కొళాయిలక్ష్యం 90% పూర్తి

## మంచినీటి సరఫరాకు రూ. 10,974 కోట్లు

## గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు: సిఎం జగన్



**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మంచి స్పందన లభిస్తోందని సిఎం జగన్ స్పష్టం చేసారు.జలజీవన్ మిషన్ అమలులో రాష్ట్ర లక్ష్యాలకు మించి పనిచేస్తోందని తెలిపారు. జలజీవన్ మిషన్‌పై ఆయన అధికారులతో పలు అంశాలపై సమాచారాన్ని తీసుకున్నారు.ఆయా అంశాల్లో వారికి వర్చువల్‌గాను ఆదేశాలను ఇచ్చారు. గ్రామం నుంచి నగరం వరకు స్వచ్ఛమై మంచినీరు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.మన ప్రభుత్వంలో నాలుగేళ్ల లక్ష్యంలో ప్రతి ఇంటింటికి కుళాయి ఉండాలన్నదే కీలకమన్నారు. ఇందుకు కేంద్ర సహకారంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. రమారమీ 90శాతం వరకు లక్ష్యాలకు చేరుకున్నామన్నారు. ఇంకా మిగిలిన గ్రామాల్లోని అన్ని ఇళ్లకు ఈ ఏడాది ముగింపు నాటికి కల్లా మంచినీటి కుళాయిలు అమర్చి, ప్రతి రోజు ఒకొక్కక్క వ్యక్తికి 55 లీటర్ల చొప్పున నీటి సరఫరా చేయాలన్న లక్ష్యంతో జలజీవన్ మిషన్‌ను అమలు చేయాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. కేంద్రప్రభుత్వ సహకారంతో ఈ పథకాన్ని అమలు చేస్తారు.ఇందులో సగం రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తుంది.
రాష్ట్రంలోని గ్రామీణప్రాంతాల్లో 95,66,332 ఇళ్లు ఉండగా వీటిలో 31,93,400 ఇళ్లకు మాత్రమే ఇప్పటి వరకు మంచినీటి కుళాయిలున్నాయి. 63,72,932 ఇళ్ళకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి సాకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ పథకానికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ వద్ద ఇప్పటికి రూ.976కోట్లు అందుబాటులో ఉన్నాయి, అంతేకాకుండా ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడిగా మరో రూ.1,581 కోట్లు కేటాయించాయి. 2021-24 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకానికి రూ.8,417కోట్లు కేటాయింపులు జరుగుతాయని అధికారిక అంచనా. మొత్తంగా ఈ పథకానికి రూ.10,974కోట్లు వ్యయం చేయాల్సి వుంటుంది. ఇందుకు అనుగుణం చేపడుతున్న చర్యలన్ని ప్రణాళికా బద్ధంగా జరగాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేసారు.జాతీయ స్థాయిలో మన రాష్ట్రంలోని పలు జిల్లా ర్యాంకులు సాధిస్తుందన్నారు.గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి రాకముందే గ్రామాల్లో మంచినీటి ససమస్యలు తెలత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటికి కుళాయి కనెక్షన్లు ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు ఉద్దేశించిన పథకం జలజీవన్ మిషన్.ఈ కార్యక్రమం అమలులో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. రాష్ట్ర కేంద్ర ఉమ్మడి నిధులతో ఈ పథకం అమలు జరుగుతుంది. రాష్ట్రాల వారిగా పథకం అమలు జరుగుతున్న తీరుపై కేంద్రం ర్యాంకులు ప్రకటిస్తోంది.కేంద్రజలశక్తి శాఖ పరిధిలోని మంచినీరు, శుద్దీకరణ విభాగం జలజీవన్‌మిషన్ సర్వేక్షణ్ బులిటిన్ పేరుతో ఎప్పటికప్పుడు తాజాప్రగతినివిడుదల చేస్తోంది.
రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి ≫2



బిల్కిస్ బానో కేసు

# 11మంది క్షమాభిక్ష రద్దు

## 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, జనవరి 8:** గుజరాత్‌లో బిల్కిస్‌బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబసభ్యుల హత్య కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ ఖైదీలకు రెమిషన్ (శిక్షా కాలం తగ్గింపు) మంజూరు చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ 11మంది రెండు వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.
ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ భుయాన్‌లతోకూడిన ధర్మాసనం.. సోమవారం తీర్పు వెలువరించింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో ≫2

# ఉద్యోగులందరికి 'పట్టా'ల పండుగ

## మూడో విడతలో 350 ఎకరాలు పంచుతాం: టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి



సోమవారం లబ్దిదారులకు పట్టాలు పంచుతున్న చైర్మన్ కరుణాకర్ రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతోబాటు సుదీర్ఘకాలం భక్తులసేవలో తరించివిశ్రాంతి పొందిన ఉద్యోగులకు ఇంటిస్థలాలు అందజేస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూడవవిడతలో ఇంటిస్థలాలు ఇవ్వడం కోసం తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాగాలి వద్ద 350 ఎకరాల భూమి టిటిడికి ఇవ్వడంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి కృషి అభినందనీయమన్నారు. ఇందుకోసం టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో 87.50కోట్ల రూపాయలు మంజూరుచేయించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించానని అన్నారు. తాను పేరు కోసం కాకుండా బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నట్లు భూమన తెలిపారు. టిటిడిలో పనిచేస్తున్న మరికొంతమంది ఉద్యోగులకు రెండవ విడత ఇంటిపట్టాల పంపిణీ కార్యక్రమం తిరుపతి మహతి ఆడిటోరియంలో పండుగ కార్యక్రమంలా చేపట్టారు. ఉద్యోగులకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చేతుల మీదుగా ఇంటిపట్టాలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేనివిధంగా అతి తక్కువ ధరకు టిటిడి ఉద్యోగులందరికీ ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత టిటిడికే దక్కుతుందని అన్నారు. తన చేతులమీదుగా ఉద్యోగులకు ఇంటి పట్టాల పంపిణీ జరగడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఉద్యోగులకు మంచి చేయాలనే తలంపుతో నిస్వార్ధంగా చేస్తున్నామన్నారు. 17 సంవత్సరాల క్రిందట టిటిడి ఛైర్మన్‌గా తాను ఉన్న సమయంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కలసి ఉద్యోగుల ఇళ్లస్థలాల విషయమై చర్చించానన్నారు.తన ఒత్తిడి వల్లే ఉద్యోగులకు ఇళ్ళస్థలాలు మంజూరుచేసినట్లు 2009లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇదే వేదికపై వెల్లడించారన్నారు. నామమాత్రపు ధరతో ఉద్యోగు ≫2

## ఆ నలుగురిపై అనర్హత వేటు! 2లో



సోమవారం విజయవాడలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# అంగన్‌వాడీల ఆందోళన ఉధృతం

## విజయనగరంలో మంత్రి బొత్స ఘెరావ్

## ఎస్మా చట్టాన్ని లెక్కచేయని కార్యకర్తలు

**విజయవాడ, జనవరి8, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అంగన్‌వాడీలు తమ ఆందోళనను ఉధృతం చేసారు. వారికి ఎస్మా పరిధిలో నోటీసులు జారీ చేసి, ఈ రోజు అయిదుగంటల కల్లా విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశించింది.అయితే ఈ నోటీసులపై అంగన్‌వాడీలు పెద్దగా పట్టించుకోలేదు,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆందోళన శిభిరాల వద్ద, సీపీడీవో, మండల రెవెన్యూకార్యాలయాల ఎదుట ధర్మాలు,నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు,ముక్కు చెవులు మూసుకుని వారు ఆందోళన కొనసాగించారు. ఎస్మా చట్టాన్ని తమపై పెట్టడాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్ర ఆక్షేపణ తెలిపారు. అంగన్‌వాడీ సేవలు అత్యవసర సేవల్లోకి తీసుకుని వచ్చిన ప్రభుత్వం ఎందుకు మా సమస్యలు పట్టించుకోలేదని వారు ప్రశ్నిస్తూ ఆందోళన శిబిరాల వద్ద వారు మాట్లాడారు.ఈ ఆందోళన నేపథ్యంలో 5గంటల తరువాత వారి ఎస్మా పరిధిలో ఎందుకు చర్యలు తీసుకోకూడదని కోరుతూ సీపీడీవోలు వారి సెల్‌ఫోన్లుకు మేసెజ్‌లు అంగన్‌వాడీలకు మేసేజ్‌లు పంపారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణను కారును విజయనగరం జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిలిపివేసి,ఆయనను ఘెరావ్ చేసినట్లు సమాచారం.



సోమవారం పెనుమూరు పులిగుండులో సమావేశమైన డిప్యూటీ సిఎం వ్యతిరేక వర్గ నాయకులు

## డిప్యూటీ సిఎం నారాయణ స్వామిపై

# తిరుగుబాటు

### నాయకులు, కార్యకర్తల అభీష్టానికి వ్యతిరేకంగా అభ్యర్థిత్వం ఖరారు చేస్తే ఎలా!

### ఇతరులెవరికైనా అభ్యర్థిత్వం కేటాయిస్తే 60 వేల ఓట్ల మెజార్టీ ఖాయమంటున్న నేతలు

**చిత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త:** గంగాధరనెల్లూరు నియోజకవర్గ పరిధిలోని అసమ్మతి వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు డిప్యూటీ సిఎం నారాయణ స్వామిపై తిరుగుబాటు చేశారు. నియోజకవర్గంలో పార్టీని గ్రూపులు కట్టి నాశనం చేసిన డిప్యూటీ సిఎం నారాయణస్వామికి మళ్లీ అభ్యర్థిత్వం కేటాయిస్తే ఓడించడం ఖాయమని వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామికి మినహా మరెవరికైనా అభ్యర్థిత్వం కేటాయిస్తే 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని అసమ్మతి నేతలు స్పష్టం చేశారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామిని వ్యతిరేకిస్తున్న వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలకు పెనుమూరు మండలంలోని పులిగుండు సోమవారం వేదిక అయ్యింది. పులిగుండులో డిప్యూటీ సిఎం నారాయణస్వామి వ్యతిరేక వర్గమంత కలిసి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అసమ్మతి నేతలు మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో డిప్యూటీ సిఎం నారాయణస్వామికి అభ్యర్థిత్వం కేటాయిస్తే ఓడిపోవడం తథ్యమన్నారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలతో గ్రూపులు కట్టి వారిని విడదీసిన ఘనత డిప్యూటీ సిఎం నారాయణస్వామిది అన్నారు.
పలుమార్లు సమస్యల పరిష్కారంకోసం తామువెళ్లి డిప్యూటీ సిఎం నారాయణ స్వామిని కలిస్తే నీరు అతని గ్రూపు కదా! నీ కెందుకు నేను పని చేసి పెట్టాలి! ఎవరికి చెప్పుకొంటావో చెప్పుకో! అని నిర్లక్ష్యంగా మాట్లాడిన సంఘటనలు కొకొల్లాలుగా వున్నాయని నాయకులు పేర్కొన్నారు. తామందరు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి విధేయులుగా వున్నామని, స్థానికంగా డిప్యూటీ ≫2

## కార్పొరేటర్ పదవికి

# కేశినేని శ్వేత రాజీనామా

### త్వరలోనే టిడిపికి గుడ్‌బై

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) కుమార్తె, నగర పాలక సంస్థ ఎన్నికల్లో టిడిపి మేయర్ అభ్యర్థి కేశినేని శ్వేత కార్పొరేటర్ పదవికి రాజీనామ చేశారు. టిడిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆమె తన రాజీనామాను విజయవాడ నగర మేయర్ భాగ్యలక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా తన కార్పొరేటర్ సభ్యత్వం రాజీనామా లేఖను కౌన్సిల్లో పెట్టి ఆమోదించాలని మేయర్‌ను శ్వేత కోరారు. ఈ సందర్భంగా కేశినేని శ్వేత మీడియాతో మాట్లాడుతూ విజయవాడ పదకొండవ డివిజన్ కార్పొరేటర్‌గా నేను రాజీనామా చేశానన్నారు. రాజీనామా ఆమోదం పొందాక ≫2




పారిశుద్యకార్మికులు సోమవారం ఎన్టీఆర్ జిల్లాలో ఆందోళన చేస్తున్న దృశ్యం

# ఆగని పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

## డిమాండ్లు పరిష్కరించేదాకా ఆందోళన కొనసాగిస్తామని వెల్లడి

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** తమ సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వారు విధులను బహిష్కరించి మున్సిపాల్ కార్యాలయాలు, నగర పాలక సంస్థల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నారు. తమ ఆందోళనలో భాగంగా సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌ను మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్‌ను ముట్టడించే ప్రయత్నం చేసారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైనడిమాండ్లను పరిష్క ≫2



పూరీలోని జగన్నాథ ఆలయం వద్ద పునర్నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్న దృశ్యం

## కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులను
# కలవనున్న చంద్రబాబు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు,జనసేన అధినేత పవన్ కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసేందుకు సన్నద్ధమవుతున్నారు.రాష్ట్రంలో ఎన్నికల జాబితాలో ఓటు వేసుకున్న అక్రమాల గురించి వారికి వివరించనున్నారు.తప్పుడుగా నమోదు చేసిన ఓట్లు తొలగించాలని వారు అధికారులను విజ్ఞప్తి చేయనున్నారు.ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు మూడు రోజులపాటు కేంద్ర ఎన్నికల కమిషన్ పర్యటించనుంది. ఎన్నికల అధికారుల బృందం విజయవాడ చేరుకోనుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు రాష్ట్రానికి రానున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ బృందం ఎల్లుండి (మంగళవారం) పార్టీలతో భేటీ అవుతారు. ఓటర్ల జాబితాలో తప్పులు, ఫిర్యాదులపై రాష్ట్ర సీఈఓతో సమీక్ష నిర్వహిస్తారు. జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఎస్పీలతో సీఈసీ సమీక్ష చేస్తారు. ఎన్నికల సన్నద్ధతపై ఈ నెల 10న సీఈవో ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఎన్నికల కమిషన్ కేంద్ర విభాగాలు, సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులతో భేటీ అవుతుంది. ఈనెల 10న సాయంత్రం 4.30 గంటలకు సీఈసీ, కమిషనర్ల మీడియా సమావేశం జరగనుంది మీడియా సమావేశం అనంతరం సీఈసీ, ఎన్నికల కమిషనర్ల బృందం ఢిల్లీ వెళ్లనుంది.

## సిఆర్డిఏ కార్యాలయం ఎదుట
# రాజధాని ప్రాంత రైతుల ఆందోళన

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక సీఆర్డీఏ కార్యాలయం ఎదుట రాజధాని ప్రాంత రైతులు ఆందోళన దిగారు.వార్షిక కౌలును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు.అసైన్డ్ రైతుల,భూమిలేని రైతు కూలీలను ఆదుకోవాలని నినాదాలు చేసారు.రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ చెయించాలని కోరారు.రైతులు సీఆర్డీఏ కార్యాలయంలో లోపలికి వెళ్ళేందుకు వారు ప్రయత్నించగా అందుకు వారికి అనుమతి లభించలేదు,.వారు లోపలికి వెళ్ళకుండా పోలీసులు గేట్లు మూసివేసారు.దాంతో కొద్దిసేపు రైతులు వారితో వాగ్వాదం చేసారు..న్యాయమైన అంశాలపై తాము పరిష్కారాన్ని కోరుతూ వినతి పత్రం ఇచ్చేందుకు వచ్చామని, అధికారులు అందుకు అంగీకరించకపోవడం దారుణమని రైతులు వాదించారు.తమ ముఖాన గేట్లు వేయడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేసారు.సీఆర్డీఏ అధికారులు బయటకు వచ్చి వినతిపత్రం తీసుకోవాలని కోరారు.ఇందుకు తొలుత తగిన స్పందన లభించలేదు.చివరికి రైతు సంఘాల నాయకులు వినతిపత్రాన్ని సీఆర్డీఏ కార్యాలయంలో సమర్పించారు.

# అన్ని ఇళ్లకు స్వచ్ఛమైన మంచినీరు

>> ఎద్దడి అనేది తలెత్తకుండా ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యచరణ ప్రణాళిక అమలు సత్వరం జరగాలని ఆదేశాలు జారీ చేసారు. పల్లెప్రాంతాల్లో ప్రతి ఇంటికి మంచినీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అమలులో జాప్యం జరుగకూడదన్నారు.ఈ ఉత్తర్వులను అనుసరించినట్లు గ్రామీణ ప్రాంతంలో మంచినీటికి కటకటలుండకూడదనే లక్ష్యంతో రూ.10,974కోట్లును కేటాయింపు జరిగినట్లు సమాచారం ఆయా అంశాలో అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమార్పులు తీసుకొని వస్తోంది.గ్రామాల్లో మంచినీటి ఎద్దడిలేకుండా చర్యలు చేపట్టింది.గ్రామీణ ప్రాంతాల్లో అన్ని తరుణాల్లో మంచినీటికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితులే ఉంటున్నాయి. భూగర్భజలాలు అడుగంటి, సరైన నిర్వాహణలేనందు వలన మంచినీటి బోర్లు కూడా సహకరించని పరిస్థితులున్నాయి.ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి అవసరాలను తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి జగన్ పలు పర్యాయాలు వెల్లడించారు.ప్రతి ఇంటికి మంచినీటి అందాలని జగన్ అధికారులను ఆదేశాలు జారీ చేసారు. మంచినీటిని మెరుగైన రీతిలో గ్రామీణ ఇళ్లకు అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.ఇందులో భాగంగా ఇంటింటికీ కుళాయికొళాయిలు ఇచ్చేందుకు జలజీవన్మిషన్ కింద ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా లేనందు వలన ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో కలుషిత నీరు తాగుతున్న పరిస్థితులకు స్వస్తి చెప్పాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు.జలజీవన్ మిషన్ పరిధిలోనే కాకుండా మంచినీటి వ్యవస్థను మరింత పటిష్టంగా అమలు చేసే దిశలో జగనన్న ప్రాజెక్టులను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు .ఇదే సందర్భంలో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ప్రజలందరి ఆరోగ్యసమస్యలు,వైద్య అవసరాలు ఉన్నా,కరోనా అనుమానిత లక్షణాలున్నా అత్యవసర సేవలు అందించడానికి వీలుగా వారికి అత్యవసరంగా చేసే కాల్సెంటర్లు నెంబర్లుపట్ల పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. 104,14410, 1902 నెంబర్లకు ఫోన్ చేసినా వెంటనే వెళ్లి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. వైద్య సేవలందించడం వంటి ప్రక్రియలు సజావుగా జరిగే విధంగా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

# ఉద్యోగులందరికి 'పట్టా'ల పండుగ

>> లకు, విశ్రాంత ఉద్యోగులకు అందరికీ ఇళ్లస్థలాలు మంజూరుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అంగీకరించారన్నారు. ఈ కార్యక్రమాన్ని సాకారం చేయడంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఇతర కార్యనిర్వాహక వర్గం తనకు చేదోడువాదోడుగా నిలిచి సహకరించారని భూమన అభినందించారు. మూడవవిడతలో విశ్రాంత ఉద్యోగులకు, మిగిలిన ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇవ్వడం కోసం ఏర్పేడు పాగాలి వద్ద స్థలం సిద్ధం చేశామన్నారు. టిటిడి ఛైర్మన్గా,తిరుపతి ఎమ్మెల్యేగా ఉండటం వల్ల ఈ కార్యక్రమం విజయవంతంగా చేయగలిగానని భూమన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు ఉద్యోగుల ఇళ్లస్థలాల విషయమై చూస్తాం,చేస్తాం అన్నారుగాని చేసిందిమాత్రం గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిఅని ఆయన చెప్పారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ ఇళ్లస్థలాల విషయంలో ఉద్యోగులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, పూర్తిగా ప్రభుత్వ భూమి కొనుగోలుచేసి అందరికీ అందిస్తామన్నారు. కోర్టు కేసులు ఉండవని స్పష్టం చేశారు. శ్రీవారి భక్తులంటే ఎంతో ప్రేమని, వారికి ఉద్యోగులు మరింత అంకితభావంతో సేవలందించాలని ధర్మారెడ్డి కోరారు. రెండవవిడతలో సోమవారం 1,703మంది ఉద్యోగులకు ఇంటిపట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, న్యాయాధికారి జస్టిస్ వీర్రాజు, సిఇ నాగేశ్వరరావు, టిటిడి ఉద్యోగసంఘాల నాయకులు వీరకిశోర్, హేమంత, గోల్కొండ వెంకటేశం,మల్లారెడ్డి నాగార్జున, వెంకటమునిరెడ్డి, రవికుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# హజ్ కోటాపై భారత్-సౌదీ ఒప్పందం

**రియాద్, జనవరి 8:** హజ్ కోటాపై భారత్-సౌదీ అరేబియా తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 2024 సంవత్సరానికిగాను భారత్నుంచి 1,75,025 మంది యాత్రికులకు అవకాశం కల్పించనుంది. జెడ్డాలో జరిగిన కార్యక్రమంలో భారత్ తరపున మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి ఇరానీ, విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి మురళీధరన్, సౌదీ తరపున హజ్ మినిస్టర్ డాక్టర్ తౌఫిగ్ అల్రబియా ఒప్పందపై సంతకాలు చేశారు. ఈ కోటా ప్రకారం 1,40,020 సీట్లు హజ్ కమిటీ ద్వారా వెళ్లే వారికి కేటాయిస్తారు. 35,005 సీట్లు ప్రైవేట్ ఆపరేటర్ల నుంచి వచ్చే వారికి ఇవ్వనున్నారు. యాత్రికులకు కీలక సమాచారం అందించడంలో భారత్ చేపట్టిన డిజిటల్ కార్యక్రమాలను సౌదీ బృందం అభినందిం చింది. వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు స్మృతి ఇరానీ పేర్కొన్నారు.



రాజ్యసభ ఎన్నికలకు ఆప్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న స్వాతి మలివాల్

# 11మంది క్షమాభిక్ష రద్దు

>> జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. అంతేగాక, ఈ కేసులో రెమిషన్ కోరుతూ దోషి చేసిన విజ్ఞప్తిని పరిశీలించాలంటూ 2022 మార్చిలో సుప్రీంకోర్టు మరో బెంచ్ ఇచ్చిన ఆదేశాలపైనా తాజా ధర్మాసనం స్పందించింది. వాస్తవాలను దాచి, మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలను పొందాడని పేర్కొంది.

2002లో గోద్రా రైలు దహనకాండ తర్వాత గుజరాత్లో అల్లర్లు జరిగినప్పుడు ఈ అత్యాచార ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఆ సమయంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవితఖైదు విధించింది. బాంబే హైకోర్టుకూడా దీన్ని సమర్థించింది. దోషులు 15 యేళ్లు కారాగారంలో గడిపారు. తర్వాత తనను విడుదల చేయాలంటూ వారిలో ఒకడు సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని సర్వోన్నత న్యాయస్థానం గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో నిందితులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సభ్యులు సిఫార్సు చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ కోర్టు రెమిషన్ మంజూరు చేయడంతో 2022 ఆగస్టు 15న వారంతా విడుదలయ్యారు.

**సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

కాగా, సర్వోన్నత న్యాయస్థానం తీర్పును విపక్ష పార్టీలు స్వాగతించాయి. ఇది న్యాయం సాధించిన విజయమని వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్గాంధీ కాషాయ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. నేరస్తులను కాపాడేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను రాహుల్ ఎండగటారు.

# కార్మికుల ఆందోళన

>> రించే అంత వరకు సమ్మె వదలబోమని మున్సిపల్ కార్మికులు స్పష్టం చేశారు. కోవిడ్ సమయంలో ఎనలేని సేవలు అందించిన మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం గుర్తించడం లేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ ముట్టడి నేపథ్యంలో మున్సిపల్ కార్మికులను అరెస్ట్ చేసేందుకు భారీగా పోలీస్ బలగాలు మోహరించాయి. సుమారు రెండు కిలోమీటర్ల మేరకు బస్సులను ఏర్పాటు చేసి పోలీస్ స్టేషనులకు, కళ్యాణ మండపాలకు మున్సిపల్ కార్మికులను తరలించేందుకు పోలీసులు ప్రణాళిక సిద్ధం చేశారు.అయినప్పటి వారు విజయవాడ కలెక్టరేట్ను ముట్టడిం చేందుకు యత్నించగా పోలీసులు వారిని సమీప పోలీసు స్టేషన్లుకు తరలించారు.తరువాత వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలచేసారు. గుంటూరు, కాకినాడ,తిరుపతి,ఏలూరులో పారిశుద్ధ్య కార్మికులు ఆందోళనను తీవ్ర స్థాయిలో నిర్వహించారు.

## ప్రస్తుతం రాజకీయాలకు
# దూరంగా ఉన్నా
### - లగడపాటి రాజగోపాల్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 8, (ప్రభాతవార్త):** ప్రస్తుతం తాను రాజకీయాలకు దూరంగా ఉన్నానని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ అన్నారు. సోమవారం రాజమండ్రిలోని మాజీ ఎంపిలు ఉండవల్లి అరుణ్కుమార్, హర్షకుమార్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఓ ప్రత్యేక కార్యక్రమానికి హాజరవడానికి వచ్చి తన ఆత్మీయ మిత్రులైన ఉండవల్లిని, హర్షకుమార్ కలవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై పలువురు పాత్రికేయులు ప్రశ్నించగా దానిపై మాట్లాడేందుకు ఆయన తాను ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నానని సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా లగడపాటిని పలువురు ప్రముఖులు కలిసి గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు.

# ఆ నలుగురిపై అనర్హత వేటు!

**విజయవాడ,జనవరి8, ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ను పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలపై వైఎస్సార్సీ అధిష్టానం తీవ్ర అసహనం ఉంది.వారిపై శాసనసభ స్పీకరు,శాసనమండలి చైర్మన్లకు ఫిర్యాదు చేసింది.వారిని అనర్హులుగా చేయాలని కోరుతూ ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి,ఆనం రాంనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి,మేకపాటి చంద్రశేఖర్రెడ్డి,ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, సి.రామ చంద్రయ్యపై అనర్హత వేట వేయాలని ఫిర్యాదు చేసింది. పార్టీ తరపున మండలి కార్యదర్శికి శాసనమండలి మంత్రి మేరుగు మురళీ, మాజీ వెల్లంపల్లి శ్రీనివాస్.ఎంఎల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదుచేసారు.

# 108,104 వాహన సిబ్బంది సమ్మె నోటీసులు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అత్యవసర వైద్యసేవలను అందించే 108, 105 వాహన సిబ్బంది ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చారు.ఈ నెల 22లోపు తమ సమస్యలు పరిష్కరించాలని ఆ ఉద్యోగులు డిమాండ్ చేసారు.లేని పక్షంలో ఈ నెల 23 నుంచి సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.వారు సమ్మె నోటీసు పత్రాలను ఆరోగ్యశ్రీ సీఈవో,వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేసారు.మొత్తం 7వేలమంది ఉద్యోగులు 108,104 తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్లో పనిచేస్తున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు.ఈఎంటీ పోస్టుల భర్తీలో వెయిటేజీ కల్పించాలని కోరారు.ఈ నెల 22 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్లో ఇప్పటికే గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్నారు.అయితే అత్యవసర వైద్యసేవల సిబ్బందితో వైద్యఆరోగ్యశాఖ త్వరలోనే చర్చలు జరిపే అవకాశం ఉంది.

# కేశినేని శ్వేత రాజీనామా

>> నేను కూడా టిడిపికి రాజీనామా చేస్తాను. మేము ఎప్పుడూ టిడిపిని వీడాలని అనుకోలేదు. టిడిపి మమ్మల్నీ వద్దనుకున్నపుడు మేము పార్టీలో కొనసాగడం కరెక్ట కాదు. పార్టీకి తర్వాత కేశినేని నాని కార్యకర్తలతో మాట్లాడి భవిష్యత్ కార్యచరణను ప్రకటిస్తారు. గౌరవం లేని చోటు మేము పనిచేయలేము. కేశినేని నాని, నేను ప్రజల తరుపున పోరాటం చేస్తాము. గత సంవత్సరం కాలం నుంచి టిడిపిలో కేశినేని నాని అవమానాలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కృష్ణాజిల్లాలో జరుగుతున్న విషయాలు ఇప్పటి వరకూ టిడిపి అధిష్టానానికి తెలియదు అనే భ్రమలో ఉన్నాము. మున్సిపల్ ఎన్నికలప్పుడు విజయవాడలో ముగ్గురు నాయకులు మమ్మల్ని ఇబ్బంది పెట్టారు. మేము బయటకి వెళ్లున్నము పార్టీ నుంచి మాతో వచ్చే వాళ్లకి కచ్చితంగా అండగా ఉంటాము. తిరువూరు సభకి కేశినేని నానికి ఏంటి సంబంధం అని లోకేష్ అడిగారు. ఆయన పార్లమెంట్ నియోజవర్గంలో అయనకు సంబంధం ఏంటి అని అడగడం లోకేష్ తెలివితేటలకు నిదర్శనం. కేశినేని నాని మూడోసారి కూడా విజయవాడ పార్లమెంట్ నుంచే పోటీ చేస్తారు అని కామెంట్స్ చేశారు. ఇక అంతకుముందు కేశినేని శ్వేత, టిడిపికి రాజీనామా చేయబోతున్నట్టు ఎంపీ కేశినేని నాని ట్విట్టర్ వేదికగా తెలిపారు.వీరి రాజీనామాలతో టిడిపికి బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది. రాజీనామాకు ముందు టిడిపిలో ఉన్నప్పుడు తనను అన్నగా ఆదరించిన నారాలోకేష్,బిడ్డగా తనకు మద్దతు తెలిపిన చంద్రబాబుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు..రాజీనామా సందర్భంలో ఆమె టిడిపికి చెందిన విజయవాడ తూర్పు ఎంఎల్ఏ గద్దె రామ్మోహనరావును కలుసుకున్నారు.నాని తాను ఢిల్లీ వెళ్లి లోక్సభ స్పీకరు రాజీనామా పత్రం అందజేస్తానని తెలిపారు.ఆయన ఆమోదించిన వెంటనే టిడిపికి రాజీనామా చేస్తామన్నారు.ఈ పరిణమాలతో విజయవాడలో రాజకీయం రసవత్తరంగా మారింది.

# నారాయణ స్వామిపై తిరుగుబాటు

>> సిఎం నారాయణస్వామి పనితీరుతో నాయకులు, కార్యకర్తలు తీవ్ర మనోవేదనకు గురైనట్లు జిల్లా వైఎస్సార్సీ కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి వ్యవహారశైలిపై తాము పలుమార్లు ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వీరు సైతం సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు డిప్యూటీ సిఎం నారాయణస్వామిపై తీవ్ర వ్యతిరేకంగా వుండటంతో ఇక్కడి నుండి వైఎస్సార్సీ విజయం సాధించాలంటే కొత్త అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలపాలని నాయకులు, కార్యకర్తలు పార్టీ అధిష్టానంకు స్పష్టం చేశారు. కొత్త అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపితే నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పని చేసి జిడినెల్లూరు స్థానం వైఎస్సార్సీ ఖాతాలో వేస్తామన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు 'సిఎం వైఎస్ జగన్ ముద్దు - డిప్యూటీ సిఎం నారాయణస్వామి వద్దు' అనే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సమావేశంలో నియోజవకర్గ వైఎస్సార్సీ నాయకులు జగదీశ్వర్రెడ్డి, గుణశేఖర్మొదలియార్, శుఖర్రెడ్డి, బండి ధనంజయరెడ్డి, ఎంపిపి హేమలత సురేష్రెడ్డి, జడ్పీటీసీ దొరస్వామి యాదవ్, నియోజకవర్గ ఎంపిటిసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 09-01-2024, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
త్రయోదశి రా.9.25, జ్యేష్ఠ రా.9.11,
వ.తె.4.40-6.10, ఉత్తరాషాఢ కార్తె
దు.ఉ.9.01-9.46, 2) 10.24-11.09
శుభసమయం-ఉ.7.30-8.20,
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**వృషభం :** నూతన విద్యా అవకాశాలు పొందుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థికంగా బాగుంది.

**సింహం :** పట్టుదలతో ముందుకు సాగుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ రంగంలో రాణిస్తారు.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం :** శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టిన ముందుకు సాగవు. దైవదర్శనం.

**ధనుస్సు :** గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. వాహన యోగం.

**కుంభం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. వస్తు లాభం.

**మీనం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:08/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 823286
2nd Prize Rs.7000/- 69876
3rd Prize Rs.3500/-
10504 23975 26389 34374 35975
59081 65882 74148 90929 96819
4th Prize Rs.200/-
0315 0583 3515 4703 5269 7644 7929
8332 8617 9173
5th Prize Rs.100/-
0762 1972 2067 5075 5811 7246 7363
7660 8170 8178
6th Prize Rs.50/-
0027 1539 3537 4829 6292 7779 8879
0060 1928 3558 4917 6501 7795 8908
0324 2041 3622 5050 6585 7836 9037
0455 2081 3714 5091 6785 7908 9047
0557 2151 3874 5213 6824 7952 9684
0702 2191 3969 5295 6848 7979 9699
0714 2337 4078 5455 6888 8065 9770
0785 2397 4092 5490 7039 8081 9807
0816 2453 4095 5552 7063 8182 9812
0872 2455 4189 5588 7174 8266 9862
0938 2476 4391 5756 7320 8329
0978 2796 4628 5989 7349 8701
1182 2877 4717 6116 7533 8722
1210 3020 4752 6175 7583 8740
1349 3185 4777 6177 7608 8832

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 346646
2nd Prize Rs.7000/- 57748
3rd Prize Rs.3500/-
01218 06196 08082 21212 49302
50291 61427 67425 76057 87679
4th Prize Rs.200/-
0526 0776 1702 2248 2399 2907 5425
6713 9687 9853
5th Prize Rs.100/-
0782 1087 1486 1630 2859 5666 7178
7402 7903 7923
6th Prize Rs.50/-
0206 1639 3231 4268 5781 7020 9214
0282 1922 3350 4419 5880 7144 9337
0336 1935 3365 4480 6273 7276 9401
0382 2021 3418 4529 6274 7288 9412
0701 2025 3504 4812 6391 7335 9526
0876 2171 3634 4836 6541 7408 9535
0977 2325 3694 4843 6565 7664 9549
1028 2447 3743 4935 6598 7710 9668
1221 2548 3788 4940 6600 7758 9772
1240 2731 3922 5413 6629 7912 9792
1272 2743 3929 5427 6642 8317
1303 2803 3942 5428 6683 8373
1475 2884 3978 5548 6691 8391
1547 3041 4160 5553 6870 8432
1617 3087 4164 5649 6951 8859

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:08/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 142610
2nd Prize Rs.7000/- 85641
3rd Prize Rs.3500/-
07935 11882 15630 23259 25653
29447 44247 63638 74664 77209
4th Prize Rs.200/-
0235 0820 2639 4793 6199 6515 8336
9323 9587 9692
5th Prize Rs.100/-
1015 1496 2122 2262 5912 5930 6022
6410 8587 9700
6th Prize Rs.50/-
0651 1570 3124 4761 6751 8322 9328
0664 1713 3232 5198 6780 8368 9443
0681 1748 3316 5234 6782 8462 9523
0862 1793 3391 5493 6865 8481 9554
0907 1842 3403 5506 6945 8510 9607
0985 1849 3532 5709 7288 8591 9631
1094 2072 3577 5744 7371 8718 9637
1095 2194 3599 5905 7375 8747 9686
1140 2223 3642 6079 7408 8930 9850
1157 2260 3675 6268 7691 8995 9919
1205 2327 3780 6402 7711 9016
1354 2502 4579 6532 7850 9025
1397 2515 4701 6640 7911 9078
1459 2638 4724 6722 8179 9245
1540 2983 4757 6742 8292 9268

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 961297
2nd Prize Rs.7000/- 10859
3rd Prize Rs.3500/-
06152 17965 23778 33376 36306
38215 45664 53520 58248 85948
4th Prize Rs.200/-
0858 2054 4411 4543 6321 7184 8115
8492 9864 9932
5th Prize Rs.100/-
1387 2759 3072 3075 3689 3800 3927
5590 6372 9302
6th Prize Rs.50/-
0053 1728 3541 4547 6080 7941 8914
0140 1806 3611 4604 6082 7981 8933
0152 1825 3642 4654 6328 7992 9017
0750 1888 3656 4731 6413 8037 9086
0796 1892 3660 4930 6676 8118 9210
0836 1946 3757 4994 6741 8120 9485
0934 2208 3860 5038 6907 8163 9595
1020 2258 3910 5166 7085 8196 9775
1162 2372 3914 5203 7147 8291 9816
1187 2439 4070 5246 7268 8303 9942
1266 2567 4077 5282 7435 8663
1355 2693 4078 5447 7487 8728
1441 2767 4139 5457 7589 8765
1558 2979 4243 5568 7639 8813
1724 3314 4407 5780 7901 8845

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:08/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 285642
2nd Prize Rs.7000/- 68481
3rd Prize Rs.3500/-
12595 35726 45551 65531 68793
72284 78525 90887 96720 99726
4th Prize Rs.200/-
0524 0933 1083 2365 3696 3979 5478
7615 7792 8453
5th Prize Rs.100/-
1280 2191 3993 5587 6490 6959 7445
7721 8759 9819
6th Prize Rs.50/-
0029 2286 3450 4524 5888 7480 8439
0096 2339 3478 4543 6111 7487 8474
0256 2461 3679 4793 6205 7494 8754
0522 2540 3682 4851 6255 7570 8880
0579 2545 3693 4943 6273 7571 9041
0678 2582 3694 5060 6274 7592 9267
0861 2627 3766 5073 6290 7961 9319
0866 2682 3771 5078 6321 7979 9667
1100 2893 3785 5096 6346 8091 9674
1374 2910 3793 5125 6596 8109 9779
1485 3195 3798 5269 6691 8157
1526 3286 3900 5276 6705 8210
1606 3353 4000 5415 6946 8232
1775 3372 4218 5622 7068 8400
2137 3425 4439 5807 7231 8426

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 795784
2nd Prize Rs.7000/- 53209
3rd Prize Rs.3500/-
05605 11034 30470 58603 61125
62704 71419 83275 87888 91894
4th Prize Rs.200/-
0361 0806 1011 3988 4246 4958 6774
6877 8359 9972
5th Prize Rs.100/-
0435 1218 2096 2634 5557 6234 8222
8538 8902 9773
6th Prize Rs.50/-
0264 1684 3251 4579 6119 7087 8517
0300 1746 3257 4791 6176 7136 8788
0353 1759 3288 4932 6239 7203 9209
0379 1943 3423 4988 6250 7236 9319
0425 2124 3623 5235 6336 7383 9329
0635 2312 3645 5251 6400 7399 9619
0865 2326 3691 5321 6451 7726 9877
0944 2473 3813 5381 6598 7734 9942
0949 2572 3865 5523 6654 7832 9973
0962 2644 3923 5720 6722 7860 9993
0978 2783 4168 5731 6725 7962
1081 3093 4439 5743 6861 7976
1384 3129 4442 5759 7009 8088
1511 3138 4573 5962 7034 8218
1526 3199 4578 6037 7056 8468

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:08/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 531580
2nd Prize Rs.7000/- 50329
3rd Prize Rs.3500/-
00963 28617 30653 40818 42162
49648 65807 67220 75694 78725
4th Prize Rs.200/-
0136 0679 2817 4328 5103 5546 5552
8397 8913 9295
5th Prize Rs.100/-
1041 1064 1475 3354 4260 4571 4647
6243 7826 9698
6th Prize Rs.50/-
0143 1356 2523 4652 6022 7920 8904
0225 1359 2689 5041 6119 7931 8998
0315 1432 2747 5130 6295 8056 9369
0326 1490 2766 5164 6393 8097 9393
0336 1518 3321 5322 6636 8183 9605
0347 1535 3474 5505 7053 8259 9618
0605 1540 3755 5513 7092 8357 9731
0773 1633 3777 5576 7184 8423 9844
0800 1683 3799 5605 7234 8471 9917
0868 1958 3857 5622 7253 8559 9987
0894 2104 4037 5655 7315 8560
1109 2139 4078 5773 7400 8630
1121 2262 4144 5809 7407 8689
1192 2358 4181 5951 7635 8836
1202 2401 4548 5993 7830 8870

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 449439
2nd Prize Rs.7000/- 06647
3rd Prize Rs.3500/-
00019 05567 20248 22754 25951
27937 30912 71593 72806 77385
4th Prize Rs.200/-
0668 4684 5793 5836 6774 6980 7255
7751 7993 9330
5th Prize Rs.100/-
0574 1275 1812 2603 4915 5069 5921
7378 8047 8939
6th Prize Rs.50/-
0095 1398 2502 4467 5663 7774 9206
0234 1456 2536 4522 5678 7874 9249
0477 1583 2573 4658 6193 7903 9316
0488 1673 3061 4731 6252 7952 9515
0696 1851 3270 4990 6362 7966 9547
0759 1926 3353 5059 6458 7979 9614
0768 2124 3393 5077 6470 8065 9771
0793 2222 3408 5090 6700 8082 9960
0797 2249 3680 5117 6933 8084 9979
0886 2251 3713 5186 6976 8329 9996
0911 2332 3751 5351 7278 8522
0921 2359 3989 5412 7359 8944
0963 2392 4135 5454 7454 8977
0992 2406 4208 5493 7613 8978
1317 2428 4371 5520 7746 9186

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:08/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 842256
2nd Prize Rs.7000/- 28577
3rd Prize Rs.3500/-
16475 44729 58576 59668 72167
72188 75357 78739 90324 93073
4th Prize Rs.200/-
0356 0497 2087 4685 4774 5017 7123
7572 7661 8718
5th Prize Rs.100/-
0779 0798 0856 3457 4589 4763 6561
7099 8244 9927
6th Prize Rs.50/-
0258 1871 3130 3941 6320 7997 9281
0284 1872 3356 4265 6348 8080 9292
0318 1892 3398 4310 6540 8275 9314
0426 1928 3445 4429 6555 8307 9357
0535 2207 3491 4444 6699 8311 9576
0608 2265 3495 4585 6957 8343 9833
0673 2333 3529 4602 6978 8477 9845
1020 2338 3536 4638 7068 8500 9867
1072 2644 3564 4861 7200 8505 9930
1143 2645 3631 5410 7424 8627 9994
1202 2880 3641 5444 7432 8660
1245 2885 3726 5509 7579 8910
1335 2892 3845 5617 7602 9212
1480 2906 3850 5985 7692 9238
1530 3065 3895 6048 7845 9258

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 667134
2nd Prize Rs.7000/- 37933
3rd Prize Rs.3500/-
07441 14375 20725 24555 53659
54885 55341 73192 88803 97488
4th Prize Rs.200/-
2123 2693 2840 3714 5260 5275 6241
7141 8370 9728
5th Prize Rs.100/-
0687 1381 3232 4588 5322 5405 5613
6049 7563 7850
6th Prize Rs.50/-
0001 1141 2852 4698 6141 7279 9187
0165 1241 3122 4780 6280 7423 9278
0179 1253 3296 4824 6317 7529 9430
0190 1372 3397 4865 6367 7679 9477
0365 1383 3435 5049 6455 7847 9535
0580 1713 3494 5158 6525 7939 9584
0617 1760 3586 5372 6544 7964 9631
0635 1826 3611 5389 6586 7967 9796
0639 1937 3667 5447 6589 8055 9864
0680 2171 3696 5448 6619 8061 9962
0713 2183 4023 5481 6859 8273
0820 2288 4216 5576 6924 8356
0868 2398 4479 5808 6968 8386
0882 2646 4576 5950 6976 8614
1066 2742 4696 5974 7027 8619

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:08/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 952129
2nd Prize Rs.7000/- 74215
3rd Prize Rs.3500/-
17396 28630 39120 41392 52903
63111 74787 85361 85832 96257
4th Prize Rs.200/-
0817 5130 5234 6029 6338 6850 8183
9259 9313 9523
5th Prize Rs.100/-
1194 1419 1572 2824 5451 5674 6205
6743 6841 9107
6th Prize Rs.50/-
0158 1745 3819 4942 6562 7872 9045
0345 1748 3961 5144 6582 7991 9108
0363 1843 3968 5332 6609 8068 9157
0591 1931 3986 5368 6675 8075 9192
0727 2118 4057 5384 6809 8131 9209
0827 2143 4075 5508 6939 8516 9658
0900 2163 4217 5565 6995 8533 9720
1175 2184 4334 5582 7144 8543 9785
1248 2189 4429 5694 7150 8570 9806
1344 2218 4445 5895 7154 8589 9870
1376 2619 4546 5990 7290 8699
1413 2741 4553 6012 7431 8780
1669 3183 4610 6106 7434 8896
1734 3224 4774 6382 7460 8966
1743 3544 4888 6547 7839 9018

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 638143
2nd Prize Rs.7000/- 51472
3rd Prize Rs.3500/-
16668 27634 38314 49726 51675
62492 73423 84778 95396 95834
4th Prize Rs.200/-
3692 4573 5496 7595 7806 8062 8674
8980 9526 9865
5th Prize Rs.100/-
2651 2911 3201 3976 4081 5647 5689
7596 9035 9818
6th Prize Rs.50/-
0123 1207 2718 4323 5848 7267 8929
0158 1239 2912 4336 5946 7449 9018
0216 1245 2975 4430 5967 7497 9019
0286 1384 3049 4440 6097 7529 9436
0325 1617 3356 4758 6107 7724 9450
0530 1763 3402 4791 6108 7836 9656
0609 1764 3410 4810 6122 7894 9696
0870 1959 3536 4811 6542 7902 9721
0918 2069 3668 4872 6650 8043 9724
0957 2125 3918 4929 6686 8050 9971
0987 2193 3956 5021 6705 8390
1053 2306 4148 5388 7027 8491
1115 2405 4157 5437 7080 8512
1138 2505 4253 5610 7144 8765
1177 2649 4257 5624 7206 8793



## గ్రామంలోని అపరిష్కృత సమస్యలపై కమిషన్ చైర్మన్‌కు మొర

**తిరుపతి,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా డక్కిలిమండలం పాతనాతలపాడు గ్రామంలోని నక్కలకులస్థులు అపరిష్కృతంగా ఉన్న ఇంటిస్థలాలు, ప్రభుత్వంకేటాయింపబడిన భూములకు పట్టాల విషయంపై రాష్ట్ర షెడ్యూల్డ్‌కులాల కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుకు మొరపెట్టారు. తమ సమస్యలు గతనుండి అలాగే ఉన్నాయని, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం షెడ్యూల్డ్‌కులాల కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు డక్కిలి మండలం పాతనాతలపాడు గ్రామంలో పలువురు పికారీలు కలసి తమ సమస్యలను విన్నవించారు. 1984వ సంవత్సరం నుండి భూమిలో సాగుచేసుకుంటున్నామని, పట్టా ఇవ్వలేదని, 70యేళ్ల వృద్ధురాలు విన్నవించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌ను గ్రామస్థులు దుశ్శాలువతో సన్మానించారు.

# చంద్రబాబు 'రా..కదలిరా'కు ప్రజలు జేజేలు

**ఓర్వలేకనే సిఎం, మంత్రులు పిచ్చిప్రేలాపనలు**

**'మాటతప్పకపోవటం..' అంటే రైతుల ఆత్మహత్యల్లో ఏపిని దేశంలోనే తొలిస్థానంలో నిలపడమేనా?**

**'జయహో బిసి'లో భాగంగా త్వరలో టిడిపి 962 మండల స్థాయి సమావేశాలు**

**మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర**



**అమరావతి, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రా..కదలిరా' కార్యక్రమం ద్వారా టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు రాష్ట్రంలోని ప్రజలలో మమేకం అవుతున్నారని, టిడిపి చేపట్టిన బహిరంగ సభలకు ప్రజలు భారీస్థాయిలో తరలివచ్చి, ఈ అరాచక ప్రభుత్వ దుర్మార్గ పాలనను ఇకపై సహించేది లేదని గొంతెత్తుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.. సోమవారం ఆయన మంగళగిరి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కులమతాలకు అతీతంగా పిల్లలనుంచి వృద్ధుల వరకు 'రా..కదలిరా' సభలకు హాజరవుతున్న తీరుచూస్తే తమ బిడ్డల భవిష్యత్ కోసం ప్రజలు ఎంతగా తపన పడుతున్నారో అర్థమవుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ బహిరగసభలకు అశేషంగా తరలివస్తున్న ప్రజల్ని చూసి వైకాపా నేతలు, మంత్రులు పిచ్చిప్రేలాపనలు పేలుతున్నారని అన్నారు. ఒక్క చాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అన్ని వర్గాల వారిని తీవ్రంగా వంచించాడని అన్నారు. రైతులు ఈ ప్రభుత్వాన్ని, సిఎంను నమ్మి మునిగిపోయారని అన్నారు. నష్టపోయిన రైతులకు సైతం పరిహారం ఇవ్వలేని ఈ ప్రభుత్వం కనీసం వారిని పరామర్శించి ధైర్యం చెప్పేందుకు కూడ ముందుకు రాకపోవటం విచారకరమని అన్నారు.. తమది రైతు ప్రభుత్వమంటూ, రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి దేశంలోనే అగ్రస్థానంలోన నిలిపారన్నారు. రాష్ట్రంలోని యువతను జగన్‌రెడ్డి దారుణంగా వంచించారని, ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి తన అవినీతి పత్రిక క్యాలెండర్లు విడుదల చేసుకున్నా రన్నారు. సంక్షేమం ముసుగులో దోపిడీచేస్తూ జగన్‌రెడ్డి మోసకారీ సంక్షేమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ఒకచేత్తో రూ.10 ఇస్తూ మరో చేత్తో వారి నుంచి రూ.100 లాక్కుంటున్నారని అన్నారు.జగన్‌రెడ్డి తన 4 ఏళ్ల 9 నెలల పాలనలోరాష్ట్రం కోసం, ప్రజల కోసం ఒక్క నిర్మాణం చేసింది లేదన్నారు. టిడిపి ప్రభుత్వంలో కట్టిన భవనాలు, ప్రజల ఇళ్లకు కూడ తన పార్టీ రంగులేసుకున్నారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేర్లుమార్చేరే తప్ప ,ఎక్కడా ఒక్క ప్రాజెక్టు పూర్తిచేసి, ఒక్క ఎకరాకు నీరిచ్చింది లేదన్నారు. సర్వేరాళ్లపై, రైతులకు అందించే పట్టాదారు పాసుపుస్తకాలపై, ఆఖరికి బాత్రూమ్ తలుపులు, గోడలపై కూడ తన బొమ్మలు ముద్రించుకుంటూ ప్రచార పిచ్చిలో తనకెవరూ సాటిరారని జగన్‌రెడ్డి నిరూపించుకున్నారని అన్నారు.

**చంద్రబాబు ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయి**

చంద్ర బాబుప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయని కొల్లు రవీంద్ర అన్నారు. ప్రతినెలా 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఆర్థికసాయం, 'తల్లికి వందన' పథకం కింది చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, ప్రతికుటుంబానికి ఏడాదికి 3 వంటగ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీరు, ప్రతి రైతుకు ఏటా రూ.20 వేల ఆర్థికసాయం, ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి , బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం, రాబోయే అయిదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పన వంటి చంద్రబాబు ప్రకటించిన గొప్ప పథకాలతో ప్రజాభిమానం టిడిపివైపు కొట్టొచ్చినట్టు కన్పిస్తోందన్నారు.కాగా 'జయహో బిసి' కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో 962 సమావేశాలు నిర్వహించబోతున్నామని కొల్లు రవీంద్ర వివరించారు.

## తిరుమల సమాచారం



## 16న తిరుమలలో పార్వేట ఉత్సవం

### 15న సంక్రాంతి వేడుకలు, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసం చివరన ఈనెల 15వతేదీ సంక్రాంతి పర్వదినం, 16వతేదీ కనుమపండుగరోజు పార్వేట ఉత్సవం జరుగుతుంది. అదేరోజు గోదాకల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమలేశుని ఆలయంలో 16వతేదీ మంగళవారం మధ్యాహ్నం ఉభయ దేవేరులతో కలసి మలయప్పస్వామి, శ్రీకృష్ణ స్వామి ఆలయం నుండి మంగళవాయిద్యాలు, ఛత్రచామరల నడుమ పాపవినాశనం మార్గంలోని పార్వేటమండపం చేరుకుంటారు. అక్కడ ఆస్థానం, పార్వేట కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారు వేటాడిన రీతిలో బాణాలు విసిరి వన్యమృగాలను వేటాడుతారు. అక్కడ నుండి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుంటారు.

కాగా 16వతేదీ గోదాదేవి కల్యాణం వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమా లతో ఆలయంలో జరిగే అష్టదళపాదపద్మా రాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలోనూ 15వతేదీ సంక్రాంతి పర్వదినం సందర్భంగా భోగితేరు నిర్వహిస్తారు.

# నడకదారి భక్తుల రక్షణకు పటిష్ట ప్రణాళికలు

**ఏరియల్‌వాక్‌వే, అండర్‌పాస్, ఓవర్‌పాస్‌లు ఏర్పాటుకు కార్యాచరణ: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుపతి అలిపిరి కాలినడక మార్గంలో తిరుమలకు వచ్చే భక్తుల రక్షణకు పటిష్టప్రణాళికలు రూపొందించామని, త్వరలోనే అనుమతులు వస్తే తగిన చర్యలు తీసుకోనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. వన్యప్రాణిసంరక్షణ చట్టం ప్రకారం తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై కూడా ఆలోచన చేస్తున్నామన్నారు. భారతప్రభుత్వ వన్యప్రాణిసంరక్షణ కేంద్రం(డెహ్రాడూన్)కు లేఖరాసి, ఏరియల్‌వాక్‌వే, అండర్ పాస్, ఓవర్‌పాస్‌లు ఏర్పాటుకు ఆకృతులు అందించాలని కోరనున్నట్లు చెప్పారు. కాలినడక మార్గ భక్తుల రక్షణలో భాగంగా వన్యప్రాణుల నుండి భక్తులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించేందుకు టిటిడి, ప్రభుత్వ అటవీశాఖ అధికారులతో ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిసిఎఫ్ నాగేశ్వర రావు, సిఇ నాగేశ్వరరావు, ఎప్ఎసిఎఒ బాలాజీ, జూపార్కుక్యూరేటర్ శెల్వం, డిఎఫ్ఒ శ్రీనివాస్, డిఎఫ్ఒ సతీష్ తదితరులతో ఆయన సమావేశమై పలు అంశాలపై సమీక్షించారు. టిటిడి అందించిన 3.75కోట్ల రూపాయలతో వన్యప్రాణుల పర్యవేక్షణకు కాలవసిన కెమెరాట్రాప్‌లు, మానిటరింగ్ సెల్, వ్యూలైన్ల ఏర్పాటు, అవుట్‌పోస్టుల నిర్వహణకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. కాలినడకమార్గంలో ఏడవమైలు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు నడకదారికి ఇరువైపులా లైటింగ్ సౌకర్యంకల్పించాలని, మానిటరింగ్ కోసం భవనాన్ని సమకూర్చాలని సిఇని కోరారు. తిరుమల నడకమార్గాల్లో ఏరోజుకారోజు వ్యర్థాలను తొలగించాలని, తద్వారా అడవి జంతువులు రాకుండా చేయాలని ఆరోగ్యశాఖాదికారిణి ఆదేశించారు. నడకదారి మార్గంలో భక్తుల రక్షణకు తీసుకోవాల్సిన స్వల్పకాలిక,దీర్ఘకాలిక చర్యలను నివేదికలో పొందుపరిచారని తెలిపారు.



## దేవదేవుడి సేవలో రాఘవేంద్రరావు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వ రస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహాద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## ఏప్రిల్ నెల సేవాటిక్కెట్లు అందుబాటులోకి

### 18న ఎలక్ట్రానిక్ డిప్‌లో, 21న ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఏప్రిల్‌నెల ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 18వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు.

## ప్రభుత్వం దృష్టికి సిపిడబ్ల్యు స్కీం వర్కర్ల సమస్యలు తీసుకెళ్తా: చంద్రశేఖర్‌రెడ్డి

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :** గ్రామీణ రక్షిత సమగ్ర పథకాలలో వివిధ స్కీంలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌లో చేర్చే ప్రక్రియపై ప్రభుత్వ పెద్దల దృష్టికి తీస్కెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సలహాదారు ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామీణ రక్షిత పథకాల ఆర్‌డబ్ల్యూఎస్ విభాగాల్లోని కాంప్రహెన్సివ్ ప్రొటక్ట్ వాటర్ సోర్స్ స్కీముల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల రాష్ట్ర సమావేశాన్ని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యూనియన్ గౌరవాధ్యక్షులు



ప్రసంగిస్తున్న ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి

వినుకొండ రాజారావు అధ్యక్షతన నిర్వహించగా మరో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి, గోసిపాతల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షల మంది ఉద్యోగులకు భరోసా కల్పించి చిన్నస్థాయి ఉద్యోగులను ఆదుకున్నటువంటి సిఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ సమగ్ర నీటి సరఫరా విభాగాల్లో వివిధ క్యాడర్లు, ఎలక్ట్రిషన్, లైన్‌మెన్, ఫిట్టర్లు, అటెండర్లు, తదితరులు 20 ఏళ్ళుగా విధులు నిర్వహించే వారిని కాంట్రాక్టు వ్యవస్థ నుండి ఆప్కాస్‌లో చేర్చడానికి ప్రయత్నిస్తామన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వినుకొండ రాజారావు, రాష్ట్ర అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, గోపాల్, మల్లికార్జున్ కృష్ణ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కాంట్రాక్టర్ల వ్యవస్థనుండి భరోసా కల్పించాలని ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అన్నిజిల్లాల కార్మికులు పాల్గొన్నారు.

# మేం పార్టీకి విధేయులం

**రాజకీయంగా జగనన్నతోనే నడుస్తా**

**ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది**

**ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**



**శింగనమల, జనవరి 8 ప్రభాతవార్త:** తాము వైఎస్ఆర్‌సిపికి విధేయులమని ప్రాణం పోతున్నా సరే రాజకీయంగా వైఎస్ జగన్‌తోనే నడుస్తామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యేపత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఆదివారంరాత్రి తాను ఫేస్ బుక్‌లోలైవ్‌లో నేను మాట్లాడిందేమిటి, ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది ఏమిటని అని కావాలంటే నా లైవ్ వీడియో మరోసారి చూడాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను నీటి పంపిణీ గురించి జిల్లా స్థాయిలో అధికారులను ఉద్దేశించి మాట్లాడినట్లు అందరూ ఒకే పార్టీకి చెందిన వారం అయినప్పటికీ ఎవరికీ వారు నియోజకవర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్య మిస్తారని అన్నారు. ఈ క్రమంలోనే పక్క నియోజకవర్గాల్లోని వారితోనే పోరాటం చేయాల్సి వస్తోందని వివరించారు. ఇలాంటి పోరాటాలు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జరిగింది ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోండి ఎమ్మెల్యే టికెట్ గురించి ప్రశ్నలు అడిగినప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి అప్పజెప్పిన బాధ్యతను మేము చేశాం. ఆయన స్ఫూర్తితోనే నియోజకవర్గ ప్రజలకు మా చేతనైంది చేశాం అని సమాధానం ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు లేకపోతే 40 ఏళ్లుగా పరిష్కారం కాని శింగనమల చెరువు లోకలైజేషన్ సాధ్యమయ్యేదా, మిగులు జలాలను మానియోజకవర్గం చెరువులకు కేటాయించుకోవడం అయ్యే పనేనా, సీఎం రిలీఫ్ ఫండ్ మొదలుకుని ఎన్నో రకాల మా నియోజకవర్గ ప్రజలను ఉదారంగా ఆయన ఆదుకున్నారు. ఇవన్నీ మర్చిపోతామని ఎలా అనుకున్నారు. అనవసరంగా ఎక్కడికక్కడ నా మాటలను వక్రీకరించి పద్మావతి పార్టీకి గుడ్‌బాయ్ చెబుతోందని, ఎదురు తిరిగిందని బురదజల్లే ప్రయత్నం చేస్తోందని దుష్ప్రచారం చేస్తున్నారు. అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికీ, నేను నా భర్త ఆలూరు సాంబశివారెడ్డి జగనన్నకు విధేయులం. రాజకీయంగా ఓనామాలు తిరగని మమ్మల్ని జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు ఈ స్థాయికి తీసుకొచ్చారు. మాది రాజకీయ కుటుంబం కాదు, అనవసర రాజకీయాలు చేయడం మా చేత కాదని, మాకు చేతనైందల్లా ఒక్కటే అది జగన్ అడుగు జాడల్లో నడవడమే అని ఆమె గంటాపదంగా చెప్పారు.



## ఆధునీకరించిన వెబ్‌సైట్‌లో టిటిడి ఆలయాల సమాచారం

### ఇకపై టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్‌లోనే సమగ్ర వివరాలు

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంతోబాటు టిటిడికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాల సమగ్రసమాచారం భక్తులకు సులభంగా తెలిసేలా టిటిడి ఆధునీకరించిన వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. 'టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి. ఇన్' పేరుతో రూపొందించిన ఈ నూతన వెబ్‌సైట్‌ను సోమవారం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, న్యాయాధికారి జస్టిస్ వీర్రాజు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఐటి జిఎం సందీప్‌రెడ్డితో కలసి తిరుపతి మహతి ఆడిటోరియంలో ఆవిష్కరించారు. తిరుపతితోబాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న టిటిడి ఆలయాలు, అనుబంధ ఆలయాలకు విస్తృత ప్రాచుర్యం కల్పించే దిశగా అన్ని వివరాలతో వెబ్‌సైట్‌ను ఆధునీకరించడం జరిగింది. టిటిడిలో 60కిపైగా ఉన్న స్థానిక ఆలయాలు, అనుబంధ ఆలయాలకు సంబంధించిన స్థలపురాణం, ఆర్జితసేవలు, దర్శన వేళలు, రవాణా సౌకర్యం వివరాలు, ఇతర వివరాలకు పొందుపరిచారు. ఆలయాల విశిష్టతపై ఫోటోలు, వీడియోలను అందుబాటులో ఉంచారు. జియో సంస్థ సహకారంతో టిటిడి ఐటి విభాగం ఈ వెబ్‌సైట్‌ను ఆధునీకరించింది.

# తండోపతండాలుగా భక్త జనం, నిబంధనలు ప్రశ్నార్థకం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,జనవరి 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహలాడుతారు.కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు,పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి.దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగు పయనమవుతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. దేవాదాయ శాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించా రు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికా రుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకు బడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2244 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1030, రూ.1500ల టిక్కెట్లుతో 210 మంది., రూ.2500ల టిక్కెట్లు 211, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 47 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 72 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 18. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 4వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిటకిట లాడింది.

# నేరాన్వేషణలో పోలీసు శాఖకు ఫోరెన్సిక్ కీలకం

**ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్**

**ఆదిత్యలో ప్రారంభమైన జాతీయ స్థాయి సదస్సు**

**గండేపల్లి , జనవరి 8,ప్రభాతవార్త:** నేర అన్వేషణలో ఫోర్సెనిక్‌శాఖ పోలీసు శాఖకు చాలా కీలకమైనదని ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్ తెలిపారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల ఫోరెన్సిక్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ వివిధ నూతన అన్వేషణ పద్ధతులు వాటి అధ్యయనం అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సమావేశాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆదిత్య అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్ కుమార్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ ఎం.నాగిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు మొదలు పెట్టారు. ముఖ్య అతిథి ఏలూరు డివిజన్ ఐజి జివిజి అశోక్‌కుమార్ ఈ సదస్సుని ఉద్దేశించి మాట్లాడుతూ నేర అన్వేషణలో ఫోరెన్సిక్ శాఖ, పోలీస్ శాఖకు చాలా కీలకమైనదని అటువంటి ఫోరెన్సిక్ సైన్స్ కోర్సును ప్రాథమిక విద్య నుండి డిగ్రీ వరకు మన ఆంధ్ర రాష్ట్రంలో ఆదిత్య విద్యా సంస్థలలో ఉండటం చాలా గర్వ కారణమని ప్రస్తుత సమాజంలో నేరాలు, ఆన్లైన్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర అన్వేషణ ఏ విధంగా చేధించాలి అనే అంశాలను వివరించారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ డాక్టర్ జైశంకర్, ఫౌండర్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ జస్టిస్ , పోలీస్ సైన్సెస్ బెంగళూరు డాక్టర్ రాజేష్ కుమార్, ఫోరెన్సిక్ శాఖ అధిపతి, గవర్నమెంట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, ఔరంగాబాద్ డాక్టర్ రంజిత్ సింగ్, డైరెక్టర్, షెర్లాక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్, న్యూఢీల్లీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, సైంటిస్ట్ గ్రూప్ హెడ్ సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్‌ప్రింటింగ్ దియాగ్నోస్టిక్స్ (సిడిఎఫ్‌డి) హైదరాబాద్ పాల్గొని జాతీయ సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ విలాస్ అనీల్ చవాన్, జగ్గంపేట సిఐ లక్ష్మణ రావు, గండేపల్లి ఎస్సై నౌడు రామకృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అల్పపీడనంతో తిరుమలలో మోస్తరు వర్షం

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో సోమవారం ఉదయం నుండి తిరుమలలో మోస్తరం వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీయడంతో సోమవారం తెల్లవారుజాము నుండి చిరుజల్లులతో మొదలైన వర్షం ఉదయం గంటపాటు మోస్తరుగా కురిసింది. మధ్యాహ్నం కొద్దిసేపు తెరపిచ్చినా మళ్లీ సాయంత్రం వాన చిరుజల్లులతో మొదలైంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

వార్త


శాంతంగా, నిబ్బరంగా ఉండగలగడమే నిజమైన శక్తికి నిదర్శనం.

- స్వామి వివేకానంద

# పెద్దలపాలవుతున్న పేదల బియ్యం!

దారిద్ర్య రేఖకు దిగువన వుండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్రాశయంతో ప్రవేశపెట్టిన ప్రజా పంపిణీ వ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదల కంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోనని అనిపిస్తున్నది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్క దారి పడుతున్నాయి. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓట్లను ఆకర్షించేందుకు రాజకీయ నేతలు ప్రయత్నించడం రోజురోజుకు పెరిగిపోతున్నది. అసలు వాస్తవానికి ఎంత మంది పేదలున్నారో అంతు పట్టకుండా పోతున్నది. ఈ పార్టీ ఆ పార్టీ అని తేడా లేకుండా అధికారంలో వున్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డులను పంపిణీ చేసి మొత్తం పౌర సరఫరా వ్యవస్థనే అస్తవ్యస్థం చేస్తున్నారు. ఒక పక్క పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వారిని దారిద్ర్య రేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్న అంకెలతో సహా వివరిస్తున్నా పెరుగుతున్నా తెల్ల కార్డుల సంఖ్య చూస్తే ఆ నిధులు ఏమైపోతున్నాయనే ఆందోళన కలగక తప్పదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశ వ్యాప్తంగా పెరుగుతున్న తెల్లకార్డుల సంఖ్య చూస్తే పేదరికం ఏ స్థాయిలో రికార్డుల్లో పెరుగుతున్నదో బోధపడుతుంది. తెలంగాణ వరకు పరిశీలించిన ఎంతో ముందు చూపుతో పెద్దలు ఏర్పాటు చేసిన పౌర సరఫరాల విభాగం 1946 నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పని చేస్తుండేది. 1952లో పౌర సరఫరాల శాఖ ఏర్పాటైనా 1958 జులై 1న ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖగా ఆవిర్భవించింది. ఈ శాఖ మొదట్లో రెవెన్యూ బోర్డు అధీనంలో ఉండేది. రెవెన్యూ బోర్డు రద్దు కావడంతో పౌర సరఫరాల శాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆదిలో ఈ శాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా వున్నా క్రమేపీ విస్తరించి కనీస మద్దతు ధర కింద ఆహార ధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యం పథకాల పంపిణీ, ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈ శాఖ ప్రాముఖ్యత పెరిగింది. ముఖ్యంగా 2 రూపాయల కిలో బియం ప్రవేశపెట్టిన తరువాత ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. 1982-83లో కేవలం నాలుగు కోట్ల రూపాయల సబ్సిడీతో ప్రారంభమైన ఈ కంపెనీ వ్యవస్థ నేడు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీకి చేరుకున్నది. పార్టీలు మారినప్పుడు, ముఖ్యమంత్రి మారినప్పుడు కూడా ఇష్టానుసారంగా విధానాలు మారుస్తున్నారు. కార్డుల పంపిణీ వ్యవహారం గందరగోళంగానే ఉంది. రాష్ట్రంలో లక్షలాది బోగస్ కార్డులు వున్నాయని, మరెన్నో కార్డులు అనర్హుల వద్ద, డీలర్ల వద్ద కూడా వున్నాయని ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసినా కోట్లాది రూపాయల ప్రజాధనం దళారుల పాలవుతున్నా పట్టించుకునే సాహసం చేయలేకపోతున్నారు. కళ్లముందే జరుగుతున్న ఈ దోపిడీకి నిస్సహాయ సాక్షులుగా నేతలు ఉంటున్నారు. అందులో కొందరు రాజకీయ నాయకులు, మరికొందరు వారి అనుచరులు భాగస్వాములు కావడమే కారణమనేది అందరికీ తెలుసు. అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. గతంలో ఒకటి, రెండుసార్లు స్పష్టమైన ఫిర్యాదులు వచ్చినపుడు ఆనాటి ప్రభుత్వాలు బోగస్ కార్డుల ఏరివేతకు నడుం కట్టినా రాజకీయ ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆలోచనతో ముందుకు అడుగు వేయలేకపోయారు. ఫలితంగా కోట్లాది రూపాయలు విలువైన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. దీనికితోడు ఇటీవల నూతనంగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పడుతున్న రేషన్ బియ్యంపై దృష్టి సారించింది. ప్రతి నెలా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు పంపిణీ అవుతున్న లక్షా ఎనభై వేల మెట్రిక్ టన్నుల బియ్యంలో అధిక శాతం బియ్యం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వానికి స్పష్టమైన సమాచారం అందింది. అయితే దీనిని అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు చేపడతామని సంబంధిత మంత్రి ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో కోటికి పైగా కుటుంబాలుంటే తొంభై లక్షల పధ్నాలుగు వేల ఆహార భద్రతా కార్డులతో రెండు కోట్ల ఎనభై మూడుమంది లబ్దిదారులున్నారు. ఈ బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా మూడు వేల అయిదు వందల ఎనభై కోట్ల రాయితీ ఇస్తున్నది. కిలో దాదాపు ముప్పై తొమ్మిది రూపాయలు వెచ్చించి కార్డుదారులకు అందిస్తున్నది. అయితే ఆ బియ్యం ముతక బియ్యం కావడంతో చాలామంది వెంటనే అయిదు, పది రూపాయలు కిలో చొప్పున అమ్ముకుంటున్నారు. ఇది మళ్లీ కొందరు దళారులకు చేరి రీసైక్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికే అమ్ముతున్నారు. ఈ వ్యవహారం ఏనాటి నుంచో జరుగుతున్నా ఫుల్‌స్టాప్ పెట్టించలేకపోతున్నారు. ఇటీవల పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఓ ఐపిఎస్ ఆఫీసర్‌ను నియమించడంతో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఆశ పడుతున్నారు. అయితే దళారులకు రాజకీయ అండదండ వుండడంతో ఎంతవరకు నియంత్రించగలరో అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. నిజమైన అర్హులైన పేదలకు నిర్దిష్టమైన అర్హతలు నిర్ణయించి, వారందరికీ తెల్లకార్డులు ఇవ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. కానీ నిరుపేదల పేర్ల మీద పెద్దలు, దళారులు భోంచేయడాన్ని ఏ పరిస్థితుల్లోనూ అనుమతించడకూడదు. ఒకపక్క వేలాది కోట్ల రూపాయలు అప్పు తెచ్చుకుంటూ మరోపక్క ఇంత పెద్ద ఎత్తున దుర్వినియోగం అనుమతించడం ఎంతవరకు సమంజసమో బాధ్యత కలిగిన నేతలు ఒక్కసారి విజ్ఞతతో ఆలోచించాలి.

మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



అరిస్టాటిల్

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు.ఎమర్సన్

## ప్రజావాక్కు

### ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలంటే ఆ అభ్యర్థికి ముందుగా వైద్యపరీక్షలన్నీ చేసి ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని రుజువైతే ఉద్యోగానికి అర్హుడిగా పరిగణిస్తారు. లేకపోతే తీసుకోరు. అలాంటప్పుడు పాలనకు బాధ్యత వహించే రాజకీయ నాయకులు తమ ఆరోగ్యవివరాలను కూడా ప్రజలకు తెలియచేయడం వారిబాధ్యత. ఎలక్షన్ కమిషన్ వారు ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడంలేదో తెలియడంలేదు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాయకుల ఆరోగ్య వివరాలు వెల్లడించాలి. గతంలోజరిగిన ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఆర్థికపరమైన ఆస్తులను ప్రకటించినట్లే తమ ఆరోగ్య స్థితిగతుల్ని కూడా ప్రజలకు తెలియచేయాలని ఐఎంఏ వెల్లడించింది. ఐదేళ్లపాటు రాజకీయ ఒత్తిడిని తట్టుకుని ప్రజాసేవ చేయగలరా లేదా అని తెలుసుకోవడం ప్రజల హక్కు. ఒక నేత తనకున్న అనారోగ్య సమస్యలను పూర్తిగా దాచిపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత దురదృష్టవశాత్తు తాను మరణిస్తే మళ్లీ ఉప ఎన్నిక జరిపి ఇంకో నాయకున్ని ఎన్నుకోవాలి.

-కె. శ్రావణి, హైదరాబాద్

### ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో మార్పు కనిపిస్తుంది. ఎండ తీవ్రత తగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది. ఉదయం 7 గంటల వరకు పొగమంచు చట్టంగా అలముకుంటుంది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహన డ్రైవర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముందున్నవాహనాలు, రోడ్డు మార్జిన్లు స్పష్టంగా కనిపించడంలేదు. జాతీయ రహదా రులపై ప్రయాణం ఇబ్బందిగా మారుతుంది. డ్రైవర్లు వాహనాల హెడ్లైట్లు ఇష్టానుసారం మారుస్తుండడంతో ప్రమా దాలు జరుగుతున్నాయి. పొగమంచు కారణంగా కర్ణాటకలో జరిగిన ప్రమాదంలో కొంతమంది మృత్యువాతపడడం కలచివేస్తుంది. వీలైనంత వరకు పొగమంచులో ప్రయాణం చేయరాదు. ఒకవేళ ప్రయాణించాల్సి వస్తే లోబీమ్ లైట్లు వాడుతూ ప్రయాణించాలి.

-సి. చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

### విలువలు నేర్పాలి

పాఠశాలల్లో సిలబస్ కేవలం మార్కుల కోసమే కాదు, సమకాలీన సమాజంలో జీవించడానికి ఉపయోగపడాలి. ఆరోగ్యం, సాధారణంగా వచ్చేవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎథిక్స్, నలుగురితో ఎలా మాట్లాడాలి. ఎలా మెలగాలి, నలుగురికి సహాయం ఎలా చేయాలి, ప్రాథమిక హక్కులు, విధులు వగైరా సిలబస్‌లో ఉండాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

### ఉచితాలతో ఖజానా ఖాళీ

ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. చీరెలు, ధోవతులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, పప్పులు ఉప్పులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాలో పైసాలేకుండా చేశారు. కానీ కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు మహాలక్ష్మిపథకం పేరుతో డబ్బులు ఇస్తున్నారు. అంతేకాకుండా బస్సులో ప్రయాణం కూడా ఉచితం చేశారు. అన్ని వయసుల వారికి పెన్షన్ ఇస్తున్నారు. ఇవికాక రైతుబంధు, దళితబంధు, మహిళాబంధు ఆబంధు ఈ బంధు అని చెప్పి వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేస్తామన్నారు. ఓట్లకోసం అధికారంకోసం ఏమేమో చేస్తున్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వమే కాదు కాంగ్రెస్ అంతకన్న ముందు తెలుగుదేశం పార్టీలుకూడా ఎన్నో సంక్షేమ పథకాలు అందించాయి.

-రాశి, హైదరాబాద్

### రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు పాస్‌కావడం హర్షణీయం. అయితే ఈ రిజర్వేషన్లు మరో ఆరేళ్ల తర్వాత మాత్రమే అమల్లోకి వస్తాయని రాజ్యాంగ సవరణ బిల్లులో పేర్కొనడం జరిగింది. దీనికి కారణాలు ఏమైనా కాంగ్రెస్‌తోసహా అన్ని ప్రతిపక్ష పార్టీలు బాధ్యతగా మెలగాలి. మహిళా రిజర్వేషన్లను మరో ఆరేళ్ల తర్వాత కాకుండా తక్షణమే అమలు చేయాలని ఇతర రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. సుదీర్ఘకాలం ఎదురు చూసిన తర్వాత దాని ఫలితాలు మన మహిళలు అనుభవించబోతున్నారు. ఈలోగా అన్ని రాజకీయ పార్టీలు తక్షణం జరగబోయే ఎన్నికల్లో 33శాతం సీట్లను మహిళా అభ్యర్థులకు స్వచ్ఛందంగా కేటాయించి ఆదర్శంగా నిలవాలి. డిమాండ్ చేయడం ప్రాధాన్యంకాదు. రాజ్యాంగ సవరణ బిల్లుతో ప్రమేయం లేకుండా ఎన్నికల్లో మహిళలకు సీట్లు కేటాయించి రాజకీయ పార్టీలు తమ నిబద్ధత చాటుకోవాలి

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### పేదరికంపై దృష్టిసారించండి

మనదేశం వేదభూమి. సాగునీరు, తాగునీరు ఇస్తే సరిపోతుంది. మన దేశంవ్యవసాయక దేశం. కట్టడాల వలన ప్రయోజనమేమి. దేవాలయాలు కట్టిస్తే దేశంలో పేదరికం పోదు. ప్రజలకు అన్నంపెట్టె ఉపాయం చూడాలి. దేశంలో ఇంకా కొన్ని చోట్ల ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగ సమస్య, పేదరికం పెరిగిపో తుంది. ఏ ప్రభుత్వాలు అధికారం లోకి వచ్చినా ముందు ప్రజల సంగతి చూడాలి.

-ఎస్. రవి, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు శోకం జాతికి శాపం!

**అన్నదాతకు సరైనగిట్టుబాటు కల్పించనంతవరకు దేశ ఆహారభద్రత గాలిలోన దీపమే. అన్నం తినేముందు అవి పండించే రైతన్నను మొక్కుకోవాలి. అలాగే ఓ కవి మాటల్లో అన్నం తింటుంటే ఎక్కిళ్లు వచ్చాయి కారణం అమ్మ నీళ్ల ఇవ్వనందుకు కాదు! ఎక్కడో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టుందనే కవి ఆవేదన నేటి భారత రైతాంగ దుస్థితికి అద్దం పడుతుంది. పాలకులు, టెక్నాలజీ, రియల్ ఎస్టేట్ పెనవేసుకొని నింగి, నేల తేడాలేకుండా వ్యాపారం చేస్తున్నారు. కానీ రైతు ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. భారత దేశంలో ఎంత డిజిటల్ అయినా తినే అన్నంమాత్రం డౌన్లోడ్‌చేసు కోలేదన్న వాస్తవాన్ని గ్రహించండి. రైతుశోకం జాతికి శావం అన్న స్పృహతో రైతాంగం కన్నీళ్లను తుడవాలి, కష్టాలను తీర్చాలి.**

**మేకిరి దామోదర్**

భారత జాతికి పట్టెడు అన్నం పెట్టి ఆకలి మంటలు చాల్లార్చే కిసాన్‌లకు, సరిహద్దుల్లోశత్రువు దాడుల నుంచి దేశాన్ని రక్షించే జవాన్లకు ఏకవాక్యంలో ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జై కొట్టారు. రైతు అంటే జాతి ఆహార భద్రత కోసం రేయింబవళ్లు కంటికి రెప్పలా కాచుకునే జవాన్.ఆ అలా దేశంలో కర్షక వీరుల ప్రాముఖ్యత ఎంతటిదో ఏనాడో ఘనంగా చాటారు. దేశానికి వెన్నముక, అన్నదాత అనే పాలకుల పల్లకి మోతలే కానీ ఆరుగాలం స్వేదం చింది పంట పండించినా.. చేతికందే దాకా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలు, మార్కెట్ దోపిడీలు, దళారుల మోసాలు, పంటపొలాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్ల విజృంభణలతో రైతన్నలపై ముప్పేట దాడులు చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వాల విధానాల పరమైన వైఫల్యాలను, ఎన్నోకష్టాలను అన్నదాతలు అనుభవిస్తూ అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారు. వాస్తవంగా వ్యవసాయ రంగానికి సముచితమైన ప్రాధాన్యం, పంటకు గిట్టుబాటు ధర దక్కకపోవడంతో వ్యవసాయం చేసేవారు నానాటికి తగ్గిపోతున్నారు. వ్యవసాయం లేనిదే మనుగడలేదన్న సోయి, సేద్యం చేసిపంటలు పండించే వారు లేకపోతే చక్రంతిప్పి దేశాన్ని పాలించే వారికి, పాలితులకు తిండి దొరకదు అన్న భావన ప్రస్తుత, భవిష్యత్ తరాలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. రైతు పచ్చగా ఉంటేనే దేశానికి సౌభాగ్యం అనే వాస్తవం నేటికీ విధాన నిర్ణేతల్లో కొరవడం దురదృష్టకరం. సరళీకృత ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలలో వ్యవసాయ రంగంలో సుమారు మూడున్నర లక్షల రైతుల హత్యలు చోటు చేసుకున్నాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పంటల ప్రణాళికల లేమి, సేద్య ఉత్పత్తుల్లో పతనానికి దారి తీస్తున్న పరిస్థితులు ఏమిటి? ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎండమావైన ఉదంతాలలో రుణాల్లో చిక్కుకున్న రైతులు మరో దారి లేక అర్థాంతరంగా జీవితాలు చాలిస్తున్నారు. వ్యవసాయంలో స్థానిక అనుకూలతలు, ఎగుమతి అవకాశాల ప్రాతిపదికన ఏ ప్రాంతంలో ఎంత విస్తీర్ణంలో ఏమేమి పంటలు సాగు చేపట్టగల వీలుందో! రైతాంగానికి సరైన మార్గనిర్దేశం చేసే పకడ్బందీ వ్యవస్థలు నేటికీ లేవు. పాలకులు ఎన్నికల వేళ రుణమాఫీ, రైతు బంధు, పనిముట్లు, పంటల మార్పిడి లాంటి ఉత్తుత్తి వాగ్దానాలు తప్ప రైతులకు నికరంగా ఆదాయం పెంచేలా భరోసా లేదు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక మూడు చట్టాలు వెనక్కి తీసుకున్న సందర్భంలో రైతు పంటలకు కనీస మద్దతు ధర వ్యవస్థ బలోపేతానికి 29మంది సభ్యుల ప్రత్యేక కమిటీ కొలువ దీరిన తర్వాత కూడా మన దేశంలో పంటలకు మద్దతు ధరల తీరు తెన్నులు మారనే లేదు. వాస్తవిక వ్యయాలన్నింటిని పరిగణలోకి తీసుకోకుండా అరకొర మద్దతును ప్రకటిస్తూ, రైతాంగాన్ని యాచకులుగా భావిస్తూ పాలకులు క్రూర పరిహసమాడడం భావ్యమా! వ్యవసాయ ప్రధాన దేశమైన భారత్ లో పంటలకు మద్దతు ధరల ఖరారులోని అశాస్త్రీయ విధానాలను ప్రక్షాళన చేయాలన్న ఎన్నోకమిటీలు ఏనాడో చెప్పాయి. అంతేకాదు ఇప్పుడిస్తున్న మద్దతు ధరను నిర్ధారించే పద్ధతిని తీవ్రంగా తప్పు పట్టినాయి. వ్యవసాయ రంగంలోని డాక్టర్ స్వామినాథన్ సిఫారసుల్లో ప్రధానంగా ..రైతాంగ వాస్తవిక వ్యవసాయానికి అదనంగా



50 శాతం జోడించి గిట్టుబాటు ధరను ప్రతి రైతు వర్తింప జేయాలన్న సిఫారసులను ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనికి తోడు విపణి శక్తుల మాయాజాలానికి రైతుల ప్రయోజనాలసంగతి కాదు కదా! వారి కుటుంబాలకు భరోసా లేకపోవడంతో జీవనం గడపలేక రోడ్డున పడుతున్నారు. నానాటికి రుణభారం పెరిగిపోతుంది. ఎవరినీ మోసం చేయలేని అన్నదాతలు ఆత్మాభిమానం మెండుగా ఉండడంతో కలత చెంది ఆత్మహత్యల పాలవుతున్నారు. జాతీన నేరరికార్డుల బ్యూరోరైతాంగ ఆత్మహత్యల వివరాలను ఈ మధ్య విడుదల చేసిన గణాంకాల ప్రకారం గత తొమ్మిదేళ్లుగా రోజుకు సగటున సుమారు 30 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపింది. మాటలకు, చేతలకు పోలికలేని ఘనమైన పాలకుల విధానాలే ఇందుకు నిదర్శనం. రైతులఉసురు తీస్తున్న ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న రుణభారం, వ్యవసాయం పథకాలకు తగ్గుతున్న బడ్జెట్ కేటాయింపులకు తోడు ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతున్నాయి. కీలక పరిశ్రమల ప్రైవేటీకరణ, విదేశీ వాణిజ్యాన్ని అనుమతించడం, ప్రభుత్వ సబ్సిడీలు తగ్గడం ఇలా ఇవన్నీ రైతులకు ఇబ్బందులను మరింత పెంచాయి. ప్రభుత్వం నుంచి ఉన్నకష్టాలు చాలవన్నట్టు ఖరీదైన విత్తనాలు ఎరువులు, క్రిమిసంహారక మందులు, రైతులకు ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులు, ఇటు మార్కెట్‌లోచోటు చేసుకున్న పరిస్థితులను ఎదుర్కోలేక సతమతమవుతున్నారు. ప్రభుత్వం ఎన్నికల వేళ అన్నదాతపై అంతులేని ప్రేమను కురిపించింది. కానీ ఆ మాటలన్నీ నీటి మూటలేనని ఇప్పుడిప్పుడే తెలుస్తుంది. అంతే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. రైతుసంక్షేమానికి కేటాయింపుల సంగతి చెప్పనక్కర్లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కేటాయింపులు గత సంవత్సరం ఎటా 33% తగ్గిపోయి, మొత్తం జీడీపీలో ఈ కేటాయింపులు కేవలం 0.198శాతం మాత్రమే అటు వ్యవసాయ కార్మికులు ఇటు రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఎన్‌సీఆర్‌బీ నివేదిక ద్వారా వెల్లడైంది. ఈ నివేదికను మీడియా ఎంత మాత్రం పట్టించుకోలేదు. అంతేకాదు ఈ రైతు ఆత్మహత్యలపై వార్తా చానళ్లలో చర్చలు కూడా జరపలేదు. ఈ భావోద్వేగాల మరణాలపై ప్రభుత్వాలు నిలదీసి, ప్రజలవైపు నిలవాల్సిన మీడియా తప్పించుకోవడం దురదృష్టంగా భావించాల్సి వస్తుంది. ఎన్నికల్లో ఓట్లు దండుకునే హామీలు, ఆచరణను విఫలమవుతున్న పథకాలు, అరకొర కేటాయింపులు ఇవన్నీ దేశంలో అన్నదాతలను ఆర్థిక సుడిగుండంలోకి, రుణభారంలోకి నెట్టివేశాయి. ఇలా ఓ పద్ధతి ప్రకారం వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లనే అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. భారత దేశంలో గత ఏడాది స్వాతంత్ర్య అమృత్యోత్సవాల సందర్భంగా అభివృద్ధిగొప్పలు చెప్పుకున్నప్పటికీ ,రైతాంగం స్థితిగతులు మారక పాయే దీనికి పాలకులు బాధ్యులు కాదా! ఇన్నాళ్లు నిర్లక్ష్యం వీడి రైంతాంగాన్ని ఆత్యహత్యల బారినుండి కాపాడాలంటే ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. సమీపకు..ఏ మూలకారణాన్ని అన్వేషించి దానిని పరిష్కరించడానికి బదులు, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం వంటి పైపైపూతల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలతో జాతి ఆహార భద్రతకే పెను ముప్పు పరిణమిస్తుంది. ప్రభుత్వా లోపభూయిష్ట విధానాలు, ప్రణాళికలు రైతాంగాన్ని, ప్రజానీకాన్ని, దేశ ఆర్థికాన్ని సుడి గుండంలోకి నెట్టివేస్తుంది. ప్రపంచంలోనే అధిక జనాభా ఎదిగిన భారతావని ఆకలి తర్చేదివరు? అన్నదాతకు సరైనగిట్టుబాటు కల్పించనంతవరకు దేశ ఆహారభద్రత గాలిలోన దీపమే. అన్నం తినేముందు అవి పండించే రైతన్నను మొక్కుకోవాలి. అలాగే ఓ కవి మాటల్లో అన్నం తింటుంటే ఎక్కిళ్లు వచ్చాయి కారణం అమ్మ నీళ్లు ఇవ్వనందుకు కాదు! ఎక్కడో రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్టుందనే కవి ఆవేదన నేటి భారత రైతాంగ దుస్థితికి అద్దం పడుతుంది. పాలకులు, టెక్నాలజీ, రియల్ ఎస్టేట్ పెనవేసుకొని నింగి, నేల తేడాలేకుండా వ్యాపారం చేస్తున్నారు. కానీ రైతు ఆత్మహత్యలను ఆపలేకపోతున్నారు. భారత దేశంలో ఎంత డిజిటల్ అయినా తినే అన్నంమాత్రం డౌన్లోడ్‌చేసు కోలేదన్న వాస్తవాన్ని గ్రహించండి. రైతుశోకం జాతికి శాపం అన్న స్పృహతో రైతాంగం కన్నీళ్లను తుడవాలి, కష్టాలను తీర్చాలి. ♦

# ప్రజాస్వామిక విలువలకు చేటుతెచ్చిన పెగాసస్ నిఘా!

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

ఇజ్రాయెల్ దేశానికి చెందిన 'పెగాసస్' నిఘా సాఫ్ట్‌వేర్‌తో కేంద్ర ప్రభుత్వం హ్యాకింగ్‌కు పాల్పడిందన్న ఆరోపణలకు తాజాగా బలం చేకూరింది. ప్రభుత్వ ప్రాయోజిత హ్యాకర్లతో దేశంలోని ప్రముఖుల ఐఫోన్లను లక్ష్యంగా చేసుకున్నారంటూ 'యాపిల్' సంస్థ నుంచి ముందస్తు అప్రమత్తతో కూడిన హెచ్చరిక సందేశాలు అక్టోబర్‌లో వచ్చిన విషయం ప్రజలందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరు భారతీయ జర్నలిస్టులు అనుమానించి తమ ఫోన్లను ల్యాబ్ పరీక్షలకు పంపగా, అవి పెగాసస్ స్పైవేర్ హ్యాకింగ్‌కు గురయ్యాయని తెలిసింది. తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షలో ఈ విషయం నిర్ధారణ అయిందని లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' ప్రకటించింది. దీనితో ఆనాడు చాలా మందికి పొరపాటున అలాంటి అలర్టులు వచ్చాయన్న ఆపిల్ సంస్థ ఇచ్చిన వివరణ తప్పు అని తేలిపోయింది. 'పెగాసస్' తమ ' నిఘా సాఫ్ట్‌వేర్'ను కేవలం సార్వభౌమ దేశాల ప్రభుత్వాలకే విక్రయిస్తామని, వ్యక్తులకు, ప్రయివేట్ సంస్థలకు విక్రయించమని కూడా ఇజ్రాయెల్‌కు చెందిన ఆ సంస్థ స్పష్టంగా పేర్కొంది. భారత్‌కు చెందిన నిఘా విభాగం సైతం ఇదే సంస్థ నుంచి కొంత హార్ట్‌వేర్‌ను 2017లో కొనుగోలు చేసినట్లు మనదేశ వాణిజ్య గణాంకాల్లో కూడా వివరాలు స్పష్టంగా గతంలోనే వెల్లడైంది. ఈ స్పైవేర్ సహాయంతో మన భారతదేశంలోని ప్రముఖుల





విపక్ష, అనుమానిత స్వపక్ష రాజకీయవేత్తల, సామాజిక కార్యకర్తల, న్యాయమూర్తుల, జర్నలిస్టుల ఫోన్లను హ్యాక్ చేసి వారి వ్యక్తిగత సంభాషణలు, ఇతర గోప్యతగల సమాచారాన్ని అధికార వర్గాలు భారతీయ చట్టాలకు వ్యతిరేకంగా సేకరించారని 2021 జులై నెలలో అంతర్జాతీయ మీడియాలో సంచలన కథనాలు కూడా వెలువడిన విషయం తెలిసిందే. ఈ వివాదాన్ని కప్పిపుచ్చే ఉద్దేశంతోనే భారత ప్రభుత్వమే యాపిల్ సంస్థపై ఒత్తిడిని తీసుకువచ్చి తప్పుడు అలెర్ట్‌లు ఇతర దేశాలకు కూడా వచ్చాయని చెప్పించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల ఐఫోన్ల యూజర్లకు ఇలా పొరపాటున అలర్టు వెళ్లాయి అని ఆపిల్ ఆనాడు బొంకింది. రాహుల్‌గాంధీతో సహా పలువురు విపక్ష నేతలు, జడ్జీలు సామాజిక కార్యకర్తల ఫోన్లహ్యాకింగ్ ఉదతం గతంలో పార్లమెంటులోనూ కుదిపేసింది. ఇంత జరిగినా తాముస్పైవేర్‌ను కొనలేదు. వినియోగించలేదు అని కేంద్ర ప్రభుత్వం చెప్పకపోవడం గమనార్హం. భారత రక్షణ నిఘా విభాగానికి చెందిన సిగ్నల్ ఇంటెలిజెంట్ డైరెక్టరేట్ గతంలో 'కాగ్నెసైట్' అనే సంస్థ నుంచి నిఘా పరికరాలు కొనుగోలు చేసిందని ఆరోపణలు వచ్చాయి. ఏదిఏమైనా దేశపౌరుల విపక్ష నేతల, న్యాయమూర్తుల, జర్నలిస్టుల వ్యక్తిగత గోప్య సమాచారాన్ని సేకరించడం చట్టరీత్యా నైతికంగా కూడా క్షమించరాని నేరం. ఇలాంటి నీతిబాహ్య విషయాలకు కేంద్ర ప్రభుత్వమే పూనుకోవటం శోచనీయం. ♦

# పార్టీలో అంతరాలవల్లే ఎన్నికల్లో వైఫల్యం!

**మోటె చిరంజీవి**

స్వరాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కొత్త పథకాలు కొత్త కార్యక్రమాలతో రాష్ట్రం ముందుకు సాగుతున్న శుభ తరుణంలో కొత్త రాష్ట్రంలో కొత్త పాలనకు శ్రీకారం చుట్టారు. 2014 జూన్ 2వ తేదీన తెలంగాణరాష్ట్రం సాధించుకున్న తర్వాత టీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ వచ్చింది. ఆ మెజారిటీతో తెలంగాణ రాష్ట్రంలో కెసిర్ ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించారు. నీళ్ళు, నిధులు, నియామకాలు అనేటువంటి అంశాలను తీసుకుని తెలంగాణ రాష్ట్రంకోసం అనేక ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి ధ్యేయంగా రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటుతో పాటు భూమికి నీళ్ల అందిస్తే భూతల్లి నుండి బంగారాన్ని పండించవచ్చు అనేవిషయాన్ని గ్రహించి అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మించి తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి తెలంగాణ రాష్ట్రంలో భూగర్భజలాలను పెంచారు. నీటిని వృధా చేయకుండా చెరువులలో కాలువలలో ఉన్నటువంటి నీటిని సమృద్ధిగా వాడడానికి చెరువులను పూడిక తీసి మిషన్ కాకతీయ అనే పథకంతో చెరువుల మరమ్మత్తులు చేసి నీటి నిల్వలను పెంచారు. ఈ విధంగా నీటిని సమృద్ధిగా వాడుకున్నారు. నిధుల విషయానికొస్తే దేశంలోనే అత్యధికంగా నిధులు సమకూర్చేలా జిడిపి పెరిగినటువంటి విషయం అందరికీ విదితమే. నియామకాల విషయంలో1,60,000 పై చిలుకు ఉద్యోగాలను భర్తీచేసి, మిగతా ఉద్యోగాలకు నోటిఫికేషన్ల ఇవ్వడం జరిగింది. కానీ టిఎస్పీఎస్సీ తప్పిదాలు, పేపర్ లీకేజీల ద్వారా ప్రభుత్వం అప్రతిష్ట పాలైంది. దాన్ని బహిరంగంగానే తప్పు అని ఒప్పుకోకపోవడం టిఎస్పీఎస్సీని ప్రక్షాళన చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ తప్పిదం. బిఆర్ఎస్ నాయకుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే ప్రాధాన్యతనివ్వకపోవడం, కొంత మందికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం, జెండాలు మోసిఉద్యమం చేసినటువంటి ఉద్యమకారులను నాయకులను పట్టించుకోలేని పరిస్థితి దాపురించింది. మొదటి ఐదేళ్లు బాగానే పర్వాలేదనిపించిన తర్వాత ఐదేళ్లు పాలన కెసిఆర్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత ఏర్పడడం జరిగింది. 2018లో సరైన మెజారిటీ వచ్చిన పక్క పార్టీల నుండి చాలా మందిని పార్టీలో చేర్చుకొని, వచ్చినటువంటి వారికి పెద్దపీట వేస్తూ అనేకపదవులు ఇచ్చారు. పార్టీ జెండాను నమ్ముకున్నటువంటి వారిని నట్టేటా ముంచారు. ఎమ్మెల్యేలు సైతం వారి క్యాడర్‌ను కాపాడుకోలేకపోయారు. వాళ్ల పరిధిలో ఉన్నగుడి, బడి, మార్కెట్, గ్రంథాలయం వంటి వాటిళ్లలో కూడా నామినేటెడ్ పదవులను భర్తీ చేయలేకపోయారు. తొమ్మిదేళ్ల పాలనలో కొన్ని మార్కెట్లలో, కొన్ని దేవాలయాల్లో 8 సంవత్సరాలు కమిటీ లేకుండా ఉండడం వారి, స్వార్థబుద్ధికి నిదర్శనం. వేరే నాయకుడు ఎదగకూడదు కార్యకర్త ఎదుగకూడదు అనే ఉద్దేశ్యంతో ఎటువంటి పదవులు ఇవ్వకుండా తాత్సారం చేస్తే, అలాంటి నాయకులను ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైతం మట్టికరిపించారు. నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను గుర్తించ




లేక మాటలు చెప్పేవాళ్లకు పెద్దపీట వేశారు. పనిచేసే వాళ్లను పక్కన పెట్టారు. ముఖ్యమంత్రి మంత్రులతో పని ఉన్నప్పుడు వారిని కలిసేందుకు వెళ్లినప్పుడు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం, వారి సమస్యలను వినకపోవడం, వారి పనులను చేయకపోవడం కూడా నాయకులు జీర్ణించుకోలేకపోయారు. ఊకదంపుడు ఉపన్యాసాలు మాత్రమే ఇస్తూ, పార్టీ కార్యకర్తలను కాపాడుకోలేకపోయారు. అతి ముఖ్యమైన విషయమేమిటంటే 35 నియోజకవర్గాల్లో వ్యక్తులను మారిస్తే గెలిచేసీట్లను సైతం కోల్పోవడం బాధాకరమైన విషయం. అన్నీ తెలిసి ఉండి వ్యక్తులను మార్చలేదు. సిఎం రేవంత్‌రెడ్డి ఉచ్చులో పడి కెసిఆర్ సిట్టింగులకి సీట్లు ఇచ్చి, అధికారాన్ని కోల్పోయారు. సీట్లు మార్చిన దగ్గర ఫలితాలు వచ్చాయి. 100 మంది ఓటర్లకు ఒక బూతు ఇన్‌చార్జిని పెట్టి, మానిటరింగ్ చేయమంటే కూడా వారు సరిగా చేయకపోవడం, కొంత మందిని నమ్ముకొని పనులు అప్పగిస్తే వారు అసంపూర్తిగా పనిచేశారు. మీడియా వారిని సైతం చులకనగా మాట్లాడుతూ, చులకన చేస్తూ చూడడం వల్ల కూడా తప్పు జరిగిపోయి వారు ఓటమిచెందారు. కిందిస్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. అలాగే గత పది, పదిహేను సంవత్సరాల నుండి ఉన్నటువంటి ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. కొంత మంది ఎమ్మెల్యేల పేర్లుచెప్పి అక్రమంగా సంపాదించుకోవడమే కాక, అనేక ఆక్రమణలు సైతం ఆక్రమించుకున్నారు. కుల సంఘాలతో సైతం చర్చలు జరపలేదు. పైపైకి మాత్రమే చర్చలు జరిపి వదిలేయడం జరిగింది. ఇక్కడ వ్యతిరేకతతోపాటు రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి, మంత్రులు, మిగతా ముఖ్య నాయకులు చెప్పినటువంటి సమస్యలను వినకుండా పెడచెవిన పెట్టడం జరిగింది. సమస్య ఉన్నదని చెప్పినా స్పందించలేదు. నాయకున్ని నమ్ముకున్నటువంటి వారు ఎన్నిసార్లు పదవులు కావాలని మొరపెట్టుకున్నప్పటికీ ఇవ్వకుండా ఆలస్యం చేయడం జరిగింది. ఇవన్నీ ఒక్కఎత్తు అయితే అనేక వర్గాలు ఏర్పడి, వర్గపోరు నడుస్తున్నటువంటి సమయం. ఇవన్నీ కూడా అభ్యర్థిఓడిపోవడానికి గల కారణాలు. ఇదే కాకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం స్పందించలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు పెంచే వేతనంలో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వారు దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వలేదని ప్రభుత్వంపై బహిరంగంగానే విమర్శలు చేశారు. వీటితోపాటు కర్ణాటకలో అమలు చేసిన ఆరు గ్యారంటీలు, తద్వారా ఏర్పడిన ప్రభుత్వం, ఆ అంశాలనే తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు వెళ్లి, సంపూర్ణమైన గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి తప్పులను వెతికే పనిలో నిమగ్నమైంది కాంగ్రెస్ ప్రభుత్వం. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్థిక స్థితిగతులపై శ్వేతపత్రం కూడా అసెంబ్లీ వేదికగా విడుదల చేశారు. ఏదిఏమైనా 9ఏళ్ల పాలనలో అభివృద్ధి జరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ నాయకులను పట్టించుకోలేదు. నాయకుల సమస్యలను వినలేదు. సలహాలు సూచనలు చెబుతున్న బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వినలేదనే విషయాన్ని ఆ పార్టీ నేతలే బహిరంగంగా తెలుపుతున్నారు. కార్యకర్తలను కాపాడుకోలేని నాయకులు ఎంతోకాలం అధికారంలో నిలువరని విశ్లేషకులుఅభిప్రాయం. తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలే ప్రధానంగా వినిపించాయి. అలాగే తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేసిన ఉద్యమకారులు ఆర్థికంగా మానసికంగా గుర్తైనప్పటికీ వారిని ఆదుకునే నాథుడేలేడు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీకార్డులు, వంటివి గత ప్రభుత్వాలలో నిరంతర ప్రక్రియలుగాఉండేవి. ఎప్పటికప్పుడు అప్లై చేసుకుని పొందేవారు. కానీ 9 ఏళ్ల నుండి ఒక్క కార్డు కూడా ఇవ్వని పరిస్థితి. డబుల్‌బెడ్‌రూమ్‌లను నిర్మించి అక్కడక్కడ ఇచ్చినప్పటికిని ఎక్కువ ప్రాంతాలలో ఇవ్వనటువంటి దుస్థితి కూడా ఏర్పడింది. కొంత మంది నాయకులు, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతాలలోని సమస్యలను వారికి తెలిపినప్పటికీ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లలేకపోయారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల కోసం సమయాన్ని కేటాయించాలి. ♦

# నరసరావుపేట అసెంబ్లీ వైకాపా అభ్యర్థిగా మళ్లీ డాక్టర్ గోపిరెడ్డి..

నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ముచ్చటగా మూడవసారి వైకాపా అధిష్ఠానం ఖరారు చేసింది. గత కొంతకాలంగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు సోమవారంతో అధిష్ఠానం ప్రకటనతో తెరపడింది. పార్టీ పెద్దలు విజయసాయిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు నియోజకవర్గ ంలోని

**అధిష్ఠానం ఖరారు: - సిఎంకు బహుమతిగా అందిస్తాం : ఎమ్మెల్యే డాక్టర్‌గోపిరెడ్డి**



అసమ్మతి నాయకులుగా ఉన్నవారిని పార్టీ కార్యాలయానికి పిలిపించి చర్చించారు. ఇరువర్గాల అభిప్రాయాలను తీసుకున్నారు. ఏకతాటిపై నడిచి నియోజకవర్గంలో పార్టీని గెలిపించుకొని రావాలని విజయసాయిరెడ్డి ఇరువర్గాలకు సూచించారు. అదే విధంగా అసమ్మతి నాయకులను కలుపుకొని పోయే విధంగా స్పష్టమైన సూచనలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి చేశారు. అనంతరం మూడవసారి అవకాశం తనకు కల్పించిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవడమే తమ లక్ష్యమని, ఖచ్చితంగా హ్యాట్రిక్ విజయంతో పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆయన తెలిపారు. ఒక కుటుంబంలో ఉండే చిన్నచిన్న అసంతృప్తులు, అభిప్రాయాలు వంటివి నియోజకవర్గంలోనూ కార్యకర్తలు, నాయకుల్లో ఉన్నాయన్నారు. వాటిని బూతద్దంలో చూడాల్సిన అవసరం లేదన్నారు. గడిచిన ఐదేళ్లలో కొందరికి పూర్తిస్థాయిలో సంతృప్తిని అందించలేకపోయి ఉండవచ్చని, కొన్ని పనులు, పదవులు జరగకపోయినా వచ్చే కాలంలో ఖచ్చితంగా వారికి న్యాయం చేస్తామన్నారు. ఏ సర్వే చూసినా వైఎస్సార్‌సీపీకి బలమైన ఖచ్చితంగా గెలిచే నియోజకవర్గం నరసరావుపేటేనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# జిఎంసి 'స్పందన'కు 41ఫిర్యాదులు

గుంటూరు నగరపాలక సంస్థ, జనవరి 8,ప్రభాతవార్త : స్పందనలో ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని,అర్జీలు రీ ఓపెన్ అయితే విభాగాధిపతి నేరుగా పరిశీలించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో స్పందన నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ తొలుత గతవారం స్పందనలో అందిన అర్జీల పరిష్కారంపై సమీక్షించి,కొన్ని విభాగాల అధికారులు పిర్యాదు పరిష్కారం కాకుండానే క్లోజ్ చేస్తున్నారని,ప్రజలు తిరిగి మరలా ఫిర్యాదు రీ ఓపెన్ చేస్తున్నారని,సదరు అర్జీలను విభాగాధిపతే నేరుగా పరిశీలించి పరిష్కరించాలని,సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని



ఆదేశించారు.స్పందనలో 41ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 12,ఇంజనీరింగ్ విభాగం 10, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 6, ఉపాసెల్ విభాగం 4, అకౌంట్స్ విభాగం 2 ఫిర్యాదులు అందాయని,ఫిర్యాదులను నిర్ధేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.లక్ష్మి శివజ్యోతి,ఎస్ఈ సుందర్రామిరెడ్డి,సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్,ఉపాసెల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, డిసిపిలు,ఏసిపీలు,ఈఈలు,ఎస్ఎస్‌లు,ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్‌సైన్స్ విభాగంలో జాతీయస్థాయి వర్క్‌షాప్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 7,ప్రభాతవార్త : వర్సిటీలోని సైన్స్ కళాశాలకు చెందిన ఫుడ్ సైన్స్,న్యూట్రిషన్ అండ్ డయాటిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 22,23 తేదీల్లో జాతీయస్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు వర్క్‌షాపు డైరెక్టర్ డాక్టర్ శాంతిశ్రీ కె.వి.తెలిపారు.వర్క్‌షాపుకు సంబంధించిన బ్రోచర్‌ను సోమవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శాంతిశ్రీ మాట్లాడుతూ ఈ వర్క్‌షాపు లో ఫిజికల్ ఎనాలసిస్,కెమికల్ ఎనాలసిస్,మైక్రో బయోలాజికల్ అనాలసిస్,సెన్సరీ ఎవల్యూషన్ వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపారాణి,దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ బి.నాగరాజు,న్యాక్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్యకోల్,అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.గోపికృష్ణ,ఫుడ్ సైన్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ మంజుల,డాక్టర్ డి.జలజకుమారి లు పాల్గొన్నారు.విభాగం అధ్యాపకలు డాక్టర్ బి.బబిత నిర్వాహక కార్యదర్శిగా వ్యవహరించనున్నట్లు ఆమె వివరించారు.

## లోకకళ్యాణార్థం చండి,రుద్ర హోమాలు

గుంటూరు కల్చరల్, జనవరి 7,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ధార్మిక ప్రాంగణంలో భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్,ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో సోమవారం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి సామ్యారాధనం,చండీపారాయణాలు నిర్వహించారు.సహస్ర చండీహోమం పారాయణ,చండీ,మహాగణపతి,రుద్ర హోమాలు 14వ రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.తొలుత ప్రాంగణంలోని మహాగణపతికి, శివలింగానికి,నవగ్రహాలకు విశేషాభిషేకాలు అర్చనలు జరిగాయి.లక్ష్మీగణపతి,చండీ రుద్రహోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు.కార్యక్రమంలో ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.విశేషంగా పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదం,తీర్థప్రసాదాలు అందజేశారు. బొల్లేపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ 10వ తేది బుధవారం మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గుంటూరు వార్త



# సాగర్ కుడికాలువకు నీటి విడుదల

విజయపురిసౌత్,(పల్నాడుజిల్లా), జనవరి 8 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు సోమవారం కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యుడు అజయ్‌కుమార్ గుప్తా పర్యవేక్షణలో నీటిని



విడుదల చేశారు. కుడి కాలువ 5, 7 గేట్ల ద్వారా 5000 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు మురళీధర్‌రెడ్డి, అజయ్‌కుమార్ గుప్తా పూజలు చేసి నీటిని వదిలారు. ఈ సందర్భంగా సీఈ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం 5 టీఎంసీల నీటిని 11 రోజులపాటు విడుదల చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఈఈలు రఘునందన్‌రావు, శివశంకర్, లింగంగుంట్ల సర్కిల్ ఎస్ఈ వరలక్ష్మి, సాగర్ ప్రాజెక్టు ఈఈ శ్రీహరి, డీఈలు మురళీధర్, వెంకటసుబ్బయ్య, జేఈలు బాబుమియా, భారతి, సాగర్ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ పాలనలో వైద్యులకు ఎనలేని గుర్తింపు

గుంటూరు, జనవరి 8,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పరిపాలనలో వైద్యులకు ఎనలేని గుర్తింపు,గౌరవం దక్కాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు.ప్రభుత్వ వైద్య కళాశాల్లోని జింఖానా ఆడిటోరియంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.మంత్రి విడదల రజని ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేనివిధంగా వైద్యులకు పదోన్నతులు ఇచ్చిన ఘనత జగనన్నదే అని చెప్పారు.కరోనా సమయంలో రోగుల ప్రాణాలు కాపాడే విషయంలో వైద్యులు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశారని,ఆ




సమయంలో ప్రపంచ వ్యాప్తంగా వైద్యుల త్యాగాలను ఎవరూ మర్చిపోలేరని పేర్కొన్నారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో వైద్యులకు తొలిసారి అత్యంత ప్రాధాన్యత దక్కిందని గుర్తుచేశారు.వైద్యులకు తొలిసారి యూజిసి పే స్కేల్ అమలుచేసిన సిఎంగా వైఎస్సార్ కీర్తి గడించారని తెలిపారు.ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు ప్రాక్టీసులకు అనుమతులు ఇవ్వడం,వైద్యుల ఆత్మరక్షణకోసం చట్టాలు తీసుకురావడం,ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రైవేటు ఆస్పత్రులకు సైతం అమలయ్యేలా చూడటం,ఇలా ఎన్నో గొప్ప కార్యక్రమాలను దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చేపట్టారని గుర్తుచేశారు. నాడు నేడు కార్యక్రమంతో రాష్ట్రంలో కొత్తగా 17వైద్య కళాశాలలను రూ.8,500కోట్లతో నిర్మిస్తున్నామని చెప్పారు.వాటిలో ఐదు కళాశాలలకు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు.గతంలో ఉన్న 11మెడికల్ కాలేజీలను రూ.3,820కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేశామని పేర్కొన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి టీచింగ్ ఆస్పత్రి వరకు రూ.17,000కోట్లతో అభివృద్ధి చేస్తూ వెళుతున్నారని పేర్కొన్నారు.గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇండియాలో అత్యధికంగా స్పెషలిస్టు వైద్యులను కలిగిన రాష్ట్రం ఏపి అని తెలిపారు.జూనియర్స్ డాక్టర్స్ అసోసియేషన్ ,ప్రభుత్వ వైద్యుల సంఘం నేతలు మంత్రి విడదల రజినినీ ఘనంగా సన్మానించారు.జిల్లాకు చెందిన పలువురు ప్రభుత్వ వైద్యులు,వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సెల్‌ఫోన్ల దొంగ అరెస్టు

గుంటూరు, జనవరి 8,ప్రభాతవార్త : స్థానిక రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారమ్ నెంబర్ 1నుంచి కంగారుగా పారిపోతున్న ఓ యువకుడ్ని జిఆర్పీ,ఆర్‌పిఎఫ్ సిబ్బంది పట్టుకొని పోలీస్టేషన్‌కు తరలించి విచారించగా భారీమొత్తంలో మొబైల్ ఫోన్లు లభించినట్లు రైల్వేపోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళితే మూడు మొబైల్ ఫోన్లు,ఒక మోటార్ బైక్,ఒక కెమెరా లు కచ్చి శివకుమార్ వద్ద నుండి లభ్యమైనట్లు పోలీసులు తనిఖీల్లో పట్టుబడ్డాయి.శివకుమార్ కదిరి టౌన్,అనంతపురం జిల్లాకు చెందిన వాడు కాగా వివిధ రైలు బండ్లలో పలుమార్లు దొంగిలించినట్లు తెలపగా వాటి విలువ సుమారు. రూ.150,000లు కాగా ముద్దాయిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ గంగా వేంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ వలి,సుబాని ఆర్‌పిఎఫ్,ఇన్‌స్పెక్టర్ డి.రవీంద్ర,సిఐబి,జిఎన్‌టి ఐపిఎఫ్ జి.నాగరాజు ఉన్నారు.

# తెదేపా విజయాన్ని ఎవరూ ఆపలేరు : 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో తెలుగదేశం పార్టీ విజయాన్ని ఏవరూ అపలేరని, టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలో 13,14,17,18 వార్డులలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి ప్రత్తిపాటి ఇంటింటికి వెళ్లి భవిష్యత్‌కు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీచేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేసిన మోసాలను వారికి ప్రత్తిపాటి వివరించారు. ఈ సందర్భంగా వార్డులలో టిడిపి, జనసేన నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి-జనసేన కూటమి



అధికారంలోకి రావాలని ప్రజలు నిర్ణయానికి వచ్చేసారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. లక్ష మందితో సభలు పెట్టాలని చంద్రబాబు పిలుపునిస్తే, కనిగిరి, తిరువూరు, ఆచంటలో 2లక్షలలకు పైగా జనం తరలిరావటమే ఉదాహరణ అని అన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనలో బీసీలు, ఎస్సీలు దగాపడ్డారని, మీ బిడ్డనంటూ అధికారం కోసం సిఎం జగన్ అన్నివర్గాలను మోసం చేశారని మండిపడ్డారు. వైకాపాను నమ్మి ఓట్లు వేసిన ఉద్యోగులు మరీ తీవ్రంగా నష్టపోయారని అన్నారు. బతుకుబండి సాగక జగన్‌కు ఓట్లేసిన వర్గాలే రోడ్లు ఎక్కుతున్నారని, పెరిగిన విద్యుత్, ఆర్టీసి, నిత్యావసర వస్తువుల ధరలతో పేదలపై మరింత మోయలేని భారం పడిందని ప్రత్తిపాటి తెలిపారు. నాసిరకం మద్యం విక్రయాలతో ఆడబిడ్డల మాంగల్యాలు తెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2లక్షల మంది మహిళలు అఘాయిత్యాలకు బలిఅయ్యారని ప్రత్తిపాటి ఆరోపించారు. పేదల తలరాతలు మారాలన్నా, అన్నివర్గాల వారికి రక్షణ ఉండాలన్నా, ఇంటింటికి సురక్షితమైన తాగునీరు, ప్రతిరైతుకి ఏడాదికి రూ20వేలు సాయం, మహిళలకు నెలకు రూ 1500 స్త్రీనిధి, కేటగిరీలను బట్టి రూ 10వేల ఫించన్లు, ప్రతి కుటుంబానికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్‌సిలేండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, నిరుద్యోగులకు రూ20లక్షల ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగికి నెలకు రూ 3వేల సాయం, ఇవన్నీ అందాలంటే టిడిపి, జనసేన ప్రభుత్వం రావాలని, చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలసిందేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యు సంగీత విభాగం విద్యార్థికి జీవిత సాఫల్య పురస్కారం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 7,ప్రభాతవార్త : వర్సిటీలో నూతనంగా ప్రారంభించిన సంగీతం కోర్సు విద్యార్థి మొవ్వ మృత్యుంజయరావు జీవిత సాఫల్య పురస్కారాన్ని పొందారు.తెనాలికి చెందిన తెనాలి రామకృష్ణ అకాడమీ నిర్వహించిన కార్యక్రమంలో మొవ్వ ఎడ్యుకేషనల్ అండ్ ఎంకరేజ్‌మెంట్ ట్రస్టు వ్యవస్థాపకులు మొవ్వ మృత్యుంజయరావు సేవలను గురించి జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రధానం చేసినట్లు విభాగాధిపతి డాక్టర్ సి.మంజుల తెలిపారు.మొదటి ఏడాది విద్యార్థిగా వర్సిటీలో సంగీతం కోర్సు చేస్తున్నారు.ఇప్పటివరకు ఆయన 11కోర్సుల్లో



డిగ్రీలు,డిప్లోమాలు చేశారు.నిస్వార్థ సేవలు అందించడంలో ఇతను ప్రసిద్దిగాంచారు.నిత్య విద్యార్థిగా,సామాజిక సేవాతత్పరునిగా మృత్యుంజయరావు పేరు పొందారు.6పదుల వయస్సులో కూడా చదువుకోవాలని ఆకాంక్ష అతన్ని నిత్యవిద్యార్థిగా చూస్తూనే ఉంది ఈ సందర్భంగా ఏఎన్‌యు వైస్ చాన్సలర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ మృత్యుంజయరావుకు లభించిన పురస్కారం ఆచార్య నాగార్జున యూనివర్సిటి పొందినట్లుగానే ఉందన్నారు.వర్సిటీ విద్యార్థిగా ఉన్న మృత్యుంజయరావు వర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తారనడంలో సందేహం లేదన్నారు.ఎంతోమందికి విద్యా విలువలు నేర్పిన ఆయన ఆదర్శప్రాయంగా నిలుస్తారని పేర్కొన్నారు.వర్సిటీ ఖ్యాతిని పెంచినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.విభాగం డీన్ డాక్టర్ జి.అనిత మాట్లాడుతూ మ్యూజిక్ కోర్సు ప్రారంభించి మూడు నెలలే అయిందని అందులోనూ వర్సిటీకి వెన్నె తెచ్చేలా మొదటి ఏడాది విద్యార్థి మృత్యుంజరావు తన సేవలతో జీవిత సాఫల్య పురస్కారాన్ని పొంది వర్సిటీ ప్రతిష్టను పెంచారన్నారు.కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సి.మంజుల ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్సిటీలో పీజీ,పిజీ డిప్లొమా,సర్టిపికేట్ కోర్సులను అందిస్తున్న విభాగాల్లో ఏంఏ మ్యూజిక్ కోర్సు ఉందని 11సంవత్సరాల వయస్సు ఈ కోర్సుల ప్రవేశాలు పొందేందుకు అర్హతగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.సంగీతం నేర్చుకోవడం అంటే అది కేవలం కలగానే చూడకుండా ఒక జీవన విధానంగా మలుచుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సంగీతం విభాగం కోర్సుల్లో చేరాలని ఆమె కోరారు.

# పులిచింతల నిర్వాసితులకు ఇళ్లపట్టాలు

**- 12 కాలనీల్లోని 5,376 కుటుంబాలకు లబ్ధి**
**- శాశ్వత హక్కులు కల్పించాం: మంత్రి అంబటి**

రాజుపాలెం, జనవరి 8 ప్రభాతవార్త : దేశ సౌభాగ్యం కోసం నిర్మించే సాగునీటి ప్రాజెక్టలలో నిర్వాసితులదే ముఖ్య భాగస్వామ్యమని, వారికి ప్రభుత్వాలు అన్ని సౌకర్యాలు కల్పించినా, నివాస స్థలాల హక్కు, రిజిస్ట్రేషన్ కల్పించడమే కీలకమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన కేఎల్ రావు సాగర్ (పులిచింతల) నిర్వాసితులకు ఇళ్ళ పట్టాల జీవోలో భాగంగా సోమవారం జరిగిన రిజిస్ట్రేషన్ పత్రాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పులిచింతల డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి దార్శనికతతో పులిచింతల నిర్మాణం పురుడు పోసుకుందన్నారు. రిజర్వాయర్ ప్రాంతంలో మునిగిపోయిన గ్రామాలను సత్తెనపల్లి, పెదకూరపాడు, పిడుగురాళ్ళ ప్రాంతాల్లోని 12 కాలనీలో 5376 నివాసాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీరందరికీ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరుగుతుందన్నారు. తద్వారా ప్రభుత్వానికి సుమారు రూ.50 కోట్ల భారం పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కోల్పోయినా పేద ప్రజలకు ఉచితంగా హక్కు పత్రాలను అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచించారని వివరించారు. ఆర్అండ్ఆర్ సెంటర్‌లో గత 18 ఏళ్ళుగా నివాసిత హక్కుల సమస్య పరిష్కారానికి చాలా రోజులుగా ప్రయత్నం చేశామన్నారు. అదృష్టవశాత్తు జలవనరులశాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో మీ కల సహకారం చేయగలిగామన్నారు. నా నియోజకవర్గంలో నా ఓటర్లకు నా శాఖ ద్వారాన్యాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. హక్కు పత్రాల ద్వారా మీ నివాసాలకు విలువ, మీకు ఆత్మగౌరవం దొరకుతుందన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా మీకు మేలు



జరిగిందని నమ్మి విశ్వసిస్తేనే మాకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం జేసి శ్యామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో 50 మందికి ముందుగా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పులిచింతల మరో డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, ఆర్డీవో రాజకుమారి, తహశీల్దార్ నళిని, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, మండల పార్టీ కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు దొంతిరెడ్డి సునీతరెడ్డి, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలువురు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
బోస్ రోడ్డు బ్రాంచ్ (20349), తెనాలి, గుంటూరు జిల్లా - 522201

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACC బ్రాంచ్, తెనాలి, గుంటూరు జిల్లా,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12) కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి ఐలూరు విజయలక్ష్మి,** భర్త : ప్రభాకర్ రెడ్డి, ఫ్లాట్ నెం.513, 4వ ఫ్లోర్, ఆరాధ్య ఆవాస్ అపార్ట్‌మెంట్, గుండిమేడ గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522302. **శాశ్వత చిరునామా :** డి.నెం.1-91, మైలవరం, ఎమ్ఆర్ఓ ఆఫీస్ దగ్గర, మైలవరం, కృష్ణాజిల్లా - 521230. **సహ-ఋణగ్రహీత: శ్రీ ఐలూరు ప్రభాకర్ రెడ్డి,** తండ్రి : కోటిరెడ్డి, ఫ్లాట్ నెం.513, 4వ ఫ్లోర్, ఆరాధ్య ఆవాస్ అపార్ట్‌మెంట్, గుండిమేడ గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522302. **శాశ్వత చిరునామా :** డి.నెం.1-91, మైలవరం, ఎమ్ఆర్ఓ ఆఫీస్ దగ్గర, మైలవరం, కృష్ణాజిల్లా - 521230. **(NPA: EB-HL A/c No.39646289668, SURAKSHA A/c No.39665251905)** వారు **తేది.31-10-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.28,00,417/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల నాలుగు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం **తేది.31.10.2023** నుండి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.31-10-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.03-01-2024న లాంఛనాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ఋణగ్రహీత/ తనఖాదారులు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తుల విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.31-10-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.28,00,417/-** (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల నాలుగు వందల పదిహేడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బోస్ రోడ్డు బ్రాంచ్, తెనాలి, గుంటూరు జిల్లా** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు-"ఎ":** గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, గుండిమేడ గ్రామ పంచాయితీ ఏరియా, గుండిమేడ గ్రామ డి.నెం.305&305-బి లోని 43.894 చ॥గ॥ల (3391.35 చ॥గ॥ల మొత్తంలో) అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలంలో నిర్మించిన "ఆరాధ్య ఆవాస్" అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు గల ఫ్లాట్ నెం.513 ఆస్తి గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3797/2020, తేది.10.09.2020 ప్రకారం శ్రీమతి ఐలూరి విజయలక్ష్మి, భర్త : ప్రభాకర్ రెడ్డి గారికి చెందినది. **హద్దులు : మొత్తం 3391.35 చ॥గ॥లకు హద్దులు : తూర్పు :** కుర్రే శేషారత్నం గారికి చెందిన భూమి, **దక్షిణం :** బడ్డిగం భాస్కర్ రెడ్డి గారికి చెందిన భూమి, **పడమర :** ప్రభుత్వ రోడ్డు, **ఉత్తరం :** బొమ్మారెడ్డి ధనలక్ష్మి గారికి చెందిన భూమి.

**షెడ్యూలు-బి :** ఆర్‌సిసి నిర్మాణ "ఆరాధ్య ఆవాస్" అను పేరు గల అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు నందు 777 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 287 చ॥అ॥ల కామన్ ఏరియా & 121 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.513. **హద్దులు : తూర్పు :** ఫ్లోర్ లోని ఓపెన్ ఏరియా, **దక్షిణం :** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.514 మధ్య గల ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** ఫ్లోర్ లోని ఓపెన్ ఏరియా.

తేది : 03-01-2024
ప్రదేశం : బోస్ రోడ్డు బ్రాంచి, తెనాలి

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## రైతులు, యువతను మోసం చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వం : ప్రత్తిపాటి



చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త: నమ్మి ఓటేసిన పాపానికి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర రైతాంగం, యవతరం నోట్లో మట్టి కొట్టారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. సోమవారం టిడిపి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ఒక్క వ్యక్తివల్ల రాష్ట్రం ఒకతరం, కోట్లాదిమంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఎప్పుడూ, ఎక్కడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దగాపడిన ధాన్యం రైతుల ఆక్రందనలు, రోడ్డునపడిన ఉద్యాన, వాణిజ్య పంటల రైతుల ఆక్రోశాలే జగన్ అసమర్ధ చేతగాని పాలనలకు నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. గత ప్రభుత్వంలో సాగునీటి సవ్వడులతో, సిరిసంపదలతో రైతులు ఆనందంగా ఉన్న రాష్ట్రం గడిచిన నాలుగున్నరేళ్లుగా కౌలు రైతులు ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్దానంలో, రైతు ఆత్మహత్యలలో 3వ స్దానంలో నిలవడం దేనికి సంకేతం అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. విధ్వంసం తప్ప సంపద సృష్టి అన్నమాటే ఎరుగని జగన్‌తీరుతో అమరావతి అర్దాంతరంగా ఆగిపోవడం రాష్ట్రానికి మరింత చేటు చేసిందని, ఇలా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అథోగతిపాలు చేసి అప్పులతో నెట్టుకొస్తూ దివాళ అంచులకు చేర్చారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో జగన్ చేసిన విధ్వంసం, నష్టాలను పూడ్చి తిరిగి అన్నివర్గాలకు సంక్షేమం, అభివృద్ధి, ఉపాధికల్పనలే అందించటమే తమ ప్రాధాన్యాలు కానున్నాయని ప్రత్తిపాటి తెలిపారు.

### ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నా క్యాంటీన్ సేవలు



చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటిన్ ఎంతోమంది పేద కార్మికులు, అభాగ్యులకు, అన్నార్తులకు ఆకలి తీర్చి పలువురి ప్రశంసలు అందుకుంటుంది. సోమవారం కళ్యాణి సెంటర్‌లో ఎర్పాటుచేసిన అన్నక్యాంటిన్ ద్వారా 623 మందికి మంచి రుచికరమైన భోజనాన్ని అందించారు. ఈకార్యక్రమంలో షేక్ కరీమ్, షేక్ ఉమర్, షేక్ ఖాజా, తిరుమలశెట్టి శ్రీనివాసరావు,జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు పాల్గొని స్వచ్ఛందంగా తమ సేవలను అందించారు.

### బెనర్జీకి 'ప్రత్తిపాటి' పరామర్శ



చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త: మండలంలోని నాగభైరువారిపాలెం గ్రామంలోని మందలపు బెనర్జీని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. బెనర్జీ త్వరగా కోలుకొని మంచి ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను కూడా ప్రత్తిపాటి పలకరించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు మండల అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, నువ్వుల రాకేష్, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### పున్నయ్య చిత్రపటానికి నివాళులు



చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త: మండలంలోని గొట్టిపాడు గ్రామానికి చెందిన నాగభైరు పున్నయ్య ఇటీవల మృతిచెందారు. కాగా సోమవారం పున్నయ్య దశదినఖర్మ కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని నాగభైరు పున్నయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పున్నయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు చిలకలూరిపేట మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, దండా శ్రీను, దండా ఆంజనేయులు, నాగభైరు వేంకటేశ్వర్లు, నాగభైరు ఆంజనేయులు, గొట్టిపాటి శివయ్య, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### 'అన్నపురెడ్డి'కి ఘననివాళి



చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త: పట్టణంలోని 26వ వార్డులో టిడిపి కార్యకర్త అన్నపురెడ్డి నాగార్జున మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం వార్డులోని వారి నివాసానికి వెళ్లి నాగార్జున భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పల్నాడుజిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి షేక్ మస్తాన్‌వలి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నజీరున్నీసాబేగం, వార్డు టిడిపి నాయకలు పాల్గొన్నారు.

### 'కొండెబోయిన' మృతికి 'మల్లెల' నివాళి



చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త: పట్టణంలోని 18వ వార్డు పాటిమీద ప్రాంతానికి చెందిన కొండెబోయిన వెంకటేశ్వర్లు మృతిచెందారు విషయం తెలుసుకున్న వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సోమవారం వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, సాపా సైదావలి, కొచ్చర్ల కిషోర్, కొండెబోయిన ఆంజనేయులు, మారుబోయిన నాగరాజు, మాదాసు వెంకటకోటయ్య, కొండెబోయిన విజయకుమార్, చొప్పా వీరు, బీసి సంఘం నాయకుడు మాదాసు పృధ్వీరాజ్, గుంజి బాజీ, కేశం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

### వైకాపా కార్యకర్త మృతికి సంతాపం



యడ్లపాడు,(చిలకలూరిపేట,)జనవరి8,ప్రభాతవార్త: మండలంలోని సందెపూడి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త తుర్లపాడు బాలస్వామి గుండెపోటుతో మరణించారు. కాగా విషయం తెలుసుకున్న వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సోమవారం సందెపూడి గ్రామంలోని బాలస్వామి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్‌నాయుడుతో పాటు యడ్లపాడు వైసిపి మండల అధ్యక్షుడు ఘంటా శంకర్, జెసిఎస్ మండల కన్వీనర్ రాచమంటి చింతారావు, పార్టీ నాయకులు గణేశుని పెద్ద నాగయ్య, చిన్ననాగయ్య, గుర్రం వీర రాఘవయ్య, కృష్ణమూర్తి, సర్పంచ్ రావూరి వేణు, కర్నాటి సుబ్బారావు, ప్రత్తిపాటి ఆనంద్, పందుల బుల్లబ్బాయి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ వైస్ చైర్నన్ వలేటి వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

### వెంకటసుబ్బమ్మ మృతికి నివాళి

నాదెండ్ల,జనవరి8,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కటకంశెట్టి బాపయ్య అత్త కొఠారి వెంకట సుబ్బమ్మ మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సోమవారం గణపవరం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వేంకటేశ్వరరావు, కౌన్సిలర్ తులం సుధాకర్,మాజీ ఉపసర్పంచ్ గాలి బుచ్చయ్య, గాలి హనుమంతురావు, తులం వెంకయ్య, గువ్వల వెంకటేశ్వర్లు, సాపా సైదావలి, కొచ్చర్ల కిషోర్, పందుల బుల్లబ్బాయ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

### 'మున్సిపల్ కార్మికుల సమ్మెకు అన్నివర్గాల ప్రజలు మద్ధతు పలకాలి'

చిలకలూరిపేట,జనవరి8,ప్రభాతవార్త: మున్సిపల్ పారిశుధ్య కార్మికలు సమ్మెకు అన్నివర్గాల ప్రజలు మద్దతు పలకాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. సోమవారం నరసరావుపేట సెంటర్‌లో పారిశుధ్య కార్మికులు చేస్తున్న నిరాహారదీక్ష శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు చర్చలూ అంటూ మరోవైపు సమ్మె



విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పుని అనుసరించి సమానపనికి సమానవేతనం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపల్ కార్పోరేషన్, పంచాయితీలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, పర్మినెంట్, పారిశుధ్య, ఇంజనీరింగ్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, కార్మికులు, స్కూల్ స్వీపర్లు, డ్రైవర్లు, టాయిలెట్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషిచేయాలని రాంబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, ఏఐటియుసి ఏరాయి అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, ఎపి మహిళా సంఘం ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు నాయుడు శివకుమార్, బొంతా భగత్‌సింగ్, ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొమరగిరి చెంచయ్య, కార్యదర్శి యోగయ్య, నాయకులు పి అక్కులయ్య, జయరామ్, బాలస్వామి, సురేష్, అంజయ్య, వై నారాయణ, మార్తమ్మ, లక్ష్మి, అంకమ్మ, తిరుపతయ్య,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రజలకు సత్వరమే న్యాయం అందించండి : ఎస్పీ



నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త : ప్రజలకు సత్వరమే న్యాయం అందించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని ఫిర్యాదు దారుల సమస్యల పట్ల చూపవద్దని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేయడం, చిట్‌ల మోసాలు, ఆన్‌లైన్ ద్వారా నగదు అపహరణ, కుటుంబ, ఆర్థిక, ఆస్థి వివాదాలకు సంబంధించి ఫిర్యాదులు అందాయని తెలిపారు. అచ్చంపేట మండలానికి చెందిన మురళీకృష్ణ ఉద్యోగం ఇప్పిస్తానని తన వద్ద నుండి రూ.14 లక్షలను మున్సిపల్ కార్పోరేషన్ బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ తీసుకున్నారని తెలిపారు. ప్రిన్సిపాల్ భర్త ఉద్యోగం ఇప్పించలేదని, డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని తెలిపారు. మతుకుమల్లి గ్రామానికి చెందిన పిచ్చయ్య తన గొర్రెలను కొనుగోలు చేసిన వ్యక్తి డబ్బులు ఇవ్వలేదన్నారు. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన శ్రీనివాసరావు మాట్లాడుతూ తన కుమారుడిని విదేశాలకు పంపిస్తానని పిడుగురాళ్ళ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి రూ.15 లక్షలు తీసుకొని మోసం చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డితో పాటు అదనపు ఎస్పీ ఎస్.చంద్రశేఖర్, డిఎస్పీలు కె.వి.మహేష్, బి.ఆదినారాయణ, పల్లపు రాజు, యు.రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ



నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త : నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం పర్యటించారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మృతిచెందిన సాగిరెడ్డి కోటనాగమ్మ పార్థివదేహాన్ని సోమవారం ఆయన సందర్శించి నివాళులర్పించారు. పూలమాలలు వేసి ఆమె మృతిపట్ల సంతాపాన్ని తెలియజేశారు. అదే విధంగా కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గ్రామంలో పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వెంట డాక్టర్ పాలమూరి శ్రీనివాసరెడ్డి డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు యన్నం రాధాకృష్ణారెడ్డి, శనివారపు సుబారెడ్డి, పెద్ద నారపరెడ్డి, కనకా పుల్లారెడ్డి, సాగిరెడ్డి అంజిరెడ్డి, యన్నం వీరారెడ్డి, పోతిరెడ్డి రామాంజనేయరెడ్డి, మహీపతి ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

### నియోజకవర్గంలో పర్యటించిన డాక్టర్ అరవింద్‌బాబు

రొంపిచర్ల, జనవరి 8 ప్రభాతవార్త : మండలంలోని అన్నారం గ్రామంలో సోమవారం బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అరవింద్‌బాబు ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం మేనిఫెస్టో పత్రాలను అందించి వివరించారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి



కావాలన్నారు. రాష్ట్రంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. అధికారపార్టీ నాయకుల ఆస్తులు పెరిగాయని, పేదలకు మాత్రం అప్పులు పెరిగాయన్నారు. అవినీతిని తరిమికొట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు. సంక్షేమ పథకాలకు తెలుగుదేశంపార్టీ కేరాఫ్ అడ్రస్ అన్నారు. పాలన సంస్కరణలు చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. సంపదను సృష్టించి పేదలకు పంచే కార్యక్రమం నాయకునిగా చంద్రబాబు మాత్రమే చేయగలరని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. పన్నుల భారం పెరిగిందన్నారు. అధికారపార్టీ నాయకులకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఖచ్చితంగా తెలుగుదేశానికి ఓటు వేయాలని, చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా పాల్గొన్నారు.

### వైకాపా పాలనలో అన్నివర్గాలకు మోసం : జి.వి.

నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త : వైకాపా పాలనలో అన్నివర్గాలకు మోసం జరిగిందని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్నుల బాదుడుతో అన్నివర్గాలను ప్రభుత్వం దోపిడి చేస్తుందన్నారు. రాష్ట్రాన్ని సంక్షోభంలోకి పాలకులు నెట్టి వేశారన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని ప్రజలు



నమ్మే రోజులు పోయాయన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. అకాల విపత్తులకు గురై రైతులు అప్పుల్లో ఉన్నారని, ఇందుకు అసమర్ధపాలనే కారణమన్నారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రత్యేక జాబ్ క్యాలెండర్ ఎక్కడా కనిపించడం లేదన్నారు. కరెంట్ ఛార్జీలు పూర్తిగా తగ్గిస్తామని చెప్పి వాటిని రెట్టింపు చేశారన్నారు. ఇసుక, మట్టి, మద్యం మాఫియా రాష్ట్రంలో ఇష్టానుసారంగా చలరేగిపోతున్నారని, రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా బుద్ధి చెప్పాలని ప్రజలకు ఈ సందర్భంగా జి.వి.ఆంజనేయులు పిలుపునిచ్చారు.

### ఎస్ఎస్ఎన్ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు

నరసరావుపేట, జనవరి 8 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎన్ కళాశాల డిగ్రీ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు లభించాయి. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మల్లయ్య తెలియజేశారు. ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీ డిగ్రీ ఫైనల్‌ఇయర్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 26 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు



సుబ్బరాయగుప్తాలు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి మాట్లాడారు. వ్రాత పరీక్ష, హెచ్‌ఆర్ రౌండ్‌ల ద్వారా విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేశారని వారు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు రూ.3 లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఇదే విధంగా తమ కళాశాలలో తల్లిదండ్రుల ఆశయాలను సాధించే విధంగా ముందుకు వెళ్లాలని అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.సుధీర్, ఎస్.సురేష్‌బాబు, శాస్త్రీ, పిఎన్‌విడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్వీ ఛారిటీ ఆధ్వర్యంలో పేదలకు నిత్యాన్నదానం



వినుకొండ,జనవరి8,ప్రభాతవార్త: బొల్లాపల్లి మండలం మూగచింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు ఎస్వీ ఛారిటి స్థాపించి పేదలకు, విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. మండలకేంద్రమైన బొల్లాపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద పేదలకు చేస్తున్న నిత య్నదాన కార్యక్రమంలో భాగంగా పారిశ్రామిక వేత్త కొల్లి రామారావు కుమార్తె రేణు శ్రీ చౌదరి పుట్టిన రోజు వేడుక సందర్భంగా ఛారిటి తరుపున పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఛారిటి సభ్యులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

### గీతమ్స్ గ్లోబల్ మైండ్స్‌లో సంక్రాంతి సంబరాలు

వినుకొండ,జనవరి8,ప్రభాతవార్త: స్థానిక ఆగాబావి బజారులోని గీతమ్ స్ గ్లోబల్ మైండ్స్ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా సోమవారం నిర్వహించారు. బొమ్మల కొలువు, భోగిపళ్ళ కార్యక్రమం ఏర్పాటు చేశారు. హెచ్ఎం ఎస్. సూర్యనారాయణ విద్యార్థులకు సంక్రాంతి పండగ విశిష్టను తెలియజేశారు. విద్యార్థులు సాంప్రదాయ దస్తులతో పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ వీరగంధం పెద్ద సుబ్బయ్య మృతి



వినుకొండ,జనవరి8,ప్రభాతవార్త: మండలంలోని ఉమ్మడివరం గ్రామం మాజీ సర్పంచ్ వీరగంధం పెద్ద సుబ్బయ్య మృతి చెందారు. జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సుబ్బయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. జీ.వీతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

### కబడ్డీ పోటీలను ప్రారంభించిన కన్నా, ధూళిపాళ్ళ



సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త : సత్తెనపల్లి నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. పోటీలకు ముఖ్యఅతిథులుగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, సంగం డైరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రలు హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడయతాన్నారు. క్రీడల వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వారు తెలియజేశారు. క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కబడ్డీ పోటీలను నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో జూదం, పేకాట, మద్యం, ముగ్గుల పోటీల పేరుతో నెలవారి ఇచ్చే పెన్షన్లలో రూ.100ల చొప్పున మినహాయించుకోవడం జరుగుతుందని, అందుకు భిన్నంగా మనం క్రీడా స్ఫూర్తిని యువతలో పెంపొందించటానికి నియోజకవర్గస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో ఉత్సాహం కల్పించటానికి సంక్రాంతి సంబరాల్లో భాగంగా జతీయ క్రీడ అయినటువంటి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, కబడ్డీ పోటీల ప్రోగ్రామ్ కన్వీనర్ దరువూరి నాగేశ్వరరావు, పి.టి. దాసరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థినికి లాప్‌ట్యాప్ అందజేత

సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త : పట్టణంలోని 30వ వార్డుకు చెందిన పి.నాగజ్యోతి కంప్యూటర్ సైన్స్‌లో మూడవ సంవత్సరం చదువుతుంది. చదువులో బాగా రాణిస్తూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా లాప్టాప్ కొనుగోలు చేయలేదు. 30వ వార్డు ఇన్‌చార్జి ఉల్లంగుల ప్రసాద్‌ని అడుగగా ప్రసాద్ అభ్యర్థన మేరకు ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణను సంప్రదించడం జరిగింది. కొత్త రామకృష్ణ హాస్పటల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు సహకారంతో ఈ లాప్టాప్‌ను విద్యార్థిని నాగజ్యోతికి సోమవారం అందజేయడం జరిగింది. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యాదానం ఎంతో గొప్పదని, ప్రతి సంవత్సరం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కొంత మంది పిల్లల్ని దత్తత తీసుకొని విద్యాదానం చేస్తుంటామని అందులో భాగంగానే నాగజ్యోతికి లాప్టాను అందజేయడం సంతోషంగా ఉందని రామకృష్ణ తెలియజేశారు. హాస్పటల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ కొత్త రామకృష్ణ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా ఉండటం తాము చేసుకున్న అదృష్టమన్నారు. గైనకాలజిస్ట్ సుజాత, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, వైకాపా ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ వళ్ళెం నరసింహారావు, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి సాయి తదితరులు పాల్గొన్నారు.



### అమరేశ్వరరావుకు 'కన్నా' పరామర్శ



సత్తెనపల్లి, జనవరి 8 ప్రభాతవార్త : సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం వారి స్వగృహానికి వెళ్ళి అమరేశ్వరరావును పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కన్నా వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

### నూతన రజక సంఘ కమిటీపై విచారణ జరిపి న్యాయం చేయాలి

గుంటూరు విద్య, జనవరి 8,ప్రభాతవార్త : రజక సేవా సంఘానికి సంబంధించి ఇటీవల కాలంలో కొందరు రాజకీయ నాయకులు మధ్యవర్తులుగా ఉండి నూతన కమిటీని ఏర్పాటుచేయడం చట్టవిరుద్ధమని దీనిపై జిల్లా అధికారులు విచారణ జరిపి రజక సంఘానికి న్యాయం చేయాలని రజక నాయకులు ఎంపాటి విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రజకుల అభివృద్ధి వారి అవసరాల నిమిత్తం 9.15ఎకరాల స్థలాన్ని పిడుగురాళ్ళ వెంకటేశ్వరరావు హయాంలో రజకులకు కేటాయించడం జరిగిందని అప్పటినుండి దాన్ని దానిలోని దోభీఘాట్,అపర కర్మల భవనం,కళ్యాణ మండపం వంటివి నిర్మించి వచ్చే ఆదాయంతో రజక సంఘ అభివృద్ధికి అవసరమైన నిర్వహణ చేస్తున్నారని తెలిపారు.గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలు అందరూ ఎర్రచెరువు అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించడం జరిగిందని అయితే ఇటీవల కాలంలో రాజకీయ నాయకులు రజక సంఘంతో సంబంధంలేని వ్యక్తులను కమిటీ సభ్యులుగా ఏర్పాటుచేసి కోట్లాది రూపాయలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు.నూతన రజక సంఘ కమిటీని రాజకీయ నాయకులు ఎలా నియమిస్తారని ప్రశ్నించారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు దీనిపై విచారణ జరిపి రజక సంఘానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై త్వరలోనే రాష్ట్రస్థాయి అధికారులును కలసి ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో నాయకులు పి.రమాదేవి,వి.లక్ష్మి, సరస్వతీ,లీల, విజయలక్ష్మి,శారదా తదితరులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాలకు నేత్ర వైద్యసేవలు అందించడమే లక్ష్యం

గుంటూరు విద్య, జనవరి 8,ప్రభాతవార్త : మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేద్ర వైద్యశాల గుంటూరు కృష్ణనగర్‌లో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ప్రమోటర్,ఛైర్మన్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలు డాక్టర్ జిఎస్‌కె వేలు మాట్లాడుతూ ఈ అనుబంధం పట్ల అత్యంత సంతోషాన్ని ప్రకటించారు.డాక్టర్ రామలింగారెడ్డితో భాగస్వామ్యం అధు భతమైన ఆధునిక నేత్ర చికిత్సా సేవలు అందించడానికి తోడ్పడుతుందన్నారు.మ్యాక్సివిజన్ మాచర్ల,గుంటూరు నగరాల్లో వ్యూహాత్మకమైన విస్తరణకు మేము చాలా సంతోషిస్తున్నామని పేర్కొన్నారు.కలసికట్టుగా ఆంధ్రప్రదేశ్‌లో నేత్ర సంరక్షణను ఉన్నతస్థాయికి పెంపొందించుటకు కృషిచేస్తామని ఈ సందర్భంగా మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటి నేత్ర వైద్యశాల ముఖ్య కార్యనిర్వాహణాధికారి సుధీర్ విఎస్ తెలిపారు.ప్రారంభోత్సవంలో గౌరవాతిథిగా పాల్గొన్న డాక్టర్ శరత్ మాట్లాడుతూ మ్యాక్సివిజన్ కు నేను మొదటి భాగస్వామి కావడం గర్వంగా ఉందన్నారు.డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ నేత్ర వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవీ రామలింగారెడ్డి మాట్లాడుతూ మ్యాక్సివిజన్ నేత్ర వైద్యశాల భాగస్వామ్యంతో ఎంతో ప్రేరణ పొందినట్లు చెప్పారు.



## భక్తిశ్రద్ధలతో దీపోత్సవం

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని స్థానిక తెలగపాలెం రామమందిరంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం వేకువజామున మహిళా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ గోదాదేవి అమ్మవారికి దీపోత్సవం నిర్వహించారు. 24వ పాశురం సందర్భంగా కుత్తు విలక్కు(దీప) పాశురాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకస్వాములు చిలకపాటి లక్ష్మణ్ రామాచార్యులు, దేవరాజస్వామి ఆచార్యులు కుత్తు విలక్కు పాశురం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. తిరుప్పావై పారాయణ సంఘం భక్తులు గోదాదేవి రచించిన పాశురములను ఆలపించారు.

## సత్ప్రవర్తన కలిగి ఉండాలి



పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: వివిధ కేసుల్లో నిందితులుగా వున్న వ్యక్తులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని తహశీల్దార్, మండల ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ హెచ్చరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పొన్నూరు అర్బన్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 18మందిని ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ కొట్లాటలకు వెళ్ళి జీవితాలను పాడు చేసుకోవద్దని, కుటుంబాన్ని సక్రమంగా ముందుకు సాగే విధంగా చూసుకోవాలన్నారు. విద్యార్థులు కేసుల్లో ఇరుక్కుంటే వారి జీవితం నాశనం అయిపోతుందని, విద్యార్థులు చదువుపై మాత్రమే మనసును లగ్నం చేసి ఉన్నతులుగా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా బైండోవర్ చేసిన వ్యక్తుల పేర్లు, తండ్రి పేర్లు, పోలీసులు ఎందుకు మిమ్ములను తీసుకువచ్చారో తెలుసా..?అనే విషయాలను అడిగారు. పోలీసులు వ్రాసిన వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో అన్న విషయాన్ని పరిశీలించేందుకు వారిని వివరాలను అడిగి తెలుసుకొన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి గొడవలకు, తగాదాలకు వెళ్ళవద్దని, సక్రమంగా జీవించాలని కోరారు. బైండోవర్ చేశాక తగాదాలకు, వివాదాలకు వెళితే శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

## విజ్ఞాన్స్‌ను సందర్శించిన జపాన్ ప్రతినిధులు

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీని సోమవారం న్యూఢిల్లీలో గల అంబసీ ఆఫ్ జపాన్ ప్రతినిధులు సందర్శించారు. ముందుగా అంబసీ ఆఫ్ జపాన్ ప్రతినిధులైన కౌన్సిలర్ కెంటారో ఒరిటా,సెకండ్ సెక్రటరీ రైతా సైటో, అడ్మినిస్ట్రేటివ్ అటాచీ రికుతో ఐటోలకు విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ పి.నాగభూషణం ఘన స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసి పి.నాగభూషణం మాట్లాడుతూ గుంటూరు రీజియన్‌లోని విద్యార్థులు నేర్చుకోవడానికి వీలుగా జపనీస్ లాంగ్వేజ్ సెంటర్‌ను విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏర్పాటు చేయాలని జపాన్ ప్రతినిధులను కోరారు. అంతేకాకుండా స్టూడెంట్స్, ఫ్యాకల్టీ ఎక్స్‌చేంజ్, అకడమిక్, పరిశోధన, కన్సల్టన్సీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్స్‌ను అభివృద్ధి చేసుకోవడానికి అవగాహన ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వీటితో పాటు జాయింట్ మాస్టర్స్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లను కూడా ప్రారంభించేలా కృషి చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా యూనివర్సిటీకి విచ్చేసిన అంబసీ ఆఫ్ జపాన్ ప్రతినిధులైన కౌన్సిలర్ కెంటారో ఒరిటా మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇండియా–జపాన్ దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంతోపాటు సరికొత్త టెక్నాలజీ, ఇండస్ట్రీ, అకడమియా ప్రోగ్రామ్స్‌ను రూపొందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం జపాన్ ప్రతినిదులు విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెసన్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసి నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహించినా...అక్రమ బెల్టుషాపులు నిర్వహించినా, సంబంధిత వ్యక్తుల బెండు తీస్తామని రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్ హెచ్చరించారు. ప్రస్తుతం రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే అనుమానితులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అదే విధంగా రౌడీషీటర్లపై కూడా



ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. తమకు రాబడిన సమాచారం మేరకు వల్లభరావుపాలెం గ్రామానికి చెందిన తన్నీరు వెంకయ్య అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తమ తనిఖీల్లో వెల్లడైందన్నారు. అతన్ని అదుపులోకి తీసుకొని ఆయన వద్ద అక్రమంగా ఉన్నటువంటి ఐదు మద్యం బాటిళ్ళను సీజ్ చేశామన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. సంక్రాంతి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని పేకాట, కోడిపందాలు, ఇతర జూదాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షునిగా అవ్వారు

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన అవ్వారు వెంకటేశ్వరరావును, దివ్వెల శ్రీనివాసరావును, జిల్లా కార్యదర్శిగా లింగమల్లు మోహనకృష్ణను, జిల్లా కార్యవర్గ సభ్యులుగా పల్లపోతు సతీష్, తాతా



రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు మాట్లాడుతూ నూతన కమిటి సభ్యులు ఆర్యవైశ్యుల అభ్యున్నతికి, పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఆర్యవైశ్య సంఘంలో ఎక్కువ మందిని సభ్యులను చేర్చాలని సూచించారు. నూతన కమిటిని అభినందించారు. జిల్లా నూతన అధ్యక్షుడు పెండ్యాల సుబ్బారావు తదితరులున్నారు.

## 'లయన్స్' సేవలను విస్తృతపరచాలి

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: సేవ, స్నేహం పేరుతో ఏర్పాటైన లయన్స్‌ను విస్తృతపరిచేందుకు క్లబ్ సభ్యులు విశేషంగా కృషి చేయాలని లయన్స్ జిల్లా గవర్నర్ మేకల కృపానందం సూచించారు.



స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో సోమవారం నూతన క్లబ్‌గా ఏర్పడిన సిటిజన్స్ క్లబ్ అధ్యక్షుడు గూడవల్లి గంగాధరరావు ప్రమాణస్వీకారం చేశారు. రానున్న కాలంలో లయన్స్ సభ్యులుగా ఎక్కువ మందిని చేర్పించి సేవా కార్యక్రమాలు విరివిగా చేసే విధంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సభ్యులు ఆలోచన చేయాలన్నారు. సిటిజన్ క్లబ్ అధ్యక్షుడు గూడవల్లి గంగాధరరావు విజన్ వున్న వ్యక్తిగా ముందుకు సాగుతారనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నాయకులు కోట శ్రీనివాసరావు, విజయకుమార్‌రెడ్డి, బాలస్వామి, వల్లంశెట్టి శ్రీధర్, కె.దుర్గారాణి, జాలాది యోనాదిరావు తదితరులున్నారు.

## గెలిచే అభ్యర్థిని పంపండి

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: పొన్నూరు నియోజకవర్గంలో 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచే అభ్యర్థిని పంపాలని పొన్నూరు నాయకులు వైకాపా ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జ్ వైవి సుబ్బారెడ్డిని కోరినట్లు తెలిసింది.



పొన్నూరు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు సోమవారం వైవి సుబ్బారెడ్డిని కలిశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై చర్చించినట్లు సమాచారం. వైవి సుబ్బారెడ్డిని కలిసినవారిలో వైకాపా రైతు విభాగం రాష్ట్ర నాయకుడు వడ్రాణం ప్రసాదరావు, జెడ్పీటీసీ కర్లపూడి రమేష్, జెడ్పీ వైస్ ఛైర్మన్ భర్త బత్తుల గోవిందరాజులు, పొన్నూరు మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూతోరాణి, వైకాపా ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి దక్కుమళ్ళ రవి, మైనార్టీ నాయకుడు షేక్ నాజర్ తదితరులున్నారు.

## 'బీసీలకు అండగా సీఎం జగన్'

పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: బీసీల వెన్నెముక సీఎం జగన్మోహనరెడ్డి మాత్రమేనని వైకాపా బీసి నాయకుడు కొల్లెర శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు ఆత్మగౌరవాన్ని దక్కే విధంగా చేసిన ఘనత జగన్‌దేనన్నారు. ఇన్నాళ్ళు బీసీ గొంతు కోసి, రక్తం తాగిన పెత్తం దారు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడన్నారు.



బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత జగన్‌దేనన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నియోజకవర్గంలో పలువురు నామినేటెడ్ పదవులు కావచ్చు, ఇతర ఎంపీటీసీ, సర్పంచులు తదితరుల్లో బీసీలకు అగ్రస్థానం ఇచ్చారన్నారు. టిడిపి నాయకులు తమ ఉనికిని కాపాడుకునేందుకే వైకాపాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దాసరి శివరామకృష్ణ, పలగాని రమేష్, ప్రగడ వీరభద్ర బాలాజి, కందుల సుబ్బారావు, నార్నెపాటి నాగరాజు, మహేష్ తదితరులున్నారు.




## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సఫాయి కర్మచారులకు వాహనాలు పంపిణీ

బాపట్ల,జనవరి8,ప్రభాతవార్త : ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సఫాయి కర్మచారులకు రూ.2.53 కోట్ల విలువైన 8 పారిశుద్య పరిశుభ్ర వాహనాలను లబ్ధిదారులకు అందించటం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఎన్ఎస్‌కెఎఫ్ డిసి పథకం కింద లబ్ధిదారులైన సఫాయి కర్మచారులకు వాహనాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ జిల్లాలో రేపల్లె ,అద్దంకి,బాపట్ల మున్సిపాలిటిలలో 8 మంది లబ్ధిదారులకువాహనాలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఎస్సీ కార్పోరేషన్‌ద్వారా ఇచ్చిన వాహనాల ఖరీదు ఒక్కోక్కటి రూ.31లక్షల 67వేల326 కాగా ప్రభుత్వ సబ్సీడీ రూ.15లక్షల రూపాయలు ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి రుణం రూ.16,60,946 రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కోనా రఘుపతి ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 'స్పందన' అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్

బాపట్ల,జనవరి 8,ప్రభాతవార్త : జిల్లాలో స్పందన అర్జీలు సత్వరమే పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అర్జీలు ప్రభుత్వం విదించిన సమయంలోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన కార్యక్రమంలో భూములకు సంబందించిన సర్వే సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని సర్వే సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్.జిల్లా రెవిన్యూ అధికారి పి.వెంకటరమణ,డిపిఓ రాంబాబు,డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ,ద్వామా పిడి ఆర్జున్,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ,డిఎస్‌వో విలియమ్స్,డిఎం శ్రీలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## 14న కోనా చారిటబుల్ ట్రస్ట్ సంక్రాంతి సంభరాలు

బాపట్ల,జనవరి 8,ప్రభాతవార్త : కోనా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఈ నెల 13,14 తేదిలలో నిర్వహించే సంక్రాంతి సంభరాలను విజయవంతం చేయాలని బాపట్ల శాసన సభ్యులు,కోనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోనా రఘుపతి అన్నారు. స్థానిక కోనా చాంబర్‌లో సోమవారం



సంక్రాంతి సంభరాల గోడప్రతులను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే సంబంరాలను ఈ ఏడాది కూడా చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి ప్రణాళికలు రూపోందించామన్నారు. జనవరి 13వ తేది సాయింత్రం 5 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం,అహోబిలం,కంచి కామకోటి పీఠం అస్థాన విద్వాంసులైన గరిమెళ్ళ బాలమురళీకృష్ణ చే భక్తి గీతాలాపన కార్యక్రమాన్ని దేవస్థానం అవరణలో జరుగుతుందన్నారు. 14వ తేది ఉదయం 5 గంటలకు బోగిమంటలు ,7 గంటలకు ధాన్యలక్ష్మి పూజా కార్యక్రమం,9 గంటలకు పొంగళి నివేదన కార్యక్రమాలను దేవస్థానంలో నిర్వహించటం జరుగుతుందన్నారు. సాయింత్రం 6 గంటలకు స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలల్లో సీనీ సంగీత విభావరిఅధ్వర్యంలో మ్యూజికల్ నైట్,కామిడీ షోలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖ గాయకులు,జబర్దస్త్ టీమ్ సభ్యులు పాల్గొంటారన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజలుపాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.అనంతరం వాల్ పోస్టర్‌లను అవిష్కరించారు.

## 'సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి'

బాపట్లరూరల్,జనవరి8,ప్రభాతవార్త : సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని,అదే విధంగా డిమాండ్స్‌ను ప్రభుత్వం చిత్త శుద్దితో పరిష్కరించాలని సమగ్ర శిక్ష బాపట్ల జిల్లా నాయకులు మాణిక్యరావు అన్నారు. తమ సమస్యలను త్వరిత గతిన



పరిష్కరించాలంటూ గత 20 రోజులుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె కార్యక్రమంలో భాగంగా సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈసందర్భంగా జిల్లా నాయకులు మాణిక్యరావు మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపులకు పోకుండా చర్చలకుపిలిచి పరిష్కరించాలని ఆయన కోరారు. తామతా ఉన్నత చదువులు అభ్యసించామని తమ సమస్యలకు వెంటనేపరిష్కారం మార్గం చూపాలనికోరారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరిని రెగ్యులర్ చేయాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సమగ్రశిక్ష నాయకులు ఆశోక్ రత్నకుమారి,సాయి, జయశ్రీ,ప్రసాద్,రాజేష్,సిఐటియూ నాయకులు మంజుందర్,చుండూరు మండల ఎంఈవోలు చలపతిరావు,సలోమన్,పివి పాలెం మండల ఉపాధ్యాయులు,తదితరులు నిరసనకు మద్దతు పలికారు.

## 'లిటిల్ ఫ్లవర్'లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

బాపట్లరూరల్,జనవరి8,ప్రభాతవార్త : బాపట్ల పట్టణంలో ని లిటిల్ ఫ్లవర్ పాఠశాల్లో సంక్రాంతి



సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల్లో ఉదయం నుంచి చిన్నారులల్లో సంక్రాంతి శోభ కనిపించింది.సంప్రదాయ వేషదారణలో చిన్నారులు అలరింపచేశారు.హారిదాసు,గంగిరెద్దుల వేషదారణ,రైతు వేషదారణ వంటి పలు రకాల వేషదారణలతో సంక్రాంతి సంబరాల్లో చిన్నారులు పాల్గొన్నారు. తొలుత బోగి మంటలు,పొంగళ్ళ నివేదన,గొబ్బెమ్మలతో పాఠశాల అవరణంఅ ంతా కోలాహాలంగా మారింది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ అంబటి గిరిధర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ పాఠశాల్లో సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్‌లు అబ్దుల్ కరీం, సుబ్బారావు, సాయిరామ్,మిరియాల సుబ్బారావు,పాఠశాల ఉపాధ్యాయులు,చిన్నారులు,తదితరులు పాల్గొన్నారు.

## 'స్పందన'కు 10 అర్జీలు



పొన్నూరు, జనవరి 8,ప్రభాతవార్త: తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి పది అర్జీలు అందినట్లు తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ చెప్పారు. నిడుబ్రోలుకు చెందిన మేడికొండ అనూష బజాజ్ ఫైనాన్స్‌కు సంబంధించిన పిర్యాదును చేశారు. ములుకుదురుకు చెందిన పి.శివప్రసాద్ విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందని అర్జీ ఇచ్చారు. పొన్నూరు పట్టణానికి చెందిన అన్నవరపు నాగ వెంకటకృష్ణారావు టిడిఆర్ బాండ్ల జారీకి సంబంధించి అర్జీ ఇచ్చారు. పట్టణానికి చెందిన షేక్ బాబి ఇంటి స్థలం కోసం అర్జీ అందజేశారు. ఎం.సత్యానందం ఆరోగ్యానికి సంబంధించిన సమస్యపై అర్జీని అందజేశారు. దొప్పలపూడికి చెందిన ఎస్.సౌజన్య రేషన్‌కార్డు కోసం, వై.శ్రీనివాసరావు ఆదాయ ధృవీకరణ పత్రం కోసం, చింతలపూడికి చెందిన ఆర్.మధులత ఇంటి నివేశన స్థలం కోసం, కసుక్రరుకు చెందిన కె.సువర్ణమమ అడంగల్‌లో పేరు సరిచేసుకొనేందుకు అర్జీ ఇచ్చారు. ఆరెమండ గ్రామానికి చెందిన కె.అంకమ్మరావు విద్యుత్ ప్రమాదాలకు సంబంధించి అర్జీని అందజేశారు. స్పందనలో అందిన అర్జీలను పరిష్కారం కోసం సంబంధిత శాఖాధికారులకు పంపినట్లు తహశీల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, సిడిపిఓ ఎస్.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: సిఐటియు



కొల్లిపర,జనవరి 8 ప్రభాతవార్త: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ మండల అద్యక్షుడు కోటా చంద్రశేఖర్ అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యల సాధన కొరకు చేస్తున్న సమ్మె 28 వ రోజుకు చేరింది.జీవో నెం 2 కాపీని దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్మా ప్రయోగించిన జివో నెం 2 ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. అరుణ,సంతోషకుమారి, పరశురావమ్మ, విశ్రాంతికుమారి ,ఆదిలక్ష్మి,దీప్తి,సునీల,నాగలక్ష్మి,యాస్మిన్,సీతమ్మ,కృష్ణవేణి,భూషణకుమారి,గెడ్డం నిర్మల జ్యోతి, అంగన్‌వాడీ మండల స్థాయి నాయకులు డి.శివపార్వతీ,గుంటూరు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం: వంగా సాంబిరెడ్డి



కొల్లిపర,జనవరి 8 ప్రభాత వార్త: బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని అత్తోటలో టీడీపీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ తిరుగుతూ చంద్రబాబు తీసుకొచ్చిన మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు జిల్లా పరిధిలో ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందన్నారు.దీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం అన్నారు.కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,దాసరి నర్సయ్య,కొఠారు ఆంజనేయులు,యర్రు కృష్ణార్జున, అల్లాభక్షులు,గుమ్మడి సాయి భావన,గుమ్మడి సాయివాణి తదితరులు పాల్గొన్నారు.

## మున్నంగి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కొల్లిపర,జనవరి 8 ప్రభాతవార్త: మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు సంక్రాంతి సంబరాల్గొ పాల్గొని రంగవల్లికలు,హరిదాసు,ముగ్గుల్లో గొబ్బిమ్మలు,భోగిమంటలు వేయటంతో సంక్రాంత్రి విశిష్టతను చాటుకున్నాయి.విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా భోగిమంటలు వేయటంతో సంక్రాంతి సందడి కొట్టచ్చినట్లు కనిపించింది.ముగ్గులు చుట్టూ తిరుగుతూ



చిన్నారులు పాడిన పాటలు,నృత్యాలు,భోగిపళ్ళు పోయటం పలువురును ఆకట్టుకున్నాయి.ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేసారు ప్రధానోపాధ్యాయుడు రాము,ఉపాధ్యాయులు సోమరౌతు లక్ష్మీకమల,వెంకాయమ్మ,శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## 'పోస్టుకార్డు ఓ మధురమైన జ్ఞాపకం'



గుంటూరు కల్చరల్, జనవరి 8,ప్రభాతవార్త : సమాచార వ్యవస్థలో మానవత్వ స్పర్శ ఉత్తరమని ఆకార్డు ముక్క అప్పుడొక అవసరమని,ఎప్పుడూ ఓమధురమైన జ్ఞాపకమని ఆకార్డును కలకాలం బతికేలా చేద్దామని అవగాహన సంస్థ 150సం వత్సరాల చరిత్ర కల్గిన పోస్టుకార్డును ఉపయోగిద్దాం అంటూ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తిచేశారు.స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో పోస్టుకార్డును ఉపయోగిద్దాం అంటూ ఓ ప్రత్యేక కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో రచయిత,సినీడైరెక్టర్ కనగాల జయకుమార్ మాట్లాడుతూ అనేక బంధాలను ముడివేసే దారం ఉత్తరమని,ఉత్తరం చూసినా,చదివినా ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఆనందాలు,సంతోషాలు గుర్తుకొస్తాయన్నారు.న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ పోస్టుకార్డుకు పెద్దచరిత్ర ఉందని ఒకప్పుడు క్షేమసమాచారం తెలుసుకోవడానికి పోస్టుకార్డు ప్రధాన ఆధారమన్నారు.కార్యక్రమంలో ఇంజనీర్ సదాశివమ్,చంద్రయ్య,గుమ్మడి వినోద్‌కుమార్,గుమ్మడి టోని వసంత్,గుమ్మడి అక్సాబేగం,మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పరిశోధన పత్రం అవార్డు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 8,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ చరిత్ర 46వ వార్షికసమావేశాలు విశాఖపట్నంలోని డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో ఈనెల 6,7తేదీల్లో



జరిగాయి.దక్షిణ భారతదేశం నుండి 170మంది చరిత్రకారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో గత ఏడాది కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన 45వ వార్షిక సమావేశంలో సమర్పించిన పరిశోధనా పత్రాల్లో ఉత్తమ పరిశోధనలకు ఇచ్చిన నగదు పురస్కారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం చరిత్ర పురావస్తు విభాగానికి చెందిన అధ్యాపకురాలు డాక్టర్ షేక్ రమీబేగం పొందారు.ఆమె సమర్పించిన పరిశోధన పత్రం "జైన మాన్యుమెంట్స్ ఇన్ కడప డిస్ట్రిక్ట్"కు లభించింది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అభినందనలు తెలియజేశారు.రానున్న రోజుల్లో ఇంకా ఉత్తమమైన పరిశోధనలు చేయాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ ఈ.వి.పద్మజ,ప్రొఫెసర్ మురళీమోహన్,తదితరులు రమీబేగం కు అభినందనలు తెలిపారు.

## సుమేధాలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

గుంటూరు విద్య,జనవరి 8,ప్రభాతవార్త : స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు.భోగి మంటలతో ప్రారంభ సంబరాలు



విద్యార్థినుల అందమైన రంగవల్లులు,ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు,సంక్రాంతి లక్ష్మి అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి.చిన్నారులు సాంప్రదాయ వస్త్ర దారణతో భోగిపళ్ళు వేడుకలో పాల్గొన్నారు.అనంతరం హరిదాసు కీర్తనలు,గంగిరెద్దు విన్యాసాలు, పిల్లలను ఎంతో ఆకర్షితులను చేశాయి.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ఉమ్మడి కుటుంబ పల్లెటూరి వాతావరణం ప్రతి విద్యార్థికి తెలియజేయడం కోసమే స్కూల్లో ఈ సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేశామన్నారు.సంక్రాంతి సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి దాఖలాల్లేవు: డాక్టర్ రామచంద్రారెడ్డి



మాచర్ల, జనవరి 8 ప్రభాతవార్తః నాలుగుసార్లు ఎమ్మెల్యే గెలిపించిన శాసనసభ్యుడు నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని, తనకు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపుతానని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అలుగురాజుపల్లి, హస్నాబాద్‌తండా, కొప్పునూరు, బెల్లంకొండవారిపాలెం, సుబ్బారెడ్డిపాలెం, నాగులవరం, చింతలతండా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ ఇచ్చిన గ్యారంటీలను వివరించారు. తాము అధికారంలోకి వస్తే గ్యారంటీలన్నీ అమలు చేస్తామని చెప్పారు. మండల అధ్యక్షుడు గాదె పుల్లారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు వంగపాటి నాగరాజు, కాజీనాయక్, రామారావు, నాసర్‌వలి, బాజీ, కొమ్ము కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ డైరీ ఆవిష్కరణ



మాచర్ల, జనవరి 8 ప్రభాతవార్తః పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో సోమవారం పెన్షనర్స్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నందా నరసింహయ్య మాట్లాడుతూ పెన్షనర్లు జనవరి, ఫిబ్రవరి నెలల్లో లైఫ్ సర్టిఫికెట్లను ట్రెజరీ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ రామకృష్ణారావు, గాలీబు, అంజయ్య, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షునిగా గాంధీ యాదవ్



గురజాల, జనవరి 8ః అఖిత భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షునిగా సిద్ధారపు గాంధీ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంకళరావు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా గాంధీ యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్రాన్ని నిలువునా కూల్చేసిన సిఎం జగన్: 'యరపతినేని'

గురజాల, జనవరి 8ః ప్రజావేదికతో మొదలుపెట్టి రాష్ట్రాన్నే జగన్‌మోహన్‌రెడ్డి కూల్చేశారని, కోట్లాది మంది ప్రజలు ఇంతగా నష్టపోయిన సందర్భం దేశంలో మరెక్కడా లేదని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రాన్ని కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో, రైతు ఆత్మహత్యల్లో మూడోస్థానంలో ఉంచారని మండిపడ్డారు. అన్నదాతకు బతుకే లేకుండా చేశారన్నారు.



రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్‌ను నాశనం చేశారన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశారన్నారు. కాంట్రాక్టర్లు రాష్ట్రాన్ని బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం సిగ్గు చేటన్నారు. జగన్ పాలనలో యువత ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్నారన్నారు. పన్నుల బాదుడుతో రాష్ట్ర ప్రజల రక్తాన్ని పీల్చుతూ ఉద్ధరిస్తున్నా అని చెప్పుకుంటున్న మాయగాడు జగన్ అని విమర్శించారు. ఎన్నో సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ ప్రభుత్వాన్ని మూడు నెలల్లో ప్రజలు రద్దు చేయబోతున్నారన్నారు. ఈ ఐదేళ్లలో ఒక్కో కుటుంబంపై రూ. 6 లక్షల దాకా భారం మోపారన్నారు. టీడీపీ అభివృద్ధి పనులను తాము చేసినట్టుగా జగన్ చెప్పుకుంటున్నారన్నారు. ఒక్క ఛాన్సు అంటూ ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చారు.. విశ్వసనీయత తనతోనే పుట్టిందని చెప్పుకున్నారు.. మద్యపానం అని మహిళలను నమ్మించి సొంత బ్రాండ్లు తెచ్చి అమ్మాడన్నారు. తండ్రి హత్యపై పోరాడుతున్న చెల్లిపేనే కేసు పెట్టాడు.. సొంత చెల్లికి ఆస్థిలో వాటా రాకుండా తరిమేశారని అన్నారు. మన రాష్ట్రానికి హైదరాబాద్ వంటి ఓ నగరం ఉండాలని, అప్పుడే ఆదాయం, ఉపాధి సమకూరుతుందన్నారు. జగన్ పని ఐపోయిందని, వైసీపీ 95 శాతం ప్రజల మద్దతు కోల్పోయిందని సర్వేలు చెబుతున్నాయన్నారు. ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. జగన్ 175 మందిని మార్చినా వైసీపీ తలరాతను ఎవరూ మార్చలేరని అన్నారు.

## పెదకొదమగుండ్లలో అయోధ్య శ్రీరాములు వారి శోభాయాత్ర

కారంపూడి, జనవరి 8 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామంలో అయోధ్య శ్రీరాములు వారి శోభాయాత్ర నిర్వహించారు. పూజారి గుదిమెళ్ల శ్రీమన్నారాయణాచార్యులు పూజ చేసి మంగళవాద్యాలతో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు, కరపత్రాలు, రాములవారి చిత్రపటంతో ఊరేగింపుగా గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి మహిళలు శ్రీరాముల వారి చిత్రపటానికి వారు పోసి కొబ్బరికాయలు కొట్టి భజన నామ సంకీర్తనలతో గ్రామం మొత్తం సందడి చేశారు. కార్యక్రమంలో గంగిశెట్టి వెంకటేశ్వర్లు, కర్రెడ్ల శ్రీనివాసరావు, దేవనబోయిన రామకృష్ణ, యర్రబల్లి కాశీ విశ్వనాథం, గంటా వెంకటేశ్వరరెడ్డి, కర్రెడ్ల



వెంకటేశ్వరరావు, మేకపోతు నారాయణరెడ్డి, శిరసనగండ్ల వర్మ, కోలాట బృందం, మహిళా భక్తులు, భక్తులు పాల్గొన్నారు. గురజాల ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ ఎల్ పుల్లారావు, కారంపూడి అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు, సభ్యులు భవిరిశెట్టి రామారావు, శెట్టి హనుమంతరావు, ఆత్మకూరి సాంబశివరావు, సన్నిధి జగన్మోహనరావు, గుండా ఉమామహేశ్వరరావు, గుండా నరసింహారావు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.


## 'బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ' ప్రచారం



కారంపూడి, జనవరి 8 ప్రభాతవార్త: మాచర్ల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు శనివారం కారంపూడి మండలంలోని ఇనుపరాజుపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు తెదేపా మేనిఫెస్టోని వివరించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తుల పంపిణీ

కారంపూడి, జనవరి 8 ప్రభాతవార్త: మండలంలోని ఒప్పిచర్ల ఎస్సీ కాలనీ క్రీస్తు సంఘము 20వ వార్షికోత్సవం సందర్భంగా పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతు వులైన 25 మందికి



సోమవారం మాచర్ల ఏరియా డైరెక్టర్ మాచర్ల ప్రకాశ్‌బాబు చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. అలాగే 20 మందికి ఒక్కొక్కరికి రూ.200 పింఛన్ అందజేశారు. గత 19 ఏళ్లుగా ప్రతినెలా పింఛను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంఘ సేవకులు దేగల రత్నం మాస్టారు, బేతపూడి దీనకుమారి, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కుడి కాలువకు నీటి విడుదల: జలవనరుల శాఖ ఎస్ఈ వరలక్ష్మి

కారంపూడి, జనవరి 8 ప్రభాతవార్త: తాగునీటి అవసరాల కోసం సాగర్ కుడి కాలువకు నీటిని విడుదల చేసినట్లు జలవనరుల శాఖ ఎస్ఈ వరలక్ష్మి సోమవారం తెలిపారు. కృష్ణా బోర్డు ఆదేశాల మేరకు సారగ్ కుడి కాలువ నుండి ప్రకాశం జిల్లా వరకు 11 రోజులపాటు 5 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సాగర్ జలాలను వృథా చేయవద్దని నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని అన్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 522.7 అడుగులు మాత్రమే నీటి నిల్వ ఉందన్నారు. ప్రకాశం జిల్లా వరకు వెళ్లే నీటిని పొలాలకు మళ్లించకుండా కుంటలు, చెరువులు నింపుకొని అవసరాలకు ఉపయోగించుకోవాలని ఎస్ఈ వరలక్ష్మి తెలిపారు.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.11,81,708

దుర్గి, జనవరి 8, ప్రభాతవార్త : అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి హుండీ ఆదాయం రూ.11,81,708 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు.



గత 39 రోజులుగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీలను లెక్కించగా ఈ ఆదాయం సమకూరిందన్నారు. కారంపూడి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి పప్పుల కృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిపిన హుండి లెక్కింపులలో కరాలపాడు సుబ్బారావు, కలవల వెంకటేశ్వర్లు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ

మంగళగిరి, జనవరి 7,ప్రభాతవార్త : నిస్సహాయ స్థితిలో ఉన్న ఇద్దరు మహిళలకు బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



చేశారు.పాతమంగళగిరి రత్నాల చెరువుకు చెందిన గోలి రవి అనే స్వర్ణకారుడు అనారోగ్య కారణాల వల్ల రెండు కిడ్నీలు ఫెయిలై గతనెల రోజుల క్రితం ఆకస్మిక మరణం చెందాడు.మగ దిక్కులేక కనీసం కుటుంబం కూడా గడిచే అవకాశం లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న పారేపల్లి మహేష్,విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ స్వాతిగౌడ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించారు.కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం నాయకులు హాజరై ఆ కుటుంబానికి మేమున్నామంటూ భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ఆలా శివాజీ యాదవ్,మంద్రు సత్యనారాయణ,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కాట్రు ధనుంజయ,దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాదు నాగదుర్గ మాదు వెంకటేశ్వరరావు మంగళగిరి పట్టణ మహిళా అధ్యక్షురాలు జి.జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై మెడికల్ కళాశాల్లో ముగిసిన ఉచిత క్రికెట్ శిక్షణ

మంగళగిరి, జనవరి 7,ప్రభాతవార్త : చెన్నైలోని హిందూస్థాన్ యూనివర్సిటీలో ఈనెల 10వ తేదిన జరగబోయే సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ టీమ్



కొరకు ఎనా న్నరై మెడికల్ కాలేజి గ్రౌండ్‌లో రెండు రోజులపాటు ఉచిత కోచింగ్ క్యాంప్ నిర్వహించారు. శిక్షణ పూర్తిచేసుకున్న టీమ్ సభ్యులకు ఎన్నారై మెడికల్ కళాశాల ప్రతినిధులు శుభాభినందనలు తెలిపారు.కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ,ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రభోధ్,పిడి గురునాథం,క్రికెట్ టీమ్‌లోని వివిధ వైద్య,డెంటల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ కార్యాలయం వద్ద భాజపా ధర్నా

మంగళగిరి, జనవరి 7,ప్రభాతవార్త : విచ్చలవిడిగా పట్టణంలో తిరుగుతున్న కుక్కలు,ఆవుల వలన ప్రజలకు ఇబ్బంది కలిగించడాన్ని నిరసిస్తూ బిజేపి ఆధ్వర్యంలో కారొ ్పరేషన్ కార్యాలయం వద్ద



సోమవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బిజేపి నాయకుల పి.ప్రసాద్,శ్రీనివా సరావు,టి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్ జగ్గారపు శ్రీనివాసరావు,అమ్మయ్య చౌదరి,కొక్కిరాల యశోధ కృష్ణ,కాంద్రు భానుకిషోర్,దానబోయిన శివాజీ,టంకశాల ఈశ్వర్‌నాయుడు,మారెళ్ళ సాంబశివరావు, మొండి వీరబాబు,పంచల మధుసూదన్,బొక్క నరసింహారావు,అందె సత్యనారాయణ,మీసాల ఉమా,రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని ఆలయం మార్గంలో కార్లు,ఆటోలను అనుమతించాలి

### --వైసీపీ ఇన్‌చార్జ్ చిరంజీవి

మంగళగిరి, జనవరి 7,ప్రభాతవార్త : నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గాలిగోపురం వైపునుండి కార్లు,ఆటోలు రాకపోకలు సాగించేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,వైసిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి ఆలయ ఈవో రామకోటిరెడ్డిని కోరారు.ఈ మేరకు సోమవారం ఆలయ పరిసరాల్లో వారు పర్యటించారు.ఆలయం



నలుదిక్కులా ఏర్పాటు చేసిన గడ్డర్లను తొలగించాలని తెలిపారు.గాలిగోపురం భద్రతకు ఏ విధమైన ముప్పులేకుండా ఉండేలా వాహనాలను అనుమతించాలని ఆలయం చుట్టు మాఢవీధుల అభివృద్ధిలో భాగంగా సగభాగం మూసివేసి మిగిలిన రహదారి సగభాగంలో వాహనాలను అనుమతించాలని సూచించారు.సగభాగం భారీ కేడ్లు ఏర్పాటుచేయాలని నగరపాలకసంస్థ అధికారులకు లెటర్ రాసా ్తనని ఈవో రామకోటి రెడ్డి తెలిపారు.ఆలయం చుట్టూ గడ్డలను తొలగించి కార్లు,ఆటోల రాకపోకలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.నృసింహుని ఆలయం వైపుగా కార్లు ఆటోలను నిషేదించడం వలన భాగవతులు వారి వీధిలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఏర్పడింది.రాకపోకల నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితుల్లో ఆలయం వైపు నుండి కార్లు,ఆటోలను అనుమతిస్తే వాహనదారులకు సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

## మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేత

తాడేపల్లి, జనవరి 7,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహాకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంగళగిరి టిడిపి కార్యాలయం ఎ మ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా



అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆధ్వర్యంలో మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీచేశారు. 38వ బ్యాచ్‌లో 60రోజులపాటు శిక్షణ పొందిన 60మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీచేశారు. కుట్టు మిషను అందుకున్న లబ్దిదారులు నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికారప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ ఇంటి దగ్గరే ఉండి పని చేసుకునే విధంగా మహిళల జీవనోపాధికి నారా లోకేష్ స్త్రీశక్తి ద్వారా ఆసరా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,ఆకుల జయసత్య,కేసంనేని శ్రీఅనిత,మంచికలపూడి వైష్ణవి,తోట భూలక్ష్మీ,ఎం. పద్మావతి,వి.స్వరూప,కె.అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో విశిష్ట పురస్కారం

గుంటూరు విద్య, జనవరి 8,ప్రభాతవార్త : గుంటూరు నగరవాసి పూర్వ జిల్లా గవర్నర్,ఫాస్ట్ పిడిజి ఫోరం ఛైర్మన్ ఆంధ్ర తెలంగాణ,లయన్ నూతలపాటి వీరప్రకాశరావు సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా విశేష సత్కారాన్ని అందుకున్నారు.రాజమండ్రిలో జరుగుతున్న 2వ అంతర్జాతీయ తెలుగు



మహాసభలు లో విశిష్ట సేవా పురస్కారం గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస సిహెచ్ మానవేంద్రరాయ్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు వీరప్రకాశరావును అభినందించారు.

## ప్రభుత్వ భూములను కాపాడుతాం

### బోర్డులు ఏర్పాటు చేస్తాం: ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి

కారంపూడి, జనవరి 8 ప్రభాతవార్త: ప్రభుత్వ భూములను కాపాడి ఆక్రమణలకు గురి కాకుండా చూస్తామని ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి

**'వార్త' ప్రభావం**



అన్నారు. సోమవారం మండలంలోని గాదెవారిపల్లె ప్రభుత్వ పాఠశాలను కూల్చివేత, స్థలం కబ్జాకు యత్నం అనే వార్తపత్రికలో కథనానికి అధికారులు స్పందించారు. పాఠశాలను కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలం 12 సెంట్లు ఉందని గతంలో దాతల సహకారంతో పాఠశాల నిర్మించారని ఎంపీడీఓ తెలిఏపారు. ప్రస్తుతం స్థలంలో ఓ వ్యక్తి ఆక్రమించి నిర్మాణం చేపట్టాడని కొందరు వ్యక్తులు కబ్జాకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. స్థలంలో బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వభూమిని గుర్తిస్తామన్నారు. ఆక్రమణదారులు తక్షణమే తొలగించాలని ఆదేశించినట్లు తెలిపారు. గ్రామంలోనే మరో వ్యక్తి వైఎస్సార్ దిమ్మెను ధ్వంసం చేసి 6 సెంట్ల ప్రభుత్వ భూమి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. సుంకర యాకోబుగా గుర్తించామని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా చూస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే సహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కసిన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గాదెవారిపల్లెలో 25 మందిపై బైండోవర్

### సొంత పూచీకత్తుపై విడుదల

కారంపూడి, జనవరి 8 ప్రభాతవార్త: రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారు. గాదెవారిపల్లె గ్రామానికి చెందిన ఉలవల నాగేశ్వరరావు, బొల్లా శ్రీనివాసరావు, కూనిశెట్టి సైదారెడ్డి, గురజాల రామారావు, ఆశం నరసింహారెడ్డి, పాశం సైదారెడ్డి, ఆరికట్ల చెన్నయ్య, మాదాసు సైదయ్య, పసుపులేటి ఆంజనేయులు, మొగర్తల అంకమ, విప్పర్ల నరసింహారావు, తదితరులను పోలీసులు సోమవారం డిప్యూటీ తహశీల్దారు కీర్తిసుధా స్రవంతి వద్ద హాజరుపరిచారు. వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. గ్రామాల్లో ఎలాంటి వివాదాలకు వెళ్లవద్దని ఎన్నికల దృష్ట్యా గొడవలకు దూరంగా ఉండాలన్నారు.

## పార్టీలకుఅతీతంగా సంక్షేమ పథకాలు అందించింది జగనన్న ప్రభుత్వమే : ఎమ్మెల్యే పిఆర్కే

దుర్గి, జనవరి 8, ప్రభాతవార్త : పార్టీలకు, కులమతాలకు, వర్గాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తుంది జగన్ ప్రభుత్వమేనని మాచర్ల శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం దుర్గి మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద జరిగిన వైయస్ఆర్ పింఛన్ల పెంపు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గతంలో చంద్రబాబునాయుడు మోసాలను నమ్మి చాలా కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, నిజాయితి గల నాయకుడ్ని ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూటికినూరుశాతం అమలు చేసిన ప్రభుత ్వం జగన్‌మోహన్‌రెడ్డి



ప్రభుత్వమేనన్నారు. దుర్గి మండలంలో 6948 మందికి 124కోట్ల 53లక్షలు ఇప్పటివరకు అందించిన ఘనత వైయస్ఆర్‌సిపి ప్రభుత్వమేదేనన్నారు. అదేవిధంగా వివిధ పథకాల ద్వారా రూ.293కోట్ల 81లక్షలు అందించటం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఏ ఒక్క పనికూడా చేయకుండా మోసపు మాటలతో మభ్య పెట్టారన్నారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందంటేనే తిరిగి తమను ఆశీర్వాదించాలనా న్నరు. గతంలో ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ కార్డుల స్థానంలో నూతనంగా రూ.25లక్షలకు పెరిగిన ఆర్యోశ్రీ కార్డులను పంపిణీ చేశారు. తిర ఎమల తిరుపతి దేవస్థానం నుండి నెహ్రునగర్‌తండాలోని దేవాలయ నిర్మాణానికి మంజూరైన రూ.10లక్షల చెక్కును అందచేశారు. దుర్గికి వచ్చిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని భారీ ఎత్తులో స్వాగతం పలుకుతూ సభాస్థలికి తీసుకొచ్చి ఘన సత్కారం చేశారు. సమావేశానికి ముందు వైయస్‌రాజశేఖరరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, మార్కెట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, వైసిపి నాయకులు కటకం చిన్నవెంకటయ్య, ఎగటీల బుచ్చిబాబు, ఉన్న వెంకటేశ్వర్లు(పెద్దబ్బాయి), మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఊరుబండి ఏగయ్య, సొసైటీ అధ్యక్షులు కటకం రామారావు, గుండాల వెంకట్రామయ్య, గంగవరపు వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ రాయపాటి మాణిక్యం, గొంది నాసరయ్య, అడిగొప్పల చిన్నబ్బాయి, హుస్సేన్, రమేష్, కొత్తా వెంకటేశ్వర్లు, దేవం శ్రీనివాసరెడి , అంజిరెడ్డి, వెంకటరెడ్డి, కొండలు, నాగేశ్వరరావు, సుబ్రమణ్యం, శ్రీనివాసరెడ్డి, కోమటినాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం



దుర్గి, జనవరి 8, ప్రభాతవార్త : నిదానంపాడు అటవీప్రాంతంలోని పంట పొలంలో గుర్తు తెలియని మృతదేహాన్ని సోమవారం గుర్తించారు. మృతుడికి 35-40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన తెల్లని చుక్కల గల నల్లని షర్టుని ధరించివున్న యువకునిశవం పంట పొలంలో పడివుండటాన్ని పొలం పనులకు వెళ్ళినవారు గుర్తించి దుర్గి ఎస్సై శివకు సమాచారాన్ని అందించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై పరిశీలించి గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫోటోలోని వ్యక్తిని గుర్తిస్తే 9440796242 నెంబరుకు తెలియపరిచాలన్నారు.

## పేకాటస్థావరంపై దాడి: రూ.8వేలు స్వాధీనం

దుర్గి, జనవరి 8, ప్రభాతవార్త : పేకాటస్థావరంపై దుర్గి ఎస్సై శివ దాడి చేశారు. అడిగొప్పల పరుపుల ఫ్యాక్టరీ సమీపంలోని పేకాటాడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సై శివ సిబ్బందితో దాడి చేశారు. నలుగురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.8వేలను స్వాధీనం చేసుకున్నారు.

## 50లీటర్ల నాటుసారా స్వాధీనం

దుర్గి, జనవరి 8, ప్రభాతవార్త : ఆత్మకూరులో 50లీటర్ల నాటుసారాను దుర్గి ఎస్సై శివ స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన కుప్పాల వెంగళరెడ్డి గృహంపై ఎస్సై శివ సిబ్బందితో దాడి చేసి 50లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు వెంగళరెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దుకాణంలో చోరీకి యత్నం

దుర్గి, జనవరి 8, ప్రభాతవార్త : దుర్గిలోని చిల్లర సరుకుల దుకాణాలలో ఆదివారం రాత్రి చోరీ యత్నం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు మెయిన్ బజారులోని చిల్లర దుకాణం తాళాలను పగలకొట్టి దుకాణంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. అక్కడ సాధ్యం కాకపోవటంతో హైస్కూల్ ఎదురుగా వున్న దుకాణం షట్టర్ తాళాన్ని ఇనుపరాడ్డుతో పగలకొట్టేందుకు ప్రయత్నిస్తుండగా మనుషుల వినికిడిని గుర్తించి పారిపోయారు. ఈ చోరీకి ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. మెయిన్ బజారులోని దుకాణాలలోనే ఇలా చోరీలకు పాల్పడటంపై ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## లెక్చరర్స్‌కు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని వినతి

తాడేపల్లి,జనవరి 8,ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కళాశాలల్లో పనిచేసే పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజనిని కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కాలేజేస్‌లలో పనిచేసే లెక్చరర్స్‌కు మినిమం టైమ్ స్కేల్



అమలుచేస్తానని ఇచ్చిన హామీని త్వరగా జివో ఇచ్చి మా అందరికీ న్యాయం చేయాలని కోరారు.దానికి వారు సానుకూలంగా స్పందించి త్వరలో ఎయిడెడ్ కాలేజీల్లో పనిచేసే పార్ట్‌టైమ్ లెక చ్ఛరర్ ్స అందరికి కూడా మినిమం టైమ్ స్కేల్ వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కాలేజేస్ పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలగా జోషి,రాష్ట్ర కార్యదర్శి పి.సంజీవ రావు,రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ డి.అంబేడ్కర్,రాష్ట్ర కోశాధికారి టి.ప్రేమ్‌కుమార్,ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి కట్టుబడిన ఎన్డీయే






## వికసిత్ సంకల్ప్‌యాత్రలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 8:** తమ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల అభ్యున్నతికి కట్టుబడి ఉందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఛత్తీస్ ఘర్‌కుచెందిన ఒక మహిళకు ప్రభుత్వ పథకాలపై ఉన్న అవగాహనను ప్రశంసించారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లబ్ధిదారులతో వర్చువల్‌గా ముఖాముఖి నిర్వహించినమోడీ గిరిజన ప్రాంతాల్లో ప్రజల జీవనాభ్యుదాయానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్రమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, స్థానికప్రజాప్రతినిదులు సైతం పాల్గొన్న ఈ కార్యక్రమంలో మోడీ గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై ఉన్న అవగాహనను ప్రశంసించారు. రాష్ట్రంలోని కాంకర్‌నుంచి పాల్గొన్న భూమిక భూరాయా మాట్లాడుతూ తాను మొత్తం 29 వన్‌ధన్‌గ్రూప్‌లలో ఒక గ్రూప్‌కు సెక్రటరీగా ఉన్నానని, వివిధప్రభుత్వ పథకాలు వినియోగించుకోగలిగానని, ఉజ్వల గ్యాస్,జల్‌జీవన్, ఎంఎన్‌రేగా కార్డు, రేషన్‌కార్డు, పిఎం కిసాన్‌వంటివి సాధించుకోగలిగానని చెప్పడంతో ప్రధాని అచ్చెరువొందారు. అలాగే వీరితో రేషన్ సకాలంలో అందుతున్నదీ లేనదీ కూడా విచారించారు.

ప్రభుత్వపథకాలపట్ల ఇంతపరిజ్ఞానం ఎలా వచ్చిందని ప్రశ్నించిన మోడీతో ఆమె తన కుటుంబ సభ్యులు, తల్లితండ్రులు సహకారంతో అవగాహన పెంచుకున్నట్లు తెలిపారు. తన తమ్ముడు ఇపుడు కళాశాలలో చదువుతున్నాడని, తమ గ్రామంలోని పిల్లల్ని కూడా చదివించాలని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వన్‌ధన్‌గ్రూప్‌లో తయారువుతున్న ఉత్పత్తులు మార్కెట్‌లో కిలో 700కి విక్రయిస్తున్నట్లు తెలిపింది.

తరచూ మత్తుకోసం వినియోగించే మహ్వానున సరైన పద్ధతిలో తయారుచేయడాన్ని మోడీ అభినందించారు. వన్‌ధన్‌కేంద్రాలద్వారా గిరిజనులకు లబ్ధిజరుగుతున్నదనడానికి భూమికే ప్రత్యక్ష నిదర్శనమని ఈసందర్భంగా మోడీ తెలిపారు. భగ్వాన్ బిర్సాముండా జయంతిరోజున పిఎం జన్‌మాన్‌యోజనను ప్రారంభించామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని నందానయలనుంచి సయిద్ ఖ్వాజా మొహియుద్దీన్‌తో కూడా మాట్లాడారు.

102 సంవత్సరాలుగా నడుస్తున్న సహకార గ్రూప్‌లో ఆయన సభ్యుడిగా కొనసాగుతున్నారు. తాను పనిచేస్తున్న గ్రూప్‌నకు నాబార్డు మూడు కోట్ల రూపాయల రుణం గోదాము వ్యవస్థకు ఇచ్చేందుకు అంగీకరించిందన్నారు. ఈ మొత్తంతో ఐదు గోదాములు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వందేళ్లుగా గ్రామంలోని రైతులు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి కొనసాగడం సంతోష కరమని మోడీ వారిని ప్రశంసించారు. ఎరువులు వినియోగం తగించాలని, సేంద్రీయ పద్ధతుల్లో సాగు పెంచాలనికోరారు. యూరియా, నానో యూరియాను కూడా వినియోగించుకోవచ్చని, నానో యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో అక్కడ వినియోగించాలని సూచించారు.మిజోరామ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలనుంచి కూడా పలువురు లబ్ధిదారులు ఈసందర్భంగా మోడీతో ముఖాముఖి ముచ్చటించారు. గత ఏడాది నవంబరు 15న ప్రారంభించినప్పటినుంచి వికసిత్ సంకల్ప్‌యాత్రవరంగా మోడీ దేశవ్యాప్తంగా పలువురు లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.



# మళ్లీ జాబిల్లిపైకి అమెరికా ల్యాండర్

**వాషింగ్టన్,జనవరి 8:** దాదాపు 50ఏళ్ల తర్వాత అగ్రరాజ్యం అమెరికా మరోసారి జాబిల్లిపైకి ల్యాండర్‌ను పంపించింది. వచ్చే నెలాఖర్లో ఇది చంద్రుడిపై అడుగు పెట్టనుందని తెలుస్తోంది. ఈ ఏడాది చివర్లో నాసా..అర్టెమిస్-2 ప్రయోగం చేపట్టనుంది. సన్నాహాల్లో భాగంగా మరో కీలక మిషన్‌ను నిర్వహించింది. సోమవారం.. లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. జాబిల్లిపైకి అగ్రరాజ్యం ల్యాండర్‌ను పంపించడం దాదాపు 50 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే. ఈ ల్యాండర్‌ను ఓ ప్రైవేట కంపెనీ అభివృద్ధి చేయడం విశేషం.ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీస్ సంస్థ రూపొందించిన పెరిగ్రీన్ ల్యాండర్‌ను నేడు విజయవంతంగా ప్రయోగించారు. ఫ్లోరిడాలోని ప్రయోగ కేంద్రం నుంచి యునైటెడ్ లాంచ్ అలయన్స్‌కు చెందిన 'వల్కన్' రాకెట్ ఈ ల్యాండర్‌ను తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. అన్ని సజావుగా జరిగితే.. ఫిబ్రవరి 23న ఇది జాబిల్లి ఉపరితలంపై దిగనుంది. అంతరిక్ష రేసులో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేదిశగా నాసా కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే సొంతంగా లూనార్ ల్యాండర్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఇటీవల రెండు కంపెనీలకు కాంట్రాక్టు ఇచ్చింది.పెరిగ్రీన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు ఆస్ట్రోబోటిక్‌తో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది.1969లో అపోలో 11 రాకెట్‌లో వెళ్లిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బుజ్ ఆల్డ్రింగ్, బుజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్ జాబిల్లికిపై అడుగుపెట్టారు. ఆ తర్వాత 1972 వరకు ఆరు సార్లు మానవసహిత జాబిల్లి యాత్రలు, పలు సార్లు మెషిన్ ల్యాండర్లను నాసా పంపించింది. ఈ ఏడాది చివర్లో అర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించింది. ఈ ఏడాది చివర్లో అర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించేందుకు సన్నాహాలు చేస్తోంది.

తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ పలు సైంటిఫిక్ పరికరాలను మోసుకెళ్లింది. జాబిల్లి ఉపరితలంపై ఇవి అధ్యయనం చేసి సమాచారాన్ని నాసాకు పంపించనున్నాయి. ఆర్టెమిస్-2 మిషన్‌కు ఇది కీలకం కానుంది.చంద్రుడిపై అడుగుపెట్టే తొలి ప్రవేటు కంపెనీగా అవతరించాలని ఆస్ట్రోబోటిక్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అంతకంటే ముందుగానే మరో కంపెనీ త్వరలోనే ల్యాండర్ ప్రయోగాన్ని చేపట్టనుంది. దీన్ని చంద్రుడిపైకి నేరుగా వెళ్లే మార్గంలో పంపించనున్నారు. తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్‌ను వచ్చే నెల ఆరంభంలో స్పేస్‌ఎక్స్ రాకెట్ తీసుకెళ్లనుంది. వారం రోజుల్లోనే చంద్రుడిపైకి అడుగుపెట్టేలా దీన్ని ప్రయోగించనున్నారు. చంద్రయాన్-3 ప్రయోగంతో జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్ట తొలిదేశంగా భారత్ అవతరించిన విషయం తెలిసిందే. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగానూ నిలిచింది. అంతకు ముందు అమెరికా, రష్యా, చైనా ఈ ఘనత సాధించాయి.



## ఖైబర్ ఫఖ్తుంక్వాలో పోలీస్ వ్యాన్‌పై బాంబుదాడి

### ఐదుగురు పోలీసులు దుర్మరణం

**ఇస్లామాబాద్, జనవరి 8:** పాకిస్థాన్ ఖైబర్ ఫఖ్తుంక్వాలో సోమవారం భారీ పేలుడు జరిగింది. ఘటనలో ఐదుగురు పోలీసులు దుర్మరణం చెందారు. మరో 20 మందికిపైగా గాయపడినట్లు సమాచారం. పోలీసులే లక్ష్యంగా ఈ దాడి జరిగింది. బజౌర్ జిల్లాలో పోలియో వ్యతిరేక కార్యక్రమానికి బందోబస్తు కోసం ట్రక్కులో తరలిస్తుండగా ఈ దాడి ఘటన చోటుచేసుకున్నది. ఐఇడితో పేలుడు జరపగా.. ఐదుగురు పోలీసులు మృతి చెందారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. దాడి జరిగిన సంఘటనా స్థలం బజౌర్‌లోని మాముండ్ ప్రాంతం. ఈ ప్రాంతం అఫ్ఘానిస్తాన్ సరిహద్దును ఆనుకొని ఉంది.

# హైకమిషనర్లతో భారత్, మాల్దీవులు సంప్రదింపులు



## రాజుకుంటున్న వివాదం.. భారత్ సార్వభౌమత్వంపై దాడిగా ప్రకటన

## బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలన్న లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్

**న్యూఢిల్లీ, జనవరి 8:** భారత ప్రధాని నరేంద్రమోడీ లక్షద్వీప్ పర్యటనలపై మాల్దీవులకు చెందిన ముగ్గురు మంత్రులు చేసిన అసందర్భ వ్యాఖ్యలపై దుమారం రేగింది. భారతరాయబారిని మాల్దీవుల ప్రభుత్వం సంప్రదింపులకు పిలిస్తే భారత విదేశాంగశాఖ ఇక్కడి మాల్దీవుల రాయబారిని సంజాయిషీకోరింది. తమ ప్రభుత్వ నిరసనను వ్యక్తంచేసింది. ఇప్పటికే మాల్దీవుల ప్రభుత్వం ముగ్గురు డిప్యూటీ మంత్రులను సస్పెండ్‌చేసినా ఈ నిరసనలు ఆగలేదు. ఈజ్‌మైట్రిప్ అయితే మాల్దీవులకు తమ టికెట్ల బుకింగ్‌ను నిలిపివేసింది. అనేకమంది పర్యాటకులుకూడా భారత్‌నుంచి మాల్దీవులకు వెళ్లడం మానుకున్నారు. చలనచిత్రాల షూటింగ్‌లు కూడా నిలిచిపోయేపరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా పర్యాటక ఆదాయమే కీలకవనరుగా ఉన్న మాల్దీవుల ప్రభుత్వానికి భారత్‌నిర్ణయం షాక్ ఇచ్చింది. సాలీనా మూడులక్షలమందికి తగ్గకుండా మాల్దీవులకు భారత్‌నుంచి పర్యాటకులు వెళుతుంటారు. ఇక లక్షద్వీప్‌ల అడ్మినిస్ట్రేటర్ అయితే మాల్దీవుల మంత్రుల తరహా ధోరణులను ఎప్పటికీ భారత్ అంగీకరించదని ప్రఫుల్‌ఖోడా పటేల్‌పేరొనకన్నారు. ఇలాంటి అవమానకర వ్యాఖ్యలు భారత్‌పై ఎప్పటికీ అనుమతించబోమని, దేశం మొత్తం ప్రధాని నరేంద్రమోడీ వెంట నడుస్తున్నదని పేర్కొన్నారు. మాల్దీవుల ప్రభుత్వం ఈ వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేసారు. మా విలువలు ప్రత్యేకమని, భారతీయులు అపరిశుభ్రంగా ఉంటారనిచెప్పడం దేశానికే అవమానకరమని, పరిశుభ్రత అనేది భారత్‌నుంచే ప్రపంచదేశాలకు వ్యాపించిందని ఆయన గుర్తుచేసారు. బాలివుడ్‌నటులు, క్రికెటర్లుసైతం మాల్దీవుల మంత్రుల వైఖరిని తీవ్రంగా ఖండించారు. మాల్దీవులనుంచి ఎవరు తమ వద్దకు వచ్చినా గౌరవంగా స్వాగతిస్తామని లక్షద్వీప్ అంటేనే పర్యాటక దీవులని ఎవరు వచ్చినా గౌరవిస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా లక్షద్వీప్‌లో ప్రధానిమోడీ పర్యటించిన తర్వాతనుంచి అక్కడి పర్యాటక వివరాలను తెలుసుకునేందుకు ఆన్‌లైన్‌లో లక్షలాదిమంది శోధించినట్లు తేలింది. ఇప్పటికీ 3400శాతం ఇంటర్నెట్‌లో మాల్దీవులు,భారత్ మధ్య నెలకొన్న వివాదాన్ని శోధించినట్లు మేక్‌మైట్రిప్ వెల్లడించింది. అయితే తాము మాత్రం ఆద్వీపదేశానికి బుకింగ్‌లను నిలిపివేసామన్నారు.

**మాల్దీవులకు ఫ్లైట్ బుకింగ్స్ నిలిపివేసిన ఈజ్‌మైట్రిప్**

భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతూ మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో దేశీయ ప్రయాణ సంస్థ ఈజ్‌మైట్రిప్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి ఫ్లైట్ బుకింగ్స్ నిలిపివేయాలని సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన నిషాంత్ పిట్టి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సంస్థ ఢిల్లీ కేంద్రంగా సేవలు అందిస్తోంది. నిషాంత్ పిట్టి, రికాంత్ పిట్టి, ప్రశాంత్ పిట్టి దీనికి 2008లో స్థాపించారు. ప్రధాని మోడీ గత వారం లక్షద్వీప్‌లో పర్యటించి సాహసాలు చేయాలనుకునే వారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. ఆ వెంటనే ఈజ్‌మైట్రిప్ స్పందించింది. 'లక్షద్వీప్‌లోని బీచ్‌లు కూడా మాల్దీవులు, సీషెల్స్‌లో వలే బాగుంటాయి. మన ప్రధాని ఇటీవల వెళ్లిన ప్రాంతంలో పర్యటనల నిమిత్తం మా సంస్థ క్రూజీ ఆఫర్లు తీసుకురానుంది' అని వెల్లడించింది.

# 'అయోధ్య' విరాళాలు మొత్తం ఎంత?

**అయోధ్య,జనవరి 8:** అయోధ్యలో నూతన రామాయల నిర్మాణానికి విరాళాల రూపంలో ఇంతరకూ ఎంత మొత్తం వచ్చిందానే ప్రశ్న చాలా మంది మదిలో మెదిలే ఉంటుంది. అలాగే ఎవరు అత్యధిక మొత్తంలో విరాళం సమర్పించారనేది దానిపై కూడా చాలా మంది ఆలోచించే ఉంటారు. ఇప్పుడు ఆ ప్రశ్నకు ఏ మీడియా దగ్గరున్న సమాధానం తెలుసుకుందాం.

అయోధ్యలో నూతన రామాయల నిర్మాణానికి దేశంలోని 11 కోట్లమంది ప్రజల నుంచి రూ.900 కోట్లు సేకరించాలని రామమందిర్ ట్రస్ట్ లక్ష్యంగా పెట్టుకుంది.అయితే డిసెంబర్ ఆఖరి వరకు రామాలయ నిర్మాణానికి ఐదువేల కోట్ల రూపాయలకు పైగా విరాళాలరూపంలో అందింది. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ తెలిపిన వివరాల ప్రకారం రామమందిర నిర్మాణం కోసం ఇప్పటి వరకు 18 కోట్ల మంది రామభక్తులు నేషనల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాలలో సుమారు 3,200కోట్ల రూపాయల మొత్తాన్ని జమచేశారు.ఈ బ్యాంకు ఖాతాలలో విరాళంగా వచ్చిన మొత్తాన్ని ట్రస్ట్ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసింది. దానిపై వచ్చిన వడ్డీతో ఇప్పటి వరకు ఆలయ నిర్మాణంజరిగింది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వెబ్‌సైట్‌లోని సమాచారం ప్రకారం ఆధ్యాత్మిక గురువు, కథకులు మొరారీ బాపు అయోధ్యలో నిర్మితమవుతున్న రామాలయానికి అత్యధిక విరాళం అందించారు. మొరారీ బాపు నూతన రామాయల నిర్మాణానికి 11.3 కోట్ల రూపాయల విరాళం ఇచ్చారు.దీనికి తోడు యూఎస్‌ఏ, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న అతని అనుచరులు సమిష్టిగా, విడివిడిగా ఏనిమిది కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చారు. గుజరాత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి గోవింద్ భాయ్ ధోలాకియా రామమందిర నిర్మాణానికి 11 కోట్ల రూపాయలను విరాళంగా ఇచ్చారు. అయోధ్యలోని రామాలయానికి తొలివిదేశీ విరాళం అమెరికానుంచి వచ్చింది.

అమెరికాలోఉన్న ఒక రామభక్తుడు ఆలయట్రస్ట్‌కు విరాళంగా రూ.11,000 పంపాడు. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి విరాళాలు సేకరించే ప్రచారాన్ని అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2021, జనవరి 14న ప్రారంభించారు. రామ మందిరానికి విరాళం ఇచ్చిన మొదటి వ్యక్తి రామ్‌నాథ్ కోవింద్.ఆయన శ్రీ రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌కు చెక్కు రూపంలో రూ. 5లక్షలు విరాళంగా అందించారు.

## తమిళనాడుకు రూ.6.64 లక్షల కోట్ల పెట్టుబడులు

### రెండురోజుల ఇన్వెస్ట్ సదస్సులో గణనీయంగా ఒప్పందాలు: సిఎం స్టాలిన్

**చెన్నై, జనవరి 8:** తమిళనాడుప్రభుత్వం ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించిన గ్లోబల్‌ఇన్వెస్టర్ల సదస్సులో రాష్ట్రానికి సుమారు 6.64 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు అందాయని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. సదస్సు ముగింపుసభలో మాట్లాడుతూ తమ రాష్ట్రానికి గణనీయంగా అంతర్జాతీయ ఇన్వెస్టర్లు వస్తున్నారన్నారు. 2030నాటికి తమిళనాడు రాష్ట్రం లక్షకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థఉన్న రాష్ట్రంగా మారుతుందన్నారు. సెమికండక్టర్, అడ్వాన్స్డ ఎలాక్ట్రానిక్స్ పాలసీ ద్వారా లెక్కకుమించిన పెట్టుబడుల ఒప్పందాలుజరిగాయని తెలిపారు. 6.64 లక్షల కోట్ల పెట్టుబడులతో 26,90,657 మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలుగుతామని చెప్పారు. అలాగే ప్రత్యక్షంగా 14,54,712 మందికి ఉపాధి లభిస్తుందని సీఎం తెలిపారు. తమిళనాడులో సింగపూర్ నుంచి 31వేల కోట్లపెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు.

ప్రభుత్వ ప్రైవేటు భాగస్వా మ్యంలో కూడా కంపెనీలు స్థాపనకు ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారన్నారు. ఆదాని గ్రీన్‌ఎనర్జీ 24, 500 కోట్లు, అంబూజా సిమెంట్స్ 3500కోట్లు, ఆదాని కన్నెక్స్ 13,200 కోట్లు, ఆదాని టోటల్ గ్యాస్ సిఎన్జీ 1568 కోట్లరూపాయలు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. సెంబ్‌కార్ప్ 36,236 కోట్లు మేర తూత్తుకుడిలో పెట్టుబడిపెడుతున్నట్లు చెప్పారు.

# అయోధ్య ప్రాణప్రతిష్ఠ వేడుకకు ఏడువేలమంది అతిథులు!



**అయోధ్య, జనవరి 8:** అయోధ్యలోని రామమందిరంలోప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికిగాను రామజన్మభూమి తీర్థట్రస్టు ఏడువేల మందికి ఆహ్వానాలు పంపించినట్లు ప్రకటించింది. క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్‌కోహ్లీ, బాలివుడ్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్, పారిశ్రామికవేత్తలు ముకేష్ అంబాని, గౌతమ్ ఆదాని వంటివారికి కూడా ఆహ్వానాలు వెళ్లాయి. ఆహ్వానపత్రాలను కూడా విభిన్న రీతిలో డిజైన్‌చేసారు. మొత్తం అలనాటి రామమందిర చరిత్రను స్పష్టం చేసేవిధంగా ఆహ్వానపత్రికలనురూపొందించారు. వీరితోపాటు విభిన్న రంగాలకు చెందినప్రముఖులను కూడా ఆహ్వానించారు. అనేక గిరిజన సంతతికి చెందిన ప్రతినిధులు, రూపశిల్పులు కూడా ఎందరో వస్తున్నారు. రామమందిరంలో జరిగే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఈనెల 22వ తేదీ జరుగుతుంది. ప్రధాని నరేంద్రమోడీసైతం ఈకార్యక్రమంలోపాల్గొంటారు. పోస్టల్, కొరియర్లద్వారానే కాకుండా టెంపుల్‌ట్రస్టుకు ఉన్న వలంటీర్ నెట్‌వర్క్‌ను ఈ ఆహ్వానాల పంపిణీకి వినియోగిస్తోంది. రాజకీయ ప్రముఖులు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, సోనియా గాంధీలకు వ్యక్తిగతంగా ఆహ్వానాలను టెంపుల్‌ట్రస్టు ప్రతినిధి స్వయంగా అందించారు. అలాగే ఈకార్యక్రమానికి దేశవ్యాప్తంగా నాలుగువేల మంది సాధుపుంగవులు కూడా వస్తున్నారు. విదేశాలనుంచి 50మందికిపైగా విశిష్ట అతిథులు వస్తున్నట్లు ప్రకటించింది. విదేశీ అతిథులకు కూడా స్వయంగా కలిసి ఆహ్వానాలు అందించినట్లు ట్రస్టు ప్రకటించింది. రామజన్మభూమి, బాబ్రిమసీదుకేసులో ముఖ్య లిటిగెంట్ అయిన ఇక్బాల్ అన్సారికి సైతం ఈ ప్రతిష్ఠాపన ఉత్సవానికి ఆహ్వానం అందించారు. 2019 సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తున్నామని, రామ్‌జన్మభూమి వివాదాన్ని పరిష్కరించి శాంతియుత వాతావరణం ఏర్పాటుచేసారన్నారు. అరుణ్‌గోవిల్, దీపికా చిక్లియా వంటి వారు రామాయణ్‌సీరియల్‌లో ముఖ్యపాత్రలు పోషించారు. వీరిని కూడా ఈ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఆహ్వానాలు హిందీ, ఇంగ్లీషుభాషల్లో ముద్రించారు. ఆహ్వానంతోపాటే ఒకబుక్లెట్‌ను కూడా అందిస్తున్నారు. ట్రస్టుప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ మాట్లాడుతూ 50 మంది కరసేవకుల కుటుంబాలనుకూడా ఆహ్వానించారు. రామమందిర్ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరుల కుటుంబీకులను ఆహ్వానించామన్నారు. న్యాయమూర్తులు, శాస్త్రవేత్తలు, రచయితలు, కవులు కూడా ఆహ్వానాలు అందుకున్నవారిలో ఉన్నారు. నగారా శైలిలో రామమందిరం నిర్మించామని, 380 అడుగులు పొడవు, 250 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తుతో నిర్మాణం జరిగిందని, 392 స్తంభాలతోపాటు మొత్తం 44 గేట్లు ఏర్పాటుచేసారన్నారు.

# 500 మంది విద్యార్థినులపై వర్సిటీప్రొఫెసర్ లైంగిక వేధింపులు!

## పిఎంఓ, సిఎంఓలకు ఆకాశరామన్న ఫిర్యాదులు

**సిర్సా(హర్యానా), జనవరి 8:** సిర్సాలోని చౌదరి దేవిలాల్‌యూనివర్సిటీలో పనిచేసునతన్న ప్రొఫెసర్ ఒకరు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, ఆయన జాబితాలో ఐదు వందలమంది విద్యార్థినులు ఈ తరహా లైంగింక వేధింపులకు పాల్పడిన వారేనని చెపుతూ వారంతా ప్రధానికార్యాలయానికి, హర్యానా సీఎం మనోహర్‌లాల్‌ఖట్టర్‌కు ఫిర్యాదులుచేసారు. వెంటనే ఆతడిని సస్పెండ్‌చేసి రిటైర్డ్ జడ్జితో విచారణజరిపించాలని డిమాండ్‌చేసారు. ఈ ఫిర్యాదు కాపీలను వైస్‌ఛాన్సలర్ డా.అజ్మీర్‌సింగ్ మాలిక్, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, హర్యాన హోంమంత్రి అనిల్‌విజ్ జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ రేఖాశర్మ ఇతర సీనియర్‌ప్రభుత్వ అధికారులు, మీడియా సంస్థలకు కూడా విడుదల చేసారు. ప్రొఫెసర్ తమపై ఎప్పుడూ అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపించారు. తమను ఆయన కార్యాలయానికి పిలిపించుకునే వాడని, వారిని బాత్‌రూమ్‌లకు తీసుకెళ్లి ప్రైవేటు భాగాలను స్పృశిస్తూ అసభ్యంగా ప్రవర్తించేవాడని ఆరోపించారు. వారు నిరసన తెలిపినా, ప్రతిఘటించినా వారికి పరిస్థితి తీవ్రంగా ఉంటుందని బెదిరించేవాడన్నారు. కొన్నినెలల తరబడి ఇలా జరుగుతోందని, ప్రతి ఒక్కరికీ ఆయన పైకి మాత్రం అందరికీ గౌరవప్రదమైన వ్యక్తిగాకనిపిస్తాడని, లోపల మనిషి వేరని అన్నారు. ఆయనకు రాజకీయ పలుకుబడి కూడా దండిగాఉందని, ఎదిరిస్తే తమను సస్పెండ్ చేయిస్తామని బెదిరించేవాడని అన్నారు. వైస్‌ఛాన్సలర్‌కూడా తాముచేసే ఆరోపణలను అణిచివేసారని, తమకు మార్కులు ఎక్కువ వేస్తామని, లిఖిత పరీక్షలు, అభ్యాసపరీక్షల్లో మార్కులు ఎక్కువ వేస్తామని భ్రమలు కల్పించారన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.రాజేశ్‌కుమార్ బన్సాల్ తనకుఈ ఫిర్యాదు అందిందని, అయితే ఎవరు రాసిందీ ఎవరిపేరిట వచ్చింది కూడా లేఖలో లేదన్నారు. మరోపక్క పోలీసులు విచారణప్రారంభించారు. యూనివర్సిటీలో కూడా ఇలాంటి ఫిర్యాదులపై ఏర్పాటుచేసిన కమిటీ విచారణచేస్తోందని తెలిపారు. ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, లేఖలో ఎవరిపేరు లేదని, అయినా తాము విచారణచేస్తామని వరిసనటీ అదికారులు తెలిపారు.

## మళ్లీ తీవ్రమవుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధం

**కీవ్,జనవరి 8:**ఉక్రెయిన్‌పై రష్యా తాజాగా మరోసారి బాంబుల వర్షం కురిపించింది. సోమవారం జరిగిన ఈ దాడులు నివాసాలతోపాటు పరిశ్రమల భవనాలు లక్ష్యంగాసాగాయి.ఈ దాడుల్లో పలువురు పౌరులు గాయపడ్డారు. 'శత్రువు ప్రశాంత ప్రదేశాలనుకూడా వదిలిపెట్టడం లేదు' అని దేశంలో ప్రధాన పట్టణం కీవ్ మేయర్ తెలిపారు.'రష్యన్లు దేనిని టార్గెట్ చేస్తున్నారో తెలియడం లేదు. ఈ దాడుల్లో పారిశ్రామిక వాడలు లక్ష్యంగా మిసైళ్లు పేల్చారు' అని కార్కివ్ మేయర్ తెలిపారు. మరోవైపు సోమవారం ఉక్రెయిన్ జరిపిన దాడుల కారణంగా తమతమ దేశంలోని బెల్గ్రాడ్ పట్టణంలోని 300 మంది స్థానికులను అక్కడి నుంచి వేరే ప్రదేశాలకు తరలించినట్లు రష్యాలోని బెల్గ్రాడ్ గవర్నర్ తెలిపారు. బెల్గ్రాడ్ పట్టణం ఉక్రెయిన్ సరిహద్దులోనే ఉండడం గమరార్హం.

# 44,015 కోట్లమేర బోగస్ ఐటిసి క్లెయిమ్



**న్యూఢిల్లీ, జనవరి 8:** బోగస్ సంస్థలను స్థాపించి జీఎస్టీని ఎగవేయడమేకాకుండా 44,015 కోట్లరూపాయలు ఐటిసిని క్లెయిమ్‌చేసినట్లు జీఎస్టీ సెంట్రల్ అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి మొత్తం 29,273 బోగస్ సంస్థలు అవినీతికి పాల్పడానడయి. అయితే ఇలాంటి బోగస్ రిజిస్ట్రేషన్లను కట్టడిచేయడంద్వారా ఇప్పటివరకూ 4646 కోట్లరూపాయలు ఆదాచేయడం జరిగింది. అక్టోబరు డిసెంబరుత్రైమాసికంలో 4153 బోగస్‌సంస్థలు ఐటిసి పొంది, పన్నులు ఎగవేసినట్లు తేలింది. 12,036 కోట్లరూపాయలు ఈ విధంగా అక్రమ కైంకర్యం జరిగిందని తేల్చారు. సెంట్రల్ జీఎస్టీ అధికారులు 2358 బోగస్ సంస్థలను గుర్తించినట్లు తెలిపారు.

మహారాష్ట్ర ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం 926 బోగస్ సంస్థలు గుర్తించారు. రాజస్థాన్‌లో 507, ఢిల్లీలో 483, హర్యానాలో 424 సంస్థలు గుర్తించారు.

ఈ త్రైమాసికంలోనే 1317 కోట్లు అక్రమ ఐటిసిలను గుర్తించారు. 319 కోట్లరూపాయలను రికవరీచేస్తే 997 కోట్లరూపాయలను ఐటిసి బ్లాక్ చేయడంద్వారా అక్రమ మార్గంలోకి వెళ్లకుండా నిరోధించారు. ఇప్పటివరకూ ఈత్రైమాసికంలో 41 మందిని అరెస్టుచేసినట్లు తెలిపారు. గత ఏడాది మే నెలనుంచి చేపట్టిన రికవరీ డ్రైవ్‌తో మొత్తం 29,273 సంస్థలు ఇలా బోగస్ ఐటిసి క్లెయిమ్‌చేసినట్లు గుర్తించారు. మొత్తం 44,015కోట్లు అక్రమంగా అనుచితలబ్ధిపొందినట్లు గుర్తించారు. అలాగే రికవరీలద్వారా 4646 కోట్లు రాబట్టారు.

మరో 3802 కోట్లను ఐటిసి బ్లాక్‌చేయడంద్వారా కట్టడిచేసారు. 121 మందిని అరెస్టుచేసినట్లు కూడా జీఎస్టీ సెంట్రల్ అదికారులు గుర్తించారు. అదే మహారాష్ట్రలో అయితే 926 బోగస్‌సంస్థలను గుర్తించారు. 2201 కోట్ల బోగస్ క్లెయిమ్‌లుచేసారని ఈసందర్భంగా 11 మందిని అరెస్టుచేసినట్లు తెలిపారు. ఢిల్లీలో కూడా 483 బోగస్‌సంస్థలు 3028 కోట్ల ఐటిసి క్లెయిమ్‌చేస్తే 11 మందినిఅరెస్టుచేసారు. ఆంధ్రప్రదేశ్‌లోకూడా 19 బోగస్‌సంస్థలు 765కోట్ల ఐటిసిని క్లెయిమ్‌చేసాయి. హర్యానాలో 424 బోగస్‌సంస్థలు 624కోట్లమేర ఐటిసి క్లెయిమ్‌చేసాయి.

ఉత్తరప్రదేశ్‌లోకూడా 443 బోగస్‌సంస్థలు జిఎస్టీ ఎగవేయడంతోపాటు 1645 కోట్లు ఐటిసి క్లెయిమ్‌చేసాయి. ఐదుగురిని అరెస్టుచేసారు. జిఎస్టీ రిటర్నులు సకాలంలో రాకుంటే జరిమానాలు, రద్దుచేయడం వంటి వాటివల్లపన్ను వసూళ్లు మరింతగా మెరుగుపడ్డాయి. దీనితో ఎక్కడికక్కడ ఆన్‌లైన్‌లోనే నిఘావ్యవస్థ పటిష్టం కావడంతో జిఎస్టీ ఎగవేతకు కళ్లెం పడిందనే చెప్పాలి.

## అక్రమ మైనింగ్ కేసులో ఐఎన్ఎల్‌డి పార్టీ నేత దిల్‌బాగ్‌సింగ్ అరెస్టు

**చండీగఢ్, జనవరి 8:** అక్రమ మైనింగ్ కేసులో హర్యానా మాజీ ఎమ్మెల్యే దిల్‌బాగ్‌సింగ్ ఆయన సహాయకుడు కుల్విందర్‌సింగ్‌లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్‌డి)కు చెందిన దిల్‌బాగ్ సింగ్, సోనిపట్‌లోని కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేందర్ పన్వార్ ప్రాంగణాలపై ఈ నెల 4వ తేదీ నుంచి ఇడి దాడులు నిర్వహించింది. దిల్‌బాగ్‌సింగ్ ఆయన సహచరుల ఆవరణలో విదేశీ ఆయుధాలు, 300 కాట్రిడ్జ్‌లు, 100కుపైగా మద్యం సీసాలు, రూ. 5 కోట్ల విలువైననగదు, సుమారు 5 కిలోల ఆభరణాలను ఇడి స్వాధీనం చేసుకుంది. దిల్‌బాగ్ సింగ్, కుల్విందర్‌సింగ్‌లను మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.లీజు గడువు ముగిసినప్పటికీ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధం విధించిన తర్వాత కూడా యమునానగర్ పరిసర జిల్లాల్లో అక్రమ మైనింగ్ చేపట్టినట్టు దర్యాప్తులో తేలింది.



సోమవారం ఆదిత్యసంస్థల ప్రాంగణాన్ని సందర్శించిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి

## ఆదిత్య క్యాంపస్ వర్సిటీగా అభివృద్ధి చెందాలి

### తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**గండేపల్లి, జనవరి 8, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీగా అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం ఆదిత్య విద్యా సంస్థల ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌కు విచ్చేసిన భట్టి వి క్రమార్కకు ఆదిత్య సంస్థ అధినేత మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, మాజీ మంత్రి తోట నరసింహం పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆదిత్య శేషారెడ్డి తనకు మంచి మిత్రులు అని కాకినాడ ఒక వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన తాను శేషారెడ్డిని స్నేహ పూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. ఆదిత్య క్యాంపస్ ఎంతో ప్రశాంత వాతావరణంలో ఎంతో అభివృద్ధి చెందిందని త్వరలోనే ఈ క్యాంపస్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తి గా కాంక్షిస్తున్నామన్నారు. మల్లు భట్టి విక్రమార్క ప్రస్తుత తెలంగాణ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రిగా పనిచేస్తున్నారు. ప్రస్తుత భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరుపున మధిర శాసనసభ నియోజకవర్గం శాసన సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2009, 2014 ఎన్నికల్లో శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2009 నుండి 2011 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చీఫ్ విప్‌గా ఉన్నారు. 2011 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు డిప్యూటీ స్పీకర్‌గా కూడా పనిచేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, రంగంపేట జెడ్పీటీసీ పేపకాయల రాంబాబు, తోట రాంజీ, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ, కాకినాడ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుల్లిరెడ్డి, ఆదిత్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ హయాంలో వెనుకబడిన వర్గాలకు పెద్ద పీట

### ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే

**బద్వేలు, జనవరి8 ప్రభాతవార్త:** చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వెనుకబడిన వర్గాలను చిన్నచూపు చూడడమే కాకుండా ఒక్కవర్గానికి కూడా సమన్యాయం చేయలేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వెనుకబడిన వర్గాలకే పెద్ద పీట వేశారని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. కడపజిల్లా బద్వేలులో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేయడమేకాకుండా ప్రభుత్వంలో 50 శాతం వెనుకబడిన వర్గాలకు పదవులు కల్పించడం జరిగిందన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలకు ప్రభుత్వంలో మంత్రిపదవులు, ఎమ్మెల్సీలు కార్పొరేషన్ ఛైర్మన్‌లతో పాటు ఎమ్మెల్యేలుగా గుర్తింపునిచ్చి వారికి పెద్దపీట వేశారన్నారు. చంద్రబాబు వెనుకబడిన వర్గాలను అణగదొక్కడమే కాకుండా ఎస్సీలపై గతంలో అనుచిత వ్యాఖ్యలు చేసి మాల, మాదిగలను విడగొట్ట పాలించి సమన్యాయం చేయకపోగా వారిపై పెత్తనం చెలాయించారు. ఈరోజు అణగారిన వర్గాలకు వెన్నంటి ఉంటూ రాబోయే రోజులలో మాకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కావాలని అన్నట్లుగా ప్రతినోటా వారి మాట అనేలా న్యాయం చేశారన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పక్కా టీడీపీ వ్యక్తి అని, రాజశేఖర్‌రెడ్డి మరణం చిన పుడు జగన్‌పై కుట్రలు చేసేందుకు సోనియాగాంధీ, చంద్రబాబు ఏకమై ఇబ్బందులు పెట్టినా ప్రజల అండదండలతో ముందుకు సాగిన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఈరోజు ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా పేదవాడి బ్యాంక్ ఖాతాలో డబ్బులు పడేలా చేసి సంక్షే మం సృష్టించారన్నారు. కుట్రలకు పాల్పడడంలో చంద్రబాబును మించినవారు లేరని, ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి రాజకీయాలలోకి వచ్చి కులాలకు చిచ్చుపెట్టి మళ్లీ ప్రజలలోకి వస్తున్నారని వెవరూ నమ్మవద్దని ప్రజలకు వివరించారు. అవసరాన్ని బట్టి ఏదైనా చేయగల సామర్థ్యం ఉన్న వ్యక్తి చంద్రబాబు అని, ఓట్ల కోసం ఎలాంటి హామీ లైనా ఇవ్వగలరని, జగన్‌పై ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు, పవన్‌లాంటి ఎంతమంది నాయకులతో కలిసివచ్చినా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమ న్నారు. బద్వేలు ఎమ్మెల్యే సుధ, కడప మేయర్ సురేష్ బాబు, నెల్లూరు మేయర్ ప్రసంగిస్తూ మాట్లాడుతూ ఈరోజు జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడో ఉన్న మాలాంటి వెనుకబడిన వర్గాలకు చేయూత నివ్వడంతో పరిపాలన సాగించే ప్రతినిధులుగా ప్రజల ముందు నిలిచామని బీసీలు, వెనుకబడిన వర్గాలకు ఏ నాయకుడు బాసటగా నిలిచారో చెప్పాలన్నారు. నంద్యాల మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ బీసీలకు వైసీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రాధాన్యత ఏ నాయకుడు ఇవ్వలేదని అన్ని వర్గాలకు సమన్యాయం చేశారన్నారు. నంద్యాల ఎమ్మెల్సీ ఇషాక్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రమేష్ యాదవ్ లు మాట్లాడుతూ 5 సంవత్సరాలు అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడానికేందుకు మా పదవులే నిదర్శనమని మరోసారి అవకాశం జగన్‌కు వస్తే ఎంతమంది ఎస్సీ,ఎస్టీ , బీసీ మైనా ర్టీలు ప్రజాప్రతినిధులుగా నిలుస్తారో చెప్పడం సాధ్యం కాదన్నారు. చట్ట సభలలో మాకు ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప విషయమని, దీనిని బట్టే వైసీపీ వెనుకబడిన వర్గాలకు వెన్నంటి ఉన్నారనడానికి నిదర్శనమన్నారు.

## మచ్చ దత్తరెడ్డి మెరుపు సెంచరీ

### 86 బంతుల్లో 7 సిక్సర్లు, 7 ఫోర్లతో అద్భుత ప్రదర్శన

### సికెనాయుడు అండర్ 23 అంతర్ రాష్ట్ర క్రికెట్ పోటీల్లో గోవా జట్టుపై శతకం

**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో** భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు బిసిసిఐ ఆద్వర్యంలో కడప పట్టణంలోని వైఎస్.రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న సీకె నాయుడు అండర్-23 అంతరాష్ట్ర క్రికెట్ పోటీలలో భాగంగా ఆంధ్ర, గోవా జట్ల మధ్య పోటీలు జరుగుతున్నాయి.

ఇందులో రెండవ రోజు అనంతపురం జిల్లాకు చెందిన మచ్చా దత్తరెడ్డి అద్భుతమైన బ్యాటింగ్‌ప్రదర్శనతో గ్రౌండ్ నలమూలన సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించారు. మెరుపు సెంచరీ చేశారు. రెండవ రోజు మచ్చ దత్తారెడ్డి కేవలం 86 బంతుల్లో ఏడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో అద్భుతమైన సెంచరీ 102 పరుగులు సాధించి నాట్ ఔట్‌గా నిలిచారు. ఆంధ్రా జట్టు అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో మొదటి ఇన్నింగ్స్ లో కేవలం 4 వికెట్లు కోల్పోయి 606 పరుగులు సాధించి డిక్లేర్ చేసింది. గోవా జట్టుపై టాస్ గెలిచిన ఆంధ్ర జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. రెండో రోజు ఆటలో గోవా బౌలర్లను ఆంధ్ర జట్టు అద్భుతంగా ఆడి ఆకట్టుకుంది. మచ్చ దత్తరెడ్డి గ్రౌండ్ నలుమూలల అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో బౌండరీలు సిక్సర్లు వర్షం కురిపించడంతో గోవా జట్టు క్రీడాకారులు ఏమి చేయాలో దిక్కుతోచలేదు. ఆంధ్ర జట్టు భారీ స్కోరు చేసింది. ఆంధ్ర జట్టులో రేవంట్‌రెడ్డి, వంశీకృష్ణ, మొదటి రోజు సెంచరీలు చేశారు.

రెండవరోజు మచ్చ దత్తరెడ్డి హేమంత్‌రెడ్డిలు సెంచరీలు సాధించారు. బ్యాట్స్‌మెన్ రాణించడంతో ఆంధ్ర జట్టు భారీ స్కోర్ చేసింది. ఇంకా మ్యాచ్ రెండు రోజులు సమయం మిగిలింది. ఆంధ్ర జట్టు బౌలింగ్‌లో ఏ విధంగా రాణిస్తుందో వేచి చూడాలి.



మచ్చ దత్తరెడ్డిని అభినందిస్తున్న అసోషియేషన్ సభ్యులు

బౌలింగ్‌లో కూడా ఆంధ్ర రాణిస్తే ఈ మ్యాచ్ ఆంధ్ర జట్టు ఘన విజయం సాధించే అవకాశం ఉంది. అద్భుత సెంచరీ చేసిన మచ్చా దత్తారెడ్డిని అసోషియేషన్ సభ్యులు అభినందించారు.



వేదికపై ప్రసంగిస్తున్న తెలంగాణ మాజీ ఎంపి ప్రొ ఆజ్మీరం సీతారాం నాయక్

## ప్రకృతి ఫలాలను సమాజానికి అందిస్తున్న గిరిజనులు

### గిరిజనుల శంఖారావం ఆత్మగౌరవ సభలో ప్రొ ఆజ్మీరం సీతారాం నాయక్

**విజయవాడ, జనవరి 8, ప్రభాత వార్త:** గిరిజన ప్రజాసమైక్య, గిరిజన విద్యార్థి సమైక్య జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో గిరిజనుల జీవన ప్రమాణ స్థాయిని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ సలహాదారు ఒడిత్యా శంకర్ నాయక్ జరిగిన గిరిజనుల శంఖారావం ఆత్మగౌరవ సభలో తెలంగాణ మాజీ ఎంపి ప్రొ ఆజ్మీరం సీతారాం నాయక్‌లు మాట్లాడుతూ ఆదిమానవుడుగా గుర్తింపుపొందిన గిరిజనులు మూలవాసులని, ఆదివాసులని, గిరిజనులు, గిరిపుత్రులు ప్రకృతి పూజారులని, ప్రకృతి సంరక్షకులని వివిధ పేర్లతో కొనియాడబడు తున్నారన్నారు. వీరు ప్రకృతి ఫలాలను సమా జానికి అందిస్తు నాగరికతకు ఆమడ దూరంలో వున్నారన్నారు. ఆదివాసులు పర్యావరణానికి అందించిన సేవలకు గుర్తుగా ఐక్యరాజ్యసమితి 1994లో ఆగస్టు 9న ఇంటర్నేషనల్ డే ఆఫ్‌ది వరల్డ్ ఇండిజీనస్ పీపుల్ (ఆదివాసి దివస్)గా ప్రకటించిందన్నారు. ఈ రోజున వారి శ్రమను గుర్తించి వారిని ప్రోత్సహించి సన్మానిస్తారన్నారు. వీటిని చాలా దేశాలు, రాష్ట్రాలు అధికారికంగా నిర్వహించడం లేదన్నారు. ప్రస్తుతం 90దేశాల్లో 45కోట్ల జనాభా వుందని అంచనా అని, ఒక ఆసియా ఖండంలోనే 70శాతం గిరిజనులు వుండగా, మన దేశంలో720గిరిజన తెగలున్నా యన్నారు. 1963 జనాభా లెక్కల ప్రకారం 7.5శాతం మందిమాత్రమే విద్య, ఉద్యోగాల్లో వున్నారన్నారు. అటవీ చట్టాలను అమలు పర చకుండా, లక్షల గిరిజన కుటుంబాలను అటవీ ప్రాంతం నుండి తరిమేసే ప్రయత్నాలు జరు గుతున్నాయన్నారు. వీటన్నింటిని అధిగమించి అందరూ ఏకతాటిపై నిలిచి హక్కులసాధనకై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజన వాసుల 2024 క్యాలం డర్‌నుఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని పలుప్రాంతాల నుండి గిరిజన నాయకులు హాజరయ్యారు.

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసే వరకు ఈ పోరాటం ఆగదు : సుంకర

**విజయవాడ,జనవరి 8,ప్రభాతవార్త:** ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసే వరకు న్యాయవాదులు సలిపై ఈ పోరాటం ఆగదని సీనియర్ న్యాయవాది,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ బెజవాడ బార్ న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు నేటితో 19వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా విచ్చేసిన బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఏకపక్షంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం న్యాయస్థానానికి సంబంధించి అధికారాలను లాక్కున్నట్లు అవుతోందని, చట్టంపై అవగాహన లేని వ్యక్తులు ల్యాండ్ టైట్లింగ్ ట్రిబ్యునల్స్ లో భూహక్కులకు సంబంధించి తీర్పులివ్వడం సమంజసం కాదన్నారు. ప్రజల భూ హక్కుల పరిరక్షణకు ఈ చట్టం ఏ మాత్రం ఉపయోగపడదన్నారు.



రిలే నిరాహారదీక్షలో కూర్చున్న న్యాయవాదులు,ప్రసంగిస్తున్న బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్

నేటి రిలే నిరాహారదీక్షలో న్యాయవాదులు ఆలూరి సుధాకర్, చిలువేరు మార్కండేయ, ఆవుల వెంకట్రావు, ఎన్.రాంప్రసాద్, ఎం.ప్రేమలత, జి.జీవన ప్రశాంతి,పిఎల్‌వి వరప్ర సాద్, విక్రమ్ కుమార్, శ్రవణం అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు.

## స్వర్ణపతకం సాధించిన విద్యార్థినికి కలెక్టర్ అభినందన

**విజయవాడ(గన్నవరం), జనవరి 8, ప్రభాతవార్త :** జాతీయస్థాయి షూటింగ్ పోటీల్లో స్వర్ణపతకం సాధించిన విజయవాడలోని ఒప్రయివేటు పాఠశాల్లో 7వతరగతి చదువుతున్న తమన్న్య సిరంగిని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు అభినందించారు. పతకం సాధించిన తమన్న్య, కోచ్ సుబ్రమణ్యంలో సోమవారం ఉదయం విజయవాడలో కలెక్టర్ డిల్లీరావును కలిసారు. ఈసందర్బంగా గత నెల 27వతేదీ నుండి ఈనెల ఒకటవతేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన 67వ జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ ఛాంపియన్‌షిప్ షూటింగ్ పోటీల్లో పాల్గొన్న 12ఏళ్ళ తమన్న్య మరో ఇద్దరు క్రీడాకారులతో కలిసి 14సంవత్సరాలలోపు టీమ్ విభాగంలో 1229.9 పాయింట్‌లు సాధించి స్వర్ణపతకం సాధించిందని, వ్యక్తిగత విభాగంలో 412.9 పాయింట్లు సాధించి జాతీయస్థాయిలో నాల్గవస్థానంలో నిలిచినట్లు కోచ్ యం.సుబ్రమణ్యేశ్వరావు కలెక్టర్‌కు



జాతీయస్థాయిలో పతకం సాధించిన విద్యార్థిని తమన్నను అభనందిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

వివరించారు. ఈసందర్భంగా పతకం సాధించిన విద్యార్ధినిని, కోచ్‌ను కలెక్టర్ అభినందించి భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో మరిన్ని పతకాలు సాధించి, తల్లిదండ్రులకు, దేశానికి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని క్రీడాకారులు ఉన్నతస్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఓ ఎస్.వి.నాగేశ్వరావు, పశుసంవర్ధకశాఖ ఏడి.డాక్టర్ కె.విద్యాసాగర్, తమన్న్య తల్లి చందన తదితరులు పాల్గొన్నారు. కాగా తమన్న్య తండ్రి ప్రదీప్ ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్దులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ఈపతకం సాధించగలిగానని తమన్న్య తెలిపారు.



దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

**ఇంద్రకీలాద్రి, జనవరి 8, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన హరిమంజూష్, వేదశ్రీలు రు.1,01,116ల విరాళాన్ని సోమవారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## అంగన్‌వాడీల ఆందోళనతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు

### సిబ్బందిపై 'ఎస్మాస్త్రం' జగన్‌రెడ్డి నియంతృత్వ పోకడలకు నిదర్శనం

### అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికర సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత



**అమరావతి, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ న్యాయమైన సమస్యల పరిష్కారంకోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం జగన్‌రెడ్డి అరాచకపాలనకు పరాకాష్ట అని, ఎస్మా ప్రయోగిం చాల్సినంత తప్పు అంగన్‌వాడీలు ఏంచేశారని, అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికర సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ప్రశ్నించారు. జీతం పెంచమని అడగటం నేరామా? అంటూ నిలదీశారు.. తెలంగాణ కంటే వెయ్యి ఎక్కువే ఇస్తానని ప్రగల్బాలు పలికింది మీరుకాదా? అని అన్నారు.. మీరు ఇచ్చిన మాట మీకు గుర్తుచేస్తే అంత ఆక్రోశమా? అని అన్నారు. అంతా మీ ఇష్టానుసారంగానే నడవాలంటే ఎలా అంటూ ప్రశ్నించారు. ఇదేమైనా రాచరికం అనుకుంటున్నారా? అని నిలదీశారు.. ప్రజస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని జగన్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు.. ఐదేళ్లలో కేవలం రూ.వెయ్యి పెంచి అంగన్‌వాడీల జీవితాలను ఉద్ధరించినట్టు జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పైగా సమ్మె కాలానికి వేతనంలో రూ.3,450 కోత విధించటం దుర్మార్గం అని అన్నారు. జగన్‌రెరెడ్డి నియంత పోకడలకు అంగన్‌వాడీలు బెదరరు అని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు మేం ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని, జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పలుకుదామని అన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని, అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.


## అంగన్‌వాడీ కార్మికుల ఐక్యతకు సిపిఐ అండ

### ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సిద్ధం

### అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగిస్తామనడం దుర్మార్గం

### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ

**చంద్రగిరి, జనవరి 8 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కార్మికుల ఐక్యతకు సిపిఐ అండగా నిలుస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ అన్నారు. స్థానిక కొత్తపేటలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 28 రోజులుగా జరుగుతున్న అంగన్‌వాడీల ఆందోళనకు సోమవారం ఆయన తన మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీలు మూడు సంఘాలు ఐక్యతతో చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర బంద్‌కు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిస్కరించడం చేతకాని జగన్ ఆందోళనపై ఎస్మా ప్రయోగిస్తామనడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో కార్మికులు సంతోషంగా లేరనీ, పెరిగిన నిత్యవసర ధరలతో అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గల 6 లక్షల మంది అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేయలేని జగన్ కక్ష సాధింపు



చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. కేంద్రంపై ఒత్తిడిచేసి రాష్ట్రానికి రావలసిన నిధులను తీసుకురావడంలో జగన్ విఫలమైనట్లు దుయ్యబట్టారు. అనంతరం వర్షాన్ని సైతం లెక్కచేయక అంగన్‌వాడీలు చేపట్టిన ర్యాలీలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి వాణీశ్రీ, ఏఐటియుసి నాయకులు వైఎస్ మణి, లాజరస్, శ్రీనివాసులు, ముద్దుకృష్ణ, సుశీల, సుజాత, శ్రీనివాసులు, కార్తీక్, సెల్వ, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత బతికితేనే.. ధర్మవరం బతుకుతుంది

### మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమలను తీసుకొస్తా

### సమస్యలు పరిష్కరించనప్పుడు గుడ్ మార్నింగ్ కార్యక్రమం ఎందుకు?

### పాదయాత్ర ముగింపు సందర్భంగా పరిటాల శ్రీ రామ్ వెల్లడి



**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో :** చేనేత కార్మికులు బతికితేనే ధర్మవరం బ్రతుకు తుందని లేదంటే అసలు మనుగడే ఉండదని టిడిపి యువ నాయకుడు, ధర్మవరం నియోజక వర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో గత రెండు రోజులుగా సాగిన పాదయాత్ర సోమవారంతో ముగిసింది. చివరి రోజు యాదవ వీధిలోని ఈశ్వరుని గుడి వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభించి 23, 22, 21, 20, 19, 18 వార్డుల్లో పాదయాత్ర కొనసాగింది. ప్రతి వార్డులోనూ శ్రీరామ్‌కు ప్రజలు వివిధ సమస్యలు కూడా ఏకరువు పెట్టారు. విజ్ఞాప పత్రాలు ఆయన చేతికి అందించి సమస్యలు వివరించారు. శ్రీరామ్ అప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తానని వారికి హామీ ఇచ్చారు. చివరిరోజు పాదయాత్ర ముగింపు తర్వాత ఎన్టీఆర్ సర్కిల్‌లో ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఏ కాలనీలో చూసినా సమస్యలే కనిపించాయని,మొత్తం 40 వార్డుల్లో తాను పర్యటించినట్లు చెప్పారు. గుడ్ మార్నింగ్ అంటే ఏదో ఒక మంచి జరుగుతుందన్న అభిప్రాయం బయట సమాజంలో ఉందని కానీ ఇక్కడ కేతిరెడ్డి చేస్తున్న పని చూస్తుంటే ఎంత దారుణంగా వాస్తవ పరిస్థితులు ఉన్నాయో అర్థం అవుతోందన్నారు. పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్నానని వాటి పరిష్కారానికి కచ్చితంగా చర్యలు తీసుకుంటానని ధర్మవరం ప్రజలకు హామీ ఇచ్చారు.

# కడుబండికి శృంగభంగం?

**విజయనగరం, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి విజయనగరం జిల్లాలోని ఎస్.కోట శాసనసభా నియోజకవర్గంలో వైసీపీ రాజకీయం ముదిరి పాకాన పడింది. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై అసమ్మతి రోజు రోజుకీ తీవ్రమవుతోంది. ఇటీవలి కాలంలో ఎక్కడికెళ్ళినా పార్టీ వర్గాల నుంచి ఆయనకు శృంగభంగం తప్పడం లేదు. ఆయనకి టిక్కెట్ ఇవ్వద్దనే నినాదాలు కేవలం ఎస్.కోట నియోజకవర్గంలోనే కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. నిన్నటికి నిన్న ఆయన అసమ్మతి వర్గం నేతలంతా విశాఖలోని వైసీపీ కార్యాలయంలో పార్టీ పెద్దలను కలిసి తమ గోడు వినిపించారు. ఆయనకి తప్ప టిక్కెట్ ఎవరికిచ్చినా గెలిపించుకొస్తామని కూడా చెప్పుకొచ్చారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ తమపై ఆయన పెత్తనం ఏంటని కూడా ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈసారి కూడా ఆయనకే టిక్కెట్ ఇస్తే ఓడిపోవడం ఖాయమని కూడా పార్టీ వర్గాలు కరాఖండీగా చెబుతున్నాయి.కొంతమందైతే ఒకడుగు ముందుకేసి ఆయనకే టిక్కెట్ ఇస్తే ఓడిస్తామని కూడా చెబుతున్నారు. పార్టీ వర్గాల నుంచి ఎదురవుతున్న అసమ్మతితో కడుబండి ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఏం చెయ్యాలో తెలియక అటూ ఇటూ తిరుగుతూ పార్టీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. తాజాగా సోమవారం తెల్లవారేసరికి విజయనగరంలోని మంత్రి బొత్స ఇంటి ముందు వాలిపోయారు. నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ డొంక తిరుగుడుగా సమాధానమిచ్చారు. మంత్రి బొత్స సతీమణి ఝాన్సీకి విశాఖ ఎంపీ సీటు నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చానని ఆయన చెప్పుకొచ్చారు. కానీ అసలు విశాఖ ఎంపీ సీటు తమకిస్తామని తాము కేవలం మీడియా ద్వారానే తెలుసుకున్నామని ఓ పక్క సాక్షాత్తూ మంత్రి బొత్స సత్యనారాయణ చెబుతుంటే జగనే నేరుగా విశాఖ ఎంపీ సీటు ఝాన్సీకి ఇచ్చామని తనకి చెప్పేసినట్లు, అంతా ఖరారైపోయినట్లు కడుబండి బిల్డప్ ఇవ్వడం మీడియాని సైతం విస్మయానికి గురిచేసింది. నిజానికి కడుబండిపై అసమ్మతి ఈనాటిది కాదు. ఏనాటి నుంచో ఉన్నదే. ఎమ్మెల్సీ రఘురాజు, కడుబండి మధ్య అనేక సందర్భాల్లో వివాదం ఏర్పడింది కూడా. కేవలం వీళ్ళిద్దరి మధ్యే కాదు..వీళ్ళ అనుయాయులు కూడా కీచులాడుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కడుబండి, రఘురాజుల మధ్య ఆధిపత్య పోరు నాలుగేళ్ళుగా కొనసాగుతూనే ఉంది. తాజాగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ముదిరి పాకాన పడింది. ఇక కడుబండి విషయంలో తాడో పేడో తేల్చుకునేందుకు అసమ్మతి వర్గమంతా సిద్ధమైపోయింది. పార్టీ మై కమాండ్‌కి తల బొప్పి కట్టిస్తోంది. ఈ పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

### రేపో మాపో తుది జాబితా

కాగా తొలి జాబితాలో పదకొండు, మలి జాబితాలో మరో ఇరవై ఏడు మందితో మార్పులు, చేర్పులు చేసిన వైసీపీ అధిష్టానం రేపో మాపో మరో ఇరవై తొమ్మిది మందితో తుది జాబితా విడుదల చేయనున్నట్లు పార్టీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఈ తుది జాబితాలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు చెందిన వారి పేర్లు కూడా ఉండొచ్చని చెబుతున్నారు. దీంతో ఈ రెండు జిల్లాల్లోని తాజా ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. ఇప్పటికే కొంత మందికి పిలుపొచ్చిందని కూడా ప్రచారం జరుగుతోంది.

ఎచ్చెర్ల, నెల్లిమర్ల నియోజకవర్గాల్లో మార్పు ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే బొబ్బిలిలో కూడా అభ్యర్థిని మార్చే అవకాశం లేకపోలేదని సమాచారం. అయితే, అక్కడ సరైన అభ్యర్థి కోసం అన్వేషణలో భాగంగానే కొంత జాప్యం జరుగుతోందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# పెద్దిరెడ్డి, బాలయ్య ఢీ అంటే ఢీ

### ఒకేరోజు పోటాపోటీ సమీక్షలు
### హీటెక్కిన హిందూపురం రాజకీయం



**హిందూపురం, జనవరి 8 ప్రభాతవార్త:** వైనాట్ హిందూపురం.. అనే టార్గెట్‌తో బాలయ్యకు చెక్ పెట్టాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రంగం లోకి దిగగా ఈ ఎన్నికల్లో కూడా గెలిచి హ్యాట్రిక్ కొడతానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సవాల్ చేస్తున్నారు. వీరిద్దరూ ఒకేసారి నియోజకవర్గంలో పర్యటిస్తుండడంతో హిందూపురం రాజకీయం సరసన హీట్ ఎక్కింది. ముఖ్యంగా హిందూపురం ఎమ్మెల్యే టికెట్ దీపికాకే నని మంత్రి ప్రకటించడంతో కొందరు కార్యకర్తల్లో ఉన్న అయోమయం తొలగిపోయింది. వైసిపి రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్, విద్యుత్‌శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుప్పం, హిందూపురం నియోజకవర్గాలను టార్గెట్ చేసుకుని గేమ్ ప్లాన్‌లో భాగంగానే నియోజకవర్గంలో వరుసగా 6రోజుల పాటు పెద్దిరెడ్డి పల్లెబాట పట్టారు.హిందూపురం మండలం, లేపాక్షి, చిలమత్తూరులో రెండు రోజుల చొప్పున ఆయా పంచాయతీల కేంద్రాలకు వెళ్లి క్షేత్రస్థాయి సమీక్షలు నిర్వహిస్తున్నారు. తొలిరోజు హిందూపురం దక్షిణ మండలం ప్రాంతంలోని ఏడు పంచాయతీల్లో సదస్సులకు భారీ సంఖ్యలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావడం కనిపించింది. మంత్రి ప్రసంగాల్లో క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలపై కూడా ఫోకస్ పెట్టడం పార్టీకి ప్లస్ పాయింట్‌గా పలువురు పేర్కొంటున్నారు. కాగా గ్రూపు తగాదాలకు పేరొందిన హిందూపురం వైసిపిలో కొందరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి హాజరు కాగా ఏపి ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ గైర్హాజరు కావడం చర్చనీయాంశమైంది. హిందూపురంలో ఎలాగైనా గెలుపు సాధించాలన్న లక్ష్యంతో మంత్రి తరుపున చిత్తూరు జిల్లా నుండి ఆరుగురు ప్రత్యేక రాజకీయ పరిశీలకులు దగ్గరుండి పార్టీ వ్యవహారాలను పర్యవేక్షిస్తుండడం ఆసక్తికంగా మారింది. మరోవైపు నాలుగు దశాబ్దాల టిడిపి విజయాన్ని హ్యాట్రిక్ గెలుపుతో కంటిన్యూ చేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ ధీమాగా వున్నారు. అందుకేమ అధికార పార్టీకి ధీటుగా వరుస సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తున్నారు.

నెల రోజుల వ్యవధిలో ఇది మూడోసారి బాలయ్య పర్యటన, గత నెలలో చిలమత్తూరు, లేపాక్షి మండలాల పంచాయతీల సమీక్ష నిర్వహించి నాయకులతో విడివిడిగా మాట్లాడిన బాలయ్య పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కోవలో సోమవారం నుండి మూడు రోజుల పాటు సదస్సులు చేపడు తున్నారు. తొలిరోజు హిందూపురం రూరల్ మండ లం నాయకులతో భేటీ అయ్యారు. స్థానిక జెవిఎస్ ఫంక్షన్‌హాల్‌లో కార్యకర్తలతో కోలాహలంగా నెల కొంది. మంగళ, బుధవారాల్లో హిందూపురం టౌన్ సమీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లను ఇప్పటికే ఎమ్మెల్యే పిఎలు సురేంద్ర, శ్రీనివాస్‌రావు, ఇతర నాయకులు పూర్తి చేశారు. గత టిడిపి పాలనలోనే హిందూపురం ప్రాంత అభివృద్ధి జరిగిందని, వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడి అరాచకం రాజ్యమేలుతోందని ప్రజల్లో వ్యతిరేకత వున్నందున మరలా టిడిపి అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. హిందూపురంపై మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టడంతో టిడిపి నాయకులు అలర్ట్ అయ్యారు.

వైసిపికి ధీటుగా ఆ పార్టీ నాయ కులు కౌంటర్ పాలిటిక్స్ అమలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే పెద్దిరెడ్డితో ఢీ అంటే ఢీ అనేటట్లుగా పోటాపోటీ సమావేశాలు ఒకేసారి ప్రారంభించడం అటు రాజకీయ వర్గాలు ఇటు ప్రజల్లో తీవ్ర ఉత్కంఠత రేపింది. పెద్దిరెడ్డి స్కెచ్ ఫలించకుండా ముందాలంటే ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని, ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు పార్టీ నుండి చేజారి పోకుండా కాపాడు కోవాలని భావిస్తున్నారు. అలాంటి నాయకులు ఎవరెవరు వున్నారు అన్న కోణంలో ప్రత్యేక నిఘా పెట్టారు. ఏది ఏమైనా ఎన్నికలకు ఇంకా మూడు నెలల ముందే హిందూపురం రాజకీయం హీట్ ఎక్కడం,



## నాగార్జునసాగర్ కుడికాలువకు నీటి విడుదల

**విజయపురిసౌత్,(పల్నాడుజిల్లా), జనవరి 8 ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు సోమవారం కృష్ణానది యాజమాన్య బోర్డు సభ్యుడు అజయ్‌కుమార్ గుప్తా పర్యవేక్షణలో నీటిని విడుదల చేశారు. కుడి కాలువ 5, 7 గేట్ల ద్వారా 5000 క్యూసెక్యుల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు మురళీధర్‌రెడ్డి, అజయ్‌కుమార్ గుప్తా పూజలు చేసి నీటిని వదిలారు. ఈ సందర్భంగా సీఈ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం 5 టీఎంసీల నీటిని 11 రోజులపాటు విడుదల చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఈఈలు రఘునందన్‌రావు, శివశంకర్, లింగంగుంట్ల సర్కిల్ ఎస్ఈ వరలక్ష్మి, సాగర్ ప్రాజెక్టు ఈఈ శ్రీహరి, డీఈలు మురళీధర్, వెంకటసుబ్బయ్య, జేఈలు బాబుమియా, భారతి, సాగర్ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.




ఎన్‌ఎస్‌పిను రద్దు చయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన రైల్వే కార్మికులు

## ఎన్‌పిఎస్ రద్దు చేసేవరకు ఉద్యమం ఆగదు

### కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రైల్వే కార్మికుల పోరుబాట
### ప్రారంభమైన రిలేనిరాహార దీక్షలు

**గుంతకల్లు రైల్వే, జనవరి 8 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రైల్వేకార్మికులు పోరుబాట పట్టారు. జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి,పాతపెన్షన్‌పథకాన్ని తక్షణం పునరుద్దరించాలనే ఏకైక ఎజెండాతో సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజులపాటు రైల్వే కార్యాలయాలు, వర్క్‌షాపులు, డిపోలు, రైల్వేస్టేషన్ల ఎదుట, రిలే నిరాహార దీక్షలు చేపట్టానలి పాత పెన్షన్ పథకం పునరుద్దరణ జాతీయ ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ఎఫ్ఐఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య, జోనల్ సహాయ కార్యదర్శి భరణ్ భాను ప్రసాద్‌ల ఆదేశాల మేరకు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని 25 బ్రాంచిలలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా డివిజనల్‌కార్యదర్శి కె.ప్రభాకర్ దీక్షలను ప్రారంభించిన అనంతరం ఆయన కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ.. జాతీయ పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి పాతపెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ప్రస్తుతం మూడు రోజులపాటు రిలే దీక్షలు ప్రారంభించామని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం దిగిరాని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు.

# గరం గరంగా అనంతపురం వైఎస్సార్సీ రాజకీయం

### 3వ జాబితాలో శింగనమల, ఉరవకొండలకు కొత్త ఇన్‌చార్జ్‌లు?
### శింగనమలకు డిఎస్పీ శ్రీనివాసమూర్తి, ఉరవకొండ వై.ప్రణయ్‌రెడ్డి ?



జొన్నలగడ్డ పద్మావతి, డిఎస్పీ శ్రీనివాసమూర్తి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, వై.ప్రణయ్‌రెడ్డి

**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో :** వైసీపీ అధిష్టాన వర్గం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తుండటంతో అనంత రాజకీయం రస వత్తరంగా మారింది. ఇప్పటికే రెండు వెలువడ్డాయి. పలువురు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్పు చేసిన విషయం తెలిసిందే. తాజాగా 3వ జాబితా మంగళవారం లేదా బుధవారం వెలువడే అవకాశం కనిపిస్తోంది. 3వ ఇన్‌చార్జ్‌ల జాబితాలో అనంతపురం జిల్లాలోని శింగనమల శింగనమల, ఉరవకొండ శాసనసభ నియోకవర్గాలు చోటు చేసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. శింగనమల నియోకవర్గానికి జొన్నలగడ్డ పద్మావతి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. పద్మావతి భర్త ఆలూరు సాంబశివారెడ్డి రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులుగా ఉన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి వీరిద్దరు అత్యంత ఆప్తులు. రాష్ట్రప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాలు ఎక్కడున్నా పాల్గొంటుంటారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సాంబశివారెడ్డి సీఎంకు అత్యంత విధేయతగా ఉంటూ పలు కార్యక్రమాలు విజయవంతం అయ్యేందుకు సన్నాహాలు చేస్తుంటారు. అదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఆలూరు సాంబశివారెడ్డి చొరవను చూసి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వచ్చారని చెబుతూ వచ్చారు. అయితే పలు సర్వేల ఆధారంగా శింగన మల నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్న లగడ్డ పద్మావతి బదులు కొత్తవారికి అవకాశం ఇస్తే వైసీపీ విజయం సునాయాసంగా ఉంటుందని, వైసీపీ అధిష్టాన వర్గం పలు సర్వేల ద్వారా ఓ నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాల సామాజిక వర్గానికి చెందిన వారు. ప్రస్తుత ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి వైసీపీ అభ్యర్థిగా చేస్తే బాగుంటుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పలు సర్వేల ఆధారంగా ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతికి ఈ సారి ఎన్నికల్లో టికెట్టు ఇవ్వలేమని వైసీపీ అధిష్టాన వర్గం నచ్చజెప్పినప్పటికీ తమకే సీటు ఇవ్వాలని గట్టిగా కోరుతూ వస్తోంది. ఈ సమయంలో ఆలూరు సాంబశివారెడ్డి కూడా నియోజకవర్గానికి తాము చేసినసేవలను దృష్టిలో ఉంచుకుని తమకు మళ్లీ అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే వైసీపీ అధిష్టాన వర్గం చిత్తూరు జిల్లాలో డిఎస్పీగా పని చేసే శ్రీనివాసమూర్తి, బుక్కరాయ సముద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్లను పరిశీలిస్తున్నట్లు తాజా సమాచారం. మాదిగ సామాజిక వర్గానికి చెందిన వీరిద్దరి పేర్లను పరిశీలిస్తూ.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించేందుకు కసరత్తు చేసినట్లు, 3వ జాబితాలో వీరి పేర్లు ఉండనున్నట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లాలో డిఎస్పీగా పని చేసే శ్రీనివాసమూర్తి స్వగ్రామం పుట్లూరు మండలం కడవకల్లు అని, శ్రీనివాసమర్తి శింగనమలలో వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటు పుట్టూరు, అటు శింగనమల ప్రాంతాల్లో శ్రీనివాసమూర్తికి బంధువర్గం కూడా ఉన్నట్లు సమాచారం. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా శ్రీనివాసమూర్తి వచ్చే ఎన్నికల్లో శింగనమల నుంచిపోటీ చేసేందుకు ఆసక్తి చూపుతూ గత కొద్ది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి స్థానంలో శ్రీనివాస మూర్తిని ఇన్‌చార్జ్‌గా నియమించే అవకాశం ఎక్కువగా ఉందని వైసీపీ పార్టీ వర్గాల బోగట్ట. ఇదే సమయంలో బుక్కరాయ సముద్రం సమీపంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్ స్వగ్రామం కూడా శింగనమల అని తెలిసింది. డాక్టర్ కిరణ్‌కుమార్ కరోనా వైరస్ వ్యాప్తి చెందక ముందు నుంచి ఆసుపత్రి నిర్వహిస్తున్నాడని, కరోనా వైరస్ వ్యాప్తి చెందిన సమయంలో బుక్కరాయ సముద్రం, శింగనమలప్రాంత వాసులకు మంచి సర్వీసు అందించారన్న అభిప్రాయం కూడా పార్టీ దృష్టికి వెళ్లినట్లు తెలియవచ్చింది.

శింగనమల సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వచ్చే ఎన్నికల్లో తమకే అవకాశం కల్పించాలని కోరుతున్నప్పటికీ శ్రీనివాసమూర్తి డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్లు తాజాగా పరిశీలనలో ఉండటం, ఇప్పటికే అధిష్టాన వర్గం ఓ నిర్ణయానికి వచ్చిందని 3వ జాబితాలో పేరు ఉంటుందని తెలుస్తోంది.

**ఉరవకొండనియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వై.ప్రణయ్‌రెడ్డి..? :** ఉరవకొండ వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో విశ్వేశ్వర్‌రెడ్డి తనదైన శైలిలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఉరవకొండ నియోజ కవర్గంలో అసమ్మతి కార్యకలాపలు ఉన్నప్పటికీ తనదైన శైలిలో జనంలోకి వెళ్తున్నారు. గత ఎన్నికల్లో ఉరవకొండ సిట్టింగ్ ఎమ్మెల్యే, టిడిపి నేత పయ్యావుల కేశవ్ వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డిపై గెలుపొందారు. గత ఎన్నికల్లో ఉరవకొండ, హిందూపురం స్థానాల్లో మాత్రమే టిడిపి అభ్యర్థులు గెలవగా, జిల్లాలోని మిగత 12 అసెంబ్లీలు, రెండు లోక్ సభ స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు గెలిచారు. తాజారాజకీయాల పరిణామాల నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో వై.విశ్వేశ్వర్‌రెడ్డి బదులు ఆయన కుమారుడైన వై.ప్రణయ్‌రెడ్డిని బరిలో దింపితే ఎలా ఉంటుందన్న కోణంలో వైసీపీ అధిష్టాన వర్గం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు అయిన భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు బదులు వారి కుమారులను ఎన్నికల బరిలోకి దింపేందుకు యువకులను ప్రోత్సహించేందుకు వైసీపి అధిష్టాన వర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా నియమించింది. ఈ కోణంలోనే పార్టీ కార్యక్రమాలో తండ్రితోపాటు చురుగ్గా పాల్గొంటున్న వై.ప్రణయ్‌రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించి ఎన్నికల బరిలో దింపాలని వైసీపీ అధిష్టాన వర్గం భావిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉండి ఇప్పటి వరకు చురుకైన రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ తనకంటూ ఓ ప్రత్యేకత పెట్టుకున్నారు. విద్యార్థి దశలో ఎఐఎస్ఎఫ్‌లో పని చేశారు. ఆ తర్వాత సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల్లో పని చేశారు. వైసీపీ ఆవిర్భావం నుంచి సీఎం వైఎస్.జగన్‌వెంటే విశ్వేశ్వర్‌రెడ్డి నడుస్తున్నారు.

వైసిపి అధిష్టాన వర్గంతో కూడావిశ్వేశ్వర్‌రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వై.ప్రణయ్‌రెడ్డిని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇది నిజమా కాదా అన్నది వేచి చూడాల్సింది.

### వైఎస్ మరణంపై అవాస్తవాలు ప్రచారం..

## ఎపి డిప్యూటీ సిఎంపై ఫిర్యాదు

### ఆయనపై కఠినచర్యలు తీసుకోవాలి
### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి మరణంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్న ఎపి ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామిపై కఠినచర్యలు తీసుకోవాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి హైదరాబాద్‌లోని బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం ప్రమాదం కాదని సోనియాగాంధీ కారణమని ఆదివారం నారాయణ స్వామి ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో కూడా ప్రసారం కాకుండా అడ్డుకోవాలని మల్లురవి పోలీసులను అభ్యర్థించారు. వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి నికార్సైన కాంగ్రెస్ వాది అని ఆయనకు సోనియాగాంధీ నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని చివరిశ్వాస వరకు ఆయన కాంగ్రెస్ వాదిగా బ్రతికారని అన్నారు.

రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయాలనే ఆకాంక్షతో ఆయన కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం కృషిచేశారని తెలిపారు. వైఎస్ తుఫాను కారణంగా హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారని ఆయన మృతదేహం వెతకడానికి యుద్దవిమానాలతో అడువులు జల్లెడ పట్టించింది ఆనాటి మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం అని ఆయన గుర్తుచేశారు.

సోనియాగాంధీ ఆయన మృతదేహంకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయించారని రాజశేఖర్ రెడ్డికి ఇప్పటికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం ఉందని ఆయన తెలిపారు. సోనియాగాంధీ ఆమె కుటుంబం కూడా వైఎస్ పట్ల ఎనలేని గౌరవ వుందని అన్నారు.

# తెలంగాణలో యూరియా కొరత లేదు

### యాసంగికి 19.24 లక్షల టన్నుల ఎరువులు
### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



హైదరాబాద్‌లోని సచివాలయంలో సోమవారం అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎరువులకు ప్రధానంగా యూరియాకు ఎక్కడా కొరత లేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,67,788 టన్నుల మేర యూరియా లభ్యత ఉంద న్నారు. హైదరా బాద్‌లోని సచివాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజనుకు గాను 19.24 లక్షల టన్నుల మేర వివిధ రకాల ఎరువులు అవసరం ఉంటుందనే అంచనాతో ప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు. గత యాసంగిలో 7.01 లక్షల టన్నుల వివిధ రాకాల ఎరువులు నిల్వ ఉండగా, ప్రస్తుత సీజనుకు గాను 9 లక్షల టన్నుల ఎరువులను సిద్ధంగా ఉంచామని వెల్లడించారు.

గత ఏడాదితో పోలిస్తే ఇది 28 శాతం అధికకమన్నారు. గత యాసంగిలో ఈ సమయానికి 3.57 లక్షల టన్నులు నిల్వ ఉండగా, ఇప్పుడు 4.68 లక్షల టన్నుల మేర నిల్వ ఉంచినట్లు పేర్కొన్నారు. ముందస్తుగా రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

కేంద్ర ప్రభుత్వం నెల వారీగా రాష్ట్రానికి కేటాయించిన వివిధ రకాల ఎరువులను ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో ముందుగా వేసే పంటల ప్రణాళికకు అనుగుణంగా రైతుల అవసరాల మేరకు సరఫరా చేసినట్లు చెప్పారు. అంతేకాకుండా గ్రామీణ స్థాయి రైతాంగం వరకూ ఈ ఎరువులను సకాలంలో చేరేలా మార్క్‌ఫెడ్ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కాటేసిన కల్తీ వరి విత్తనాలు

### భారీగా నష్టపోయిన రైతాంగం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో కల్తీ విత్తనాలతో పలువురు రైతులు భారీగా నష్టపోయారు. రాష్ట్రంలో ఎంటియు పేరుతో ఉన్న వరి విత్తనాలను సాగు చేసిన రైతులు నష్టపోయి రోడ్డున పడ్డారు. ఖమ్మం, ఆదిలాబాద్, సూర్యాపేట్, వరంగల్ తదితర ఉమ్మడి జిల్లాల్లోని పలు చోట్ల రైతులకు కొందరు ఏజెంట్లు, విత్తన వ్యాపారులు నకిలీ విత్తనాలను అంటగట్టినట్లు తెలియ వచ్చింది. నాటిన రెండున్నర నెలలకే వరి కంకు లన్నీ తాలుగా మారడంతో నకిలీ విత్తనాలతో మోసపోయినట్లు రైతులు గ్రహించారు. ఈ రకం వరి పంట 5 నెలల 15 రోజులకు కోతకు రావాల్సి ఉండగా, నాలుగు నెలల లోపే కోతకు వచ్చిందని పలువురు రైతులు చెబుతున్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలంలోనే 400 ఎకరాల్లో కల్తీ విత్తనాలతో రైతులు ఆర్థిక నష్టాలకు గురైనట్లు కన్నీటి పర్యంతమవుతున్నారు.

## కెసిఆర్ కుటుంబాన్ని ఓడించాలని జనం ఆశించారు!

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** సిట్టింగ్‌లను కొంత మంది మార్చితే ఓడిపోయే వాళ్లం కాదని కెటిఆర్ భాష్యం చెప్పు కుంటు న్నారు కానీ ప్రజలు కెసిఆర్ కుటుంబంను ఓడించాలని జనం ఆశించారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలరోజులుగా ప్రజలు సంతోషంగా వున్నారని నియంతల పాలన ఇక మళ్లీ కోరుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ అప్రతిష్ట పాలైందని కెటిఆర్ అనడం విడ్డురంగా వుందని ఆయన అన్నారు. మాది జాతీయ పార్టీ అయినా రాష్ట్ర స్థాయిలో విభాగంకు తెలంగాణ ఉంది కానీ మీ పార్టీలో తెలంగాణ పదమే లేదని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ పదం మార్చి బిఆర్ఎస్ ను పెట్టి తెలంగాణ ఉనికి లేకుండా చేశారని విమర్శించారు. జిల్లాల భౌగోళిక సరిహద్దులు శాస్త్రీయంగా నిర్ణయించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేయాలని భావించడంలో తప్పేమి ఉందని ఆయన అన్నారు. 33 జిల్లాలను సాపేక్షంగా ఉండేలా చూస్తామని ముఖ్యమంరతి చెప్పారని ఆయన అన్నారు. సమీక్షల పేరుతో కెటిఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారు. సిట్టింగ్‌లను మార్చినా బిఆర్ఎస్‌ను ఓడించేందుకు ప్రజలు కంకణం కట్టుకొని ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం నిరంకుశ పాలన మార్చాలని ప్రజలు భావించి మార్చివేశారు అహంకారంతో కళ్ళు మూసుకుపోయిన వీళ్ళు ఓటమి పాలైన తరువాత కూడా అసలు విషయం గుర్తించడంలేదని ఆయన ఎగతాళి చేశారు.

# హరితహారం పేరిట కోట్లు దండుకున్న కెసిఆర్ ప్రభుత్వం

### ఆటోడ్రైవర్ల నిరసన వెనుక బిఆర్ఎస్ నేత ప్రమేయం
### టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ల శారద

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** హరితహారం పేరుతో బిఆర్ఎస్ పాలకులు గత పదేళ్ళలో కోట్ల రూపాయలు దండుకున్నారని టిపిసిసి ఉపాధ్యక్షురాలు నేరెళ్ళ శారద ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులారా మీ అవినీతి అంతా బయటికి తీస్తాం ముందున్నది ముసళ్ళ పండుగా అని ఆమె చమత్కరించారు. ఇరిగేషన్‌శాఖలో కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీటిని అదనంగా కొత్తగా ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. మిషన్ భగీరథ ఉపరిత శిరోభాండగారాలు శిథిలావస్థలో వున్నాయని వాటి పక్కన ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ నిర్మించిన ఓహెచ్‌ఆర్‌లు బలంగా వున్నాయని అన్నారు. గ్రామాల్లో అవి ఎప్పుడు కూలుతాయో అనే భయంతో ఉన్నారని దుయ్యబట్టారు. పది సంవత్సరాలు అధికారంలో వుండి తెలంగాణవాసులకు కనీసం పెద్దపెద్ద సంస్థలు నిర్మించే అవకాశం కూడా కల్పించలేదని తెలంగాణ ప్రజలుకు ఏం చేశారని ఇప్పుడు మీకు తెలంగాణ వాదం గుర్తుకొచ్చిందని ప్రశ్నించారు. ప్రజలందరికి ఆరు గ్యారెంటీ స్కీములు అందుతాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అడ్డుకోవడానికి ఆటోడ్రైవర్లతో బిఆర్ఎస్ నాయకులు కలిసి కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేశారాఅని ఆమె ప్రశ్నించారు. యువతకు ఉపాధి కల్పించలేదు. పబ్లిక్ సర్వీసు కమీషన్ పేపర్‌లీకేజిలు చివరికి స్కూల్ పిల్లలు రాసే వార్షిక పరీక్షలు పేపర్లు కూడా రహస్యంగా ఉంచడంలో విఫలమైన అసమర్థలు బిఆర్ఎస్ పాలకులు అని ఆమె దుయ్యబట్టారు. పోలీసు శాఖలో కూడా ఉద్యోగులు మీ నిర్వాకం వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారు.

## ఇంటర్ సర్కిల్ కబడ్డీలో ఎస్‌బిఐకి శ్రీనివాస్ నాయకత్వం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ముంబైలో ఈ నెల 10వ తేదీ నుండి ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ఈ కబడ్డీ టోర్నమెంట్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) హైదరాబాద్ సర్కిల్‌కు వై శ్రీనివాసరావు నాయకత్వం వహించనున్నారు. లీగ్ కమ్ నాకౌట్ ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌లో దేశం నలుమూలల నుండి మొత్తం 16 సర్కిల్స్ జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ జట్టులో వై శ్రీనివాసరావు, ఎం నర్సింగ్‌రావు, సికె సాగర్‌యాదవ్, సి విజయ కుమార్‌యాదవ్, ఎం సునీల్‌కుమార్, బి తరుణ్, ఎం మల్లిఖార్జున్‌యాదవ్, రమేశ్‌బానోత్, ఎ సెయిలర్‌మోసెస్, బి రవికుమార్, కె అరవింద్, బివై ధన్‌కిషోర్‌లు ఉన్నారు.

## తప్పడు ప్రచారంచేస్తే సహించేది లేదు

### ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తనపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు హెచ్చరించారు. తనపై తప్పుడు, లేనిపోని వార్తలు రాస్తున్న పలు వెబ్ సైట్‌లకు ఈ వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ సినిమా ఇండస్ట్రీలో పక్కన ఉంటూనే మనపై రాళ్లు వేస్తారన్నారు. ప్రతీ సంక్రాంతికి చిన్న సినిమాలు విడుదల అవుతుంటాయని, ఏదో ఒక రకంగా తనపై ప్రతీ సంక్రాంతికి కొందరు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరంజీవి తనపై మాట్లాడిన మాటలను కొన్ని వెబ్ సైట్లు తప్పుగా వక్రీకరించాయన్నారు. అటువంటి లేనిపోని దుష్ప్రచారం చేస్తే వాటిని సహించేది లేదని స్పష్టం చేశారు. వ్యాపార పరంగా వచ్చే విమర్శలను వాళ్లకు అనుకూలంగా మార్చు కుంటున్నారన్నారు. హనుమాన్ సినిమా విడుదల చేయాలని చెప్పినట్లు తెలిపారు. నైజాంలో హనుమాన్, గుంటూరు కారం సినిమాలకు థియేటర్లు ఉన్నాయన్నారు.



# వరల్డ్‌కప్‌కు ముందు అఫ్ఘాన్‌తో టి20 సిరీస్

### 11న మనాలిలో తొలి టి-20

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటననుముగించిన టీమిండియా సొంతగడ్డపై ఈనెల 11నుంచి ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు టి20ల సిరీస్‌కు తలపడుతోంది. రోహిత్‌కెప్టెన్సీ లోజట్టు ఇప్పటికే సిద్ధం అయింది. జూన్‌లో టి20 ప్రపంచకప్ జరగనున్న క్రమంలో ఆఫ్ఘన్‌సిరీస్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. మెగాటోర్నీకి ముందు ఆడే ఏకైక టి20 సిరీస్ ఇదేకావడంతో ఆఫ్ఘనిస్తాన్‌లోకూడా ఉత్కంఠ ఉంది. 14నెలలుగా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉన్న రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలు ఈసిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అయ్యారు. అజిత్ అగార్కర్ ఆధ్వర్యంలోని బిసిసిఐ సెలక్షన్‌కమిటీ ప్రకటించింద.ఇ కెఎల్‌రాహుల్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహనమద్‌సిరాజ్‌లకు రెస్ట్ ఇచ్చిన సెలక్షన్‌కమిటీ వీరితోపాటే సూర్యకుమార్‌యాదవ్, హార్థిక్ పాండాన, రుతురాజ్‌గైక్వాడ్, మహ్మద్‌షమీలకు కూడా విశ్రాంతి ఇచ్చింది. ఇషాన్‌కిషన్‌కూడా దూరంగానే ఉన్నాడు. ఆతనిస్థానంలో వికెట్‌కీపర్‌సంజూశాంసన్ వచ్చాడు. కోహ్లీ రోహిత్‌ల రీ ఎంట్రీ నేపథ్యంలో తుదిజట్టు ఎలా ఉంటుందనేదే ఆసక్తిగా ఉంది. 11వ తేదీ మొహాలి వేదికగా జరిగే తొలిటి20లో ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు బరిలోకి దిగవచ్చని అంచనా. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్‌తోపాటు తొలిబంతినుంచే హిట్టింగ్‌చేసే సామర్థ్యం యశస్వికి ఉండటంతో గిల్‌కు బదులు ఆతడికే ఛాన్స్ ఇస్తారు. ఫస్ట్‌డౌన్‌లో విరాట్‌కోహ్లీన ఆలుగోప్లేస్‌లో గిల్‌తోపాటు తిలక్‌వర్మ, శివమ్‌దూబేల్లో ఒకరు ఆడతారు. తుది అంచనా జట్టుగా చెప్పుకుంటే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్/శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శివమ్‌దూబే/తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేష్‌శర్మ, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్,ముకేష్‌కుమార్‌లు ఉంటారని చెప్పుకోవచ్చు.

# పారిస్ ఒలింపిక్స్‌కు ఇద్దరు యువషూటర్లు



**న్యూఢిల్లీ:** భారత యువ షూటర్లు వరుణ్ తోమర్, ఈషాసింగ్‌లు 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. ఇండోనేసియాలోని జకార్తాలో జరుగుతున్న ఆసియా క్వాలిఫయర్స్‌లో భారత యువషూటర్లు వరుణ్‌తోమర్, ఈషా సింగ్‌లు బంగారుపతకాలు సాధించారు. పదిమీటర్ల ఎయిర్‌పిస్టల్ ఈవెంట్‌లోపురుషులవిబాగంలో వరుణ్, మహిళల విభాగంలో ఈషా మొదటిస్థానంలో నిలిచి ఒలింపిక్స్ బెర్తులు ఖరారుచేసుకున్నారు. ఈ ఏడాదిజులై ఆగస్టునెలల్లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనేభారత షూటర్ల సంఖ్య వీరిద్దరితో 15కి పెరిగింది. 20 ఏళ్ల వరుణ్ 239.6 పాయింట్లతో తొలిస్థానంలోన ఇలిచాడు. అర్జున్‌సింగ్ చీమా 237.3 పాయింట్లుతో రజతం అందుకున్నాడు. మంగోలియా షూటర్ ఎంక్‌తైవాన్ 217.2 పాయింట్లతో కాంస్యపతకాన్ని గెలిచాడు. ఈషాసింగ్ 243.1 పాయింట్లతో స్వర్ణం కైవసం చేసుకుంది. పాక్‌కు చెందిన షూటర్ కిష్మలాతలత్ 236.3 పాయింట్లుతో రజతం భారత్‌కు చెందిన రిథమ్ సాంగ్వాన్ 214.5 పాయింట్లతో కాంస్యపతకాలుసాధించారు. 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ టీమ్ విబాగంలో తోమర్ 586, అరుజ్జున్ 579, ఉజ్వల్‌మాలిక్ 575 పాయింట్లతో మొత్తం 1740 పాయింట్లు సాధించి బంగారుపతం అందుకున్నారు. ఇరాన్‌జట్టుకు రజతం, కొరియా బృందానికికాంస్యపతకాలు దక్కాయి. ఈషాసింగ్, రిథమ్, సురభిరావుబృందం 1736 పాయింట్లుతో కూడా టీమ్ విభాగంలో స్వర్ణం అందుకుంది. సోమవారం ఒక్కరోజే భారత్ ఆరుపతకాలు సాధించింది.

## ఆట

### అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ-ఆర్డిటి, ఫౌండేషన్ లాలిగా సహకారంతో

# ఇన్‌స్పైర్ కప్ 3వ ఎడిషన్


### అండర్-17 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్-ఇన్‌స్పైర్ కప్, బాలికలకు ఒక జాతీయ స్థాయి వేదికను అందించడమే లక్ష్యం

**ఫాస్ట్ అండ్ అఫ్ న్యూట్రిషన్ భాగస్వామి బ్యాంకు ఆఫ్ బరోడా నగదు బహుమతి భాగస్వామి**

**అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో:** ఆర్డిటి యొక్క అభివృద్ధి కోసం క్రీడల విభాగం అయిన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, ఫౌండేషన్ లాలిగా సహకారంతో, భారతదేశం అంతటా అభివృద్ధి చెందుతున్న బాలికల కోసం అండర్-17 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఇన్స్ స్పైర్‌కప్ మూడవ ఎడిసన్‌ను అనంతపురం క్రీడా గ్రామంలో 2024 జనవరి 3 నుంచి 7వ తేది వరకు నిర్వహించింది. ఆర్డిటి, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ద్వారా నిర్వహించబడే ఇన్స్ స్పైర్ కప్ వార్షిక ఫుట్ టోర్నమెంట్‌ను లాలిగా ఫౌండేషన్ భాగస్వామ్యంతో, ప్రతి భావంతులైన బాలికలకు వారి నైపుణ్యాలు, సామర్థ్యాలను ప్రదర్శించ డానికి వేదికను సృష్టించి, చాలా మంది బాలికలను ఫుట్‌బాల్‌ను కొన సాగించేలా ప్రోత్సహిస్తుంది. ఇన్స్ స్పైర్ కప్‌మొదటి ఎడిషన్‌ను 2022 లో ఐదు జట్లతో నిర్వహించగా, గత సంవత్సరాలుగా టోర్నమెంట్ విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ మూడవ ఎడిషన్ లో భారతదేశం నలుమూలల నుంచి 8 జట్లు పాల్గొన్నాయి. ఇన్స్ స్పైర్ కప్ యొక్క మొదటి రెండు ఎడిషన్‌లలో కంపాషన్ ఎఫ్‌సి ఛాంపియన్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన మూడవ ఎడిషన్ ఫైనల్స్‌లో అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టు కంపాషన్ ఎఫ్‌సిజట్టుని 3-0తో ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నీలో ఎఫ్‌సి (గోవా), లిబర్టీ లేడీస్ (తమిళనాడు), లైఫ్‌స్పోర్ట్స్ (తమిళనాడు), నాంది (గుజరాత్), గుజరాత్ స్పోర్ట్స్ స్కూల్ గుజరాత్), అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఆంధ్రప్రదేశ్), మహిళ జన్ అధికార సమితి (రాజస్థాన్), అనంతపురం యునైటెడ్ (ఆంధ్రప్రదేశ్) అనే 8 జట్ల నుంచి మ ఒత్తం 144 మంది క్రీడాకారిణులు పాల్గొన్నారు. ఇన్స్ స్పైర్ కప్ యొక్క మూడవ ఎడిషన్‌లో నగదు బహుమతి భాగస్వామి, బ్యాంక్ ఆఫ్ బరోడాతోపాటు భారతదేశంలోని ప్రముఖ పోషకాహార రబాండ ఫాస్ట్ అండ్‌ఆఫ్ న్యూట్రిషన్ భాగస్వా మిగా టోర్నమెంట్‌కు సహకారం అందించాయి. భారతదేశం అంతటా బాలికల అకాడమీలు, బాలికల క్లబ్‌ల కోసం నాణ్యమైన పోటీ వేదికను సృష్టిస్తూ, ఇన్స్ స్పైర్‌కప్ భారతదేశంలోని మహిళల ఫుట్‌బాల్‌ను అభి వృద్ధి చేయడంలో అడుగులు వేస్తోంది. రౌండ్-రాబిన్ లీగ్, నాకౌట్ ఫైన ల్ ఫార్మాట్‌లలో నిర్వహించబడే ఈటోర్నమెంట్ సాంస్కృతిక మార్పి డి యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పడానికి 4-ఎ-సైడ్ మినీ- ఫుట్ బాల్‌గేమ్, అనంతపురంజిల్లా, రాప్తాడు గ్రామంలోని ఆమె హస్త కళల కేంద్రంలోని వస్తువుల సందర్శన వంటి పాఠ్యేతర కార్యకలాపాల ద్వారా అవకాశం కల్పిస్తుంది. టోర్నీ గురించి ఏఎస్ఏ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు మాట్లాడుతూ.. టోర్నమెంట్‌లో జట్ల శక్తి వంతమైన, అద్భుతమైన ఆటను చూసి చాలా సంతోషిస్తున్నాము. ఇన్స్ స్పైర్ కప్ రెండు సంవత్సరాల క్రితం 5 జట్లతో ప్రారంభమైంది. కొత్త జట్ల కొత్త జట్ల చేరికతో ప్రతి సంవత్సరం అభివృద్ధి చెందుతూ ఉంది. క్రీడాకారిణుల నాణ్యతలో చాలా మంది మెరుగుదలని చూస్తున్నాము. సవాళ్లు ఉన్నప్పటికీ ప్రతి జట్టు ఎంతో కృషి చేసి భాగస్వామ్యులు అయినందుకు, నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గెలుపొందిన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ టీమ్‌కి అభినందనలు అని అన్నారు. విజేత : అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ 3-0తో కంపాషన్ ఎఫ్‌సిని ఓడించి టోర్నమెంట్‌ను గెలుచుకుంది. ఏఎస్ఏ జట్టుకు చెందిన సాయి వర్షిత 3 గోల్స్ చేసింది. బెస్ట్ గోల్ కీపర్-స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గుజరాత్ టీమ్ నుంచి ప్రిషా ఠాక్కర్, బెస్ట్ డిఫెండర్-అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టుకు చెందిన యష్నశ్రీ, బెస్ట్ ప్లేయర్-కంపాషన్ ఎఫ్‌సి టీమ్ నుంచి ఫాతిమా, టాప్‌స్కోర్-కంపాషన్ ఎఫ్‌సి జట్టు నుంచి పర్ల్ ఫెర్నాండెజ్ టోర్నమెంట్ మొత్తంలో 17 గోల్స్ చేసింది.




ఇన్‌స్పైర్ కప్ 3వ ఎడిషన్ కార్యక్రమంలోని దృశ్యం



# ఐపిఎల్2024 కోసం హార్ధిక్ కఠోర శ్రమ

**బెంగళూరు:** టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ గాయం కారణంగా వన్డే వరల్డ్‌కప్ టోర్నీ మధ్యలోనే తప్పుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి జట్టుకు హార్దిక్ దూరంగానే ఉన్నాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతోజరిగిన టి20 సిరీస్‌కు, దక్షిణాఫ్రికా పర్యటన కూడా పాండ్యా వదిలేసాడు. జనవరి 11నుంచి ఆఫ్ఘన్‌సిరీస్‌కు కూడా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. చీలమండ గాయంనుంచి హార్ధిక్ ఇపుడిపుడే కోలుకుంటున్నాడు. ఐపిఎల్ 2024 సీజన్‌తో రీ ఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరు ఎన్సీయేలో ఉన్న హార్ధిక్ పూర్తిఫిట్‌నెస్‌నున తిరిగిపొందేందుకు తీవ్రంగా కష్టపడుతున్నాడు. తాజాగా జిమ్‌లో కసరత్తులుచేసునతన్న విడియోను హార్ధిక్ తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై విడుదలచేసాడు. బరువులు ఎత్తుతూ కఠోర సాధనచేస్తున్నాడు. ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా వ్యవహరించనున్నాడు. ఐపిఎల్ 2024 సీజన్ మినీవేలానికి ముందు హార్ధిక్‌నను గుజరాత్‌నుంచి ముంబయి ఫ్రాంచైజీట్రేడ్‌చేసిఅందరినీ ఆశ్చర్యపరిచింది.

# ఐపిఎల్‌కు సూర్యకుమార్ దూరం

### జర్మనీలో ఆపరేషన్‌కు వెళుతున్న స్టార్‌క్రికెటర్



**ముంబయి:** ఐపిఎల్ 2024 ప్రారంభానికి ముందు ముంబయి ఇండియన్స్ జట్టుకు భారీ షాక్ తగిలింది. టి20 టీమిండియా తాత్కాలిక కెప్టెన్ ముంబయి స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ గాయంతో ఐపిఎల్‌లో కొన్ని మానయచ్‌లకు దూరం అయ్యే ఛాన్స్ ఉంది. దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌సందర్భంగా సూర్యకుమార్ చీలమండకు గాయమయింది. గాయం తర్వాత దక్షిణానరఫికాలో మిగిలినమ్యాచ్‌లకు దూరం అయిన సూర్య ఆఫ్ఘన్ సిరీస్‌కు కూడా దూరం అయ్యాడు. ఆతడు లేకుండానే టీమిండియా ఆఫ్ఘనిసానతన్‌తో టి20 సిరీస్‌కు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం హెర్నియాతో బాధపడుతున్న సూర్యకుమార్ త్వరలో జర్మనీలో ఆపరేషన్ చేయించుకోనున్నట్లు తేలింది. ఇప్పటికే బిసిసిఐ అధికారులు వైద్యనిపుణులతో చర్చించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఆతడు కోలుకుంటున్నాడు. రెండుమూడురోజుల్లోనే జర్మనీకివెళ్లి శస్త్రచికిత్స చేయించుకుంటాడని అంచనా. ఆతడు కోలుకునేందుకు రెండుమూడునెలల వ్యవధి పడుతుంది. దీంతో ఆతడు రంజీట్రోఫీలో ముంబయి తరపున ఆడటంలేదు. ఐపిఎల్ 2024లో కొన్ని మ్యాచ్‌లు కూడా దూరం అయ్యే ఛాన్స్ ఉందని బిసిసిఐ వర్గాలుచెపుతున్నాయి.



# బంగ్లా ఎంపిగా క్రికెట్ కెప్టెన్ షకీబ్

**ఢాకా:** బంగ్లాదేశ్‌క్రికెట్ జట్టు కెప్టెన్ షకీబ్ అల్‌హసన్‌రెండో ఇన్నింగ్స్ ప్రారంబించాడు. బంగ్లాదేశ్‌పార్లమెంటుకుజరిగిన ఎన్నికల్లో షకీబ్ అల్‌హసన్ గెలిచాడు. షేక్ హసీనా ఆధ్వర్యంలోని అవామీ లీగ్‌పార్టీతరపున మగురా-1 నియోజకవర్గంనుంచి పార్లమెంట్‌కు పోటీచేసి విజయం సాధించారు. 36 ఏళ్ల షకీబ్‌కు ఈ ఎన్నికలోన 1,85,388 ఓట్లువచ్చాయి. సమీపప్రత్యర్థి బంగ్లాదేశ్ కాంగ్రెస్ అభ్యర్థి కాజీ రెజాల్‌హుస్సేన్‌కు 45,993 ఓట్లుమాత్రమే వచ్చాయి. ఎన్నికల్లో గెలిచిన షకీబ్ ఇకక్రికెట్‌కు గుడ్‌బై చెపుతాడా లేదా అనేది అతడే స్వయంగాప్రకటించాలి. అయితే షకీబ్‌కు హసీనా ప్రభుత్వంలో మంత్రిపదవి సైతం లభించవచ్చన్న ఊహాగానాలు వెలువడ్డాయి.

# డ్రగ్స్ ఆరోపణలు అవాస్తవం: మస్క్

**వాషింగ్టన్, జనవరి 8:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తరచుగా డ్రగ్స్ తీసుకుంటారంటూ ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఆయన స్పందించారు. అనేకసార్లు పరీక్షలు చేయించుకున్నానని, ఇప్పటి వరకూ తన శరీరంలో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లను గుర్తించలేదని తెలిపారు. అసలేం జరిగిందంటే.. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరిగే పార్టీల్లో ఎలాన్ మస్క్ తరచుగా పాల్గొంటూ, నిషేధిత డ్రగ్స్‌ను తీసుకుంటున్నారని అమెరికాకు చెందిన నివేదికలు కొన్ని కథనాలు వెలువరించాయి. ఈ కథనాన్ని మస్క్ ఎక్స్ ఖాతాలో ట్యాగ్ చేస్తూ 'గతంలో రోగన్‌తో ఒకసారి సేవించానని అంగీకరిస్తాను. నాసా అభ్యర్థన మేరకు మూడేళ్లుగా నేను పరీక్షలు చేయించుకుంటున్నా. ఇప్పటి వరకు నా శరీరంలో డ్రగ్స్, మద్యానికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు గుర్తించలేదు' అని ట్వీట్ చేశారు. 2018లో అమెరికన్ పాడ్‌కాస్టర్ జో రోగన్ షోలో మస్క్ పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన గంజాయి పీల్చిన ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై స్పేస్‌ఎక్స్ సంస్థను నాసా లిఖితపూర్వక వివరణ కోరింది. ఫెడరల్ చట్టాల ప్రకారం తమ సంస్థను డ్రగ్స్ రహిత కార్యాలయంగా నిర్వహిస్తామని హామీ ఇస్తూ స్పేస్ ఎక్స్ లేఖ రాసినట్లు వార్తలు వెలువడ్డాయి.



# కేజీ బేసిన్‌లో ఓఎన్‌జిసి చమురు ఉత్పత్తి షురూ

**న్యూఢిల్లీ, జనవరి 8:** ప్రభుత్వ రంగ సంస్థ 'ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జిసి)' బంగాళాఖాతంలోని 'కృష్ణా గోదావరి బేసిన్ డీప్ సి' ప్రాజెక్ట్ నుంచి చమురు ఉత్పత్తి ప్రారంభించింది. కేజీ- డీడబ్ల్యూఎన్- 98/2 బ్లాక్‌లోని క్లస్టర్-2 ప్రాజెక్ట్ నుంచి ఉత్పత్తి మొదలైనట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ వెల్లడించారు. దీన్ని క్రమంగా పెంచుతామని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నుంచి ప్రస్తుతం రోజుకు ఎంత ఉత్పత్తి జరుగుతోందనే విషయాన్ని మాత్రం హర్దీప్ సింగ్ వెల్లడించలేదు. కానీ రోజుకు 45వేల బ్యారెళ్ల చమురు, 10 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజవాయువును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని తెలిపారు. 'కేజీ-డీడబ్ల్యూఎన్--98/2 బ్లాక్ ప్రాజెక్ట్‌తో జాతీయ చమురు ఉత్పత్తిలో 7శాతం, సహజవాయువు ఉత్పత్తిలో 7శాతం అదనంగా జతవుతుంది' అని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం దేశ ఇంధన రంగంలో గొప్ప ముందడుగని ప్రధాని మోడీ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్లస్టర్-2లో చమురు ఉత్పత్తి 2021 నవంబర్‌లోనే ప్రారంభం కావాల్సి ఉంది. కొవిడ్ మహమ్మారి వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. సముద్రగర్భం నుంచి చమురును వెలికి తీసేందుకు అర్మడ స్టెర్లింగ్-4 అనే 'ఫ్లోటింగ్ వెసెల్'ను ఓఎన్‌జిసి రంగంలోకి దింపింది. ఈ వెసెల్ యాజమాన్యంలో 70శాతం 'షాపూర్‌జీ పల్లోంజీ ఆయిల్ అండ్ గ్యాస్', 30శాతం మలేసియాకు చెందిన బుమి అర్మడ కంపెనీ చేతిలో ఉంది. దీన్ని 2023 జనవరి 2 నుంచే సిద్ధంగా ఉంచారు. కేజీ బేసిన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ కేజీ-డీ6 బ్లాక్ పక్కనే ఓఎన్‌జిసికి చెందిన కేజీ-డీడబ్ల్యూఎన్-98/2 బ్లాక్ ఉంది. ఇక్కడ పలు ప్రాంతాల్లో చమురు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని మూడు క్లస్టర్లుగా విభజించారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జనవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలకు తోడు ఈ వారంలో వెలువడబోయే టెక్ కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 670 పాయింట్లు క్షీణించగా, నిఫ్టీటన 197 పాయింట్లు కోల్పోయింది. ఉదయం 72,113 పాయింట్ల వద్ద స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచి కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఒకదశలో 71,301 పాయింట్ల వద్ద కనిష్టస్థాయికి పడిపోయింది. చివరికి 670.93 పాయింట్లు కోల్పోయి 71,355.22 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 21,492-21,492 పాయింట్ల మధ్య ట్రేడయి, చివరికి 197.80 పాయింట్లు నష్టపోయి 21,513 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.14గా నిలిచింది. అదానీ పోర్ట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఓఎన్‌జిసి, హీరోమోటోకార్ప్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు పుంజుకున్నాయి. యుపిఎల్ లిమిటెడ్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, దివీస్ ల్యాబ్స్, బ్రిటానియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ఫోన్‌పే, గూగుల్‌పే యూజర్లకు ఎన్‌పిసిఐ చీఫ్ ఝలక్!

**ముంబై, జనవరి 8:** చెల్లింపుల వ్యవస్థలో భారత్ ఓ కొత్త పద్ధతిని తీసుకొచ్చింది. యుపిఐ ద్వారా కేవలం సెకన్ల వ్యవధిలో నగదు బదలీ చేయడం సులభతరం అయింది. నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ వంటి పేమెంట్ మోడ్స్‌కు ధీటుగా నిలబెట్టింది. అయితే ఈ సేవలు ఉచితంగానే అందుకోగలగడం ఓ పెద్ద బెనిఫిట్‌గా చెప్పుకోవచ్చు. దేశ ప్రజలకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) చీఫ్ దిలీప్ తాజాగా షాక్ ఇచ్చారు. యుపిఐ ఆధారిత చెల్లింపుల కోసం భవిష్యత్తులో ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని బాంబ్ పేల్చారు. కొత్త ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడానికి, వినియోగదారుల సంఖ్యను పెంచడానికి, క్యాష్‌బ్యాక్‌ల వంటి ప్రోత్సాహకాలను అందించ డానికి సహేతుకమైన ఛార్జీలు విధించబడవచ్చని పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో వారు యుపిఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం అందరూ నగదుకు ప్రత్యామ్నాయ చెల్లింపులను అందించడం ద్వారా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ఆమోదాన్ని పెంచడంపై దృష్టిసారించాయన్నారు. బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎన్‌పిసిఐ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఈ లావా దేవీల కోసం ఇండస్ట్రీ ప్లేయర్స్‌కు పరిహారం చెల్లిస్తోంది. దీంతో ఇప్పటి వరకు ఎటువంటి ప్రతిఘటన ఎదురుకాలేదు. ఇది వ్యవస్థ వృద్ధికి ఎంతగానో సహాయపడింది. అయితే యుపిఐ సేవలపై ఛార్జీలు విధిస్తే వివాదాలు చెలరేగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పేమెంట్ వ్యవస్థలో లేనిపోని అవరోధాలు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




# తమిళనాడులో హ్యుండాయ్ పెట్టుబడులు

**చెన్నై, జనవరి 8:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయంగా భారీ పెట్టుబడులను ప్రకటించింది. తమిళనాడులో హైడ్రోజన్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ కార్యకలాపాల కోసం తాజాగా 6,180 కోట్ల రూపాయల పెట్టుబడులు పెడుతున్నట్లు సోమవారం వెల్లడించింది. ఇదివరకు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వచ్చే పదేళ్ల కాలంలో 20వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఇది అదనమని పేర్కొంది. తాజా పెట్టుబడులకు సంబంధించి తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్-2024 కార్యక్రమంలో ఆ రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఒయు కుదుర్చుకున్నట్లు కంపెనీ తెలిపింది. 'ఈ పెట్టుబడి దేశ స్వావలంబనకు, రాష్ట్ర సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కంపెనీ కట్టుబడి ఉందనేందుకు నిదర్శనమని' హ్యుండాయ్ మోటార్ ఇండియా ఎండి, సిఇఒ అన్సూ కిమ్ అన్నారు. అలాగే హైడ్రోజన్ టెక్నాలజీ వృద్ధికి, గ్రీన్ ఎనర్జీ భవిష్యత్తుకు ఈ పెట్టుబడులు అవసరమని అన్నారు.




# వాణిజ్యం

## పన్ను చెల్లింపులకు క్రెడిట్, డెబిట్ కార్డులు

**ముంబై, జనవరి 8:** దేశంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్‌టి విధానాన్ని వ్యాపారులు కూడా విస్తృత స్థాయిలో స్వీకరిస్తున్నాయి. చిన్న వ్యాపారుల నుంచి పెద్దవారి వరకు అనేక మంది ఇప్పటికే దీని కింద నమోదయ్యారు. తాజాగా మోడీ ప్రభుత్వం పన్ను చెల్లింపులను మరింత సౌకర్యవంతంగా చేసేందుకుప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే వ్యాపారులు తమ పన్నును క్రెడిట్‌కార్డు, డెబిట్ కార్డు ద్వారా చెల్లించేందుకు వెసులుబాటు కల్పించింది. ప్రస్తుతం దేశంలో 10 రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల్లోని వ్యాపారులకు ఈసౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిఎస్‌టిఎన్ వెల్లడించింది. తర్వాతిదశలో మిగిలిన రాష్ట్రాలకు కూడా దీనికి ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వ్యాపారులు జిఎస్‌టిఎన్ పోర్టల్‌లో ఆన్‌లైన్,




ఆఫ్‌లైన్‌లో చెల్లింపులు చేయవచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్ పద్ధతుల్లో నెట్ బ్యాంకింగ్, తక్షణ చెల్లింపు సేవలు, యుపిఐ విధానాలు ఉన్నాయి. గత ఐదేళ్లలో దేశంలో జిఎస్‌టి రిటర్న్ దాఖలు చేసేవారి సంఖ్య 65శాతం పెరిగింది. ఏప్రిల్ 2023 నాటికి జిఎస్‌టి రిటర్న్‌లను దాఖలుచేసే వారి సంఖ్య 1.13 కోట్లకు చేరుకుంది. గత నెలలో జిఎస్‌టి వసూళ్లు రూ.1.64 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన జిఎస్‌టి వసూళ్లు 10 శాతం పెరిగాయి. వ్యాపారులు చెల్లింపులు చేసేందుకు రూపే, మాస్టర్ కార్డు, వీసా, డైనర్స్ కార్డులను జిఎస్టిఎన్ అనుమతిస్తోంది. ఢిల్లీ, గోవా, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, ఒడిశా, అస్సాం రాష్ట్రాల్లో తొలివిడత కార్డు పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. ఈ రాష్ట్రాల్లో ఇకపై జిఎస్‌టిఎన్ పోర్టల్‌లో ఇ-చెల్లింపు ఎంపికలో క్రెడిట్, డెబిట్‌కార్డు ఎంపికలు అందుబాటులోకి వస్తున్నాయి. రూ.5కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన కంపెనీలు, వ్యాపారులకు ఇ-ఇన్‌వాయిస్ తప్పనిసరి. ఈ విధానం మార్చి 1, 2024 నుంచి అమల్లోకి రానుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14